ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
20-10-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 261, పేజీలు : 10+4 వెల : 6.50




బంగ్లాపై భారత్ ఘన విజయం
7 వికెట్ల తేడాతో గెలుపు
వరుసగా నాలుగో విజయం
సెంచరీ చేసిన కోహ్లీ
– '7'లో

# 'జగనన్న చేదోడు'తో భారీ సాయం



గురువారం ఎమ్మిగనూరులో అబ్దిదారుల ఖాతాలకు నగదు జమచేస్తున్న సిఎం జగన్

## ● 'ఆరోగ్య సురక్ష'తో ఉచిత వైద్య సేవలు ● దేశమంతా మన రాష్ట్ర పొదుపు సంఘాలవైపే చూస్తోంది: సిఎం జగన్

**ఎమ్మిగనూరు అక్టోబరు19 ప్రభాతవార్త:** వరుసగా నాలుగో ఏడాది జగనన్న చేదోడు కార్యక్రమం గురువారం కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పట్టణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సిఎం జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా 3,25,020 మంది అర్హులైన రజక, నాయి బ్రాహ్మణ, టైలర్ అన్నదమ్ముల, అక్కచెల్లమ్మలకు రూ.325.02 కోట్లు ఆర్థిక సహాయం కింద బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాల్లో జమ చేశారు. ప్రతి ఏటా రూ.10 వేల ఆర్థిక సహాయం చేస్తూ ఈ నాలుగేళ్లలో ఈ పథకానికి రూ.1,252,52 కోట్లు ఖర్చు చేశామని సిఎం తెలిపారు. జగనన్న చేదోడు పథకంలో 1.80లక్షల మంది టైలర్లుకు మంచి జరుగుతోందని, 1.45లక్షల మంది నాయి బ్రాహ్మణలకు, రజకులకు మంచి జరుగుతుందని ఆనందం వ్యక్తం చేశారు.

**ఆరోగ్య సురక్షతో ఉచిత వైద్య సేవలు..!**
ఆరోగ్య సురక్షతో అందరికీ ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామని, ఆరోగ్యశ్రీ పరిధిని విస్తరించామని సిఎం జగన్ పేర్కొన్నారు. నిరుపేద బిడ్డలు వెళ్లే స్కూళ్లను ప్రైవేట్‌కి అమ్మేసిన చంద్రబాబు పాలనకి నా నిరుపేద పిల్లలు బాగా చదవాలనే ఉద్దేశంతో ఇంగ్లీష్ మీడియం పెట్టి సాధారణ క్లాసులను డిజిటల్ క్లాసులుగా మార్చిన మీ బిడ్డ పరిపాలనకు తేడా గమనించాలని సిఎం జగన్ కోరారు.

**దేశమంతా మన రాష్ట్ర పొదుపు సంఘాలను చూస్తోంది..!**
పొదుపు సంఘాల అక్కచెల్లమ్మలను మోసం చేస్తూ చంద్రబాబు అన్న మాటలు జ్ఞాపకం ఉందా? అని, అప్పట్లో టీవీల్లో ప్రకటనలు వచ్చేవని గుర్తు చేసి సిఎం వివరించారు. మంగళసూత్రం లాక్కెళ్లుతుంటే బాబు వచ్చి కాపాడారు అంటూ అడ్వర్‌టైజ్‌మెంట్ వచ్చేదని, బాబు సిఎం అయ్యాక అక్కచెల్లమ్మల పొదుపు సంఘాలు సి, డి గ్రేడ్‌కు దిగజారిపోయాయని, 18 శాతం పొదుపు సంఘాలు దిగజాయిపోయాయని, పొదుపు సంఘాలకు సున్నా వడ్డీ పథకం కూడా చంద్రబాబు ఎత్తేశాడని సిఎం జగన్ ధ్వజమెత్తారు. అక్కచెల్లమ్మలకు తోడుగా మంచి అన్నగా, తమ్ముడిగా మీ బిడ్డ ముఖ్యమంత్రి స్థానం లోకి వచ్చి చేయి పట్టుకుని నడిపిస్తున్నాడని సిఎం అన్నారు. వైయస్ఆర్ ఆసరా, సున్నా వడ్డీ పథకం, వైయస్ఆర్ చేయూత, అమ్మఒడి ద్వారా ఆదుకోగలిగామని చెప్పారు. ఈరోజు ఆ సంఘాలు ఏ,బీ గ్రేడ్‌లుగా వర్ధిల్లుతున్నాయని, బ్యాంకులు సెల్యూట్ కొట్టి పొదుపు రుణాలు ఇస్తున్నారని అన్నారు. దేశం మొత్తం మనరాష్ట్రంలోని పొదుపు సంఘాలను, అక్కచెల్లమ్మల వైపు చూస్తోందనిగర్వంగా చెప్పారు. చేతి వృత్తులను నమ్ముకొని చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనోపాధి ≫2



## చంద్రబాబు జ్యుడీషియల్ రిమాండ్ మరో 2 వారాలు పొడిగింపు

**విజయవాడ,అక్టోబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ స్కామ్ కేసులో విపక్షనేత చంద్రబాబు జ్యుడీషియల్ రిమాండ్ నవంబరు1 వరకు విజయవాడ ఎసిబి కోర్టు పొడిగించింది.స్కిల్‌స్కామ్ కేసులో నేరారోపణలపై చంద్రబాబు ఎపి సిఐడి గత నెల9న అరెస్ట్ చేసింది. ఆయనను విజయవాడ ఎసిబి కోర్టులో హాజరు పరిచింది.కోర్టు ఆయనకు రిమాండ్ విధించింది.అప్పటి నుంచి ఆయన రిమాండ్‌ను విజయవాడ ఏసీబీ కోర్టు పొడిగిస్తూ వచ్చింది. తాజాగా ఆయనకు విధించిన చంద్రబాబు జ్యుడీషియల్ రిమాండ్ 19న ముగుస్తోంది. దాంతో ఆయనకు వర్చువల్ విధానంలో ఎసిబి కోర్టు న్యాయమూర్తి ముందుంచారు.ఈ సందర్భంగా కోర్టులో ఆయనకు ఎటువంటి సదుపాయాలు అందుతున్నాయనే విషయాన్ని న్యాయమూర్తి అడిగి తెలుసుకున్నారు. ఆయన ఆరోగ్యంపై ఆరా తీసారు.వైద్యులు చికిత్స అందిస్తున్నారా అని ప్రశ్నించారు.చంద్రబాబు ఆ విషయంలో మంచి సేవలు అందుతున్నా తన భద్రత విషయంలో పలు అనుమానాలున్నాయని చంద్రబాబు న్యాయమూర్తికి వివరించారు.తనకు ఈ నేరంతో సంబంధంలేదని బెయిల్ ఇవ్వాలని కోరారు.చంద్రబాబుకు భద్రత విషయంలో అనుమానాలుంటే రాత పూర్వకంగా ఇవ్వాలని చంద్రబాబుకు జడ్జి సూచించారు.ఈ అంశంపై విచారించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.చంద్రబాబు తనకు రాసే లేఖను,ఆయన వైద్యనివేదికలను అందివ్వాలని న్యాయమూర్తి జైలు అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.చంద్రబాబు రిమాండ్‌ను మరో రెండువారాలు పొడిగిస్తున్నట్లు న్యాయమూర్తి వెల్లడించారు.

**'స్కిల్‌స్కామ్' విచారణ వెకేషన్ బెంచ్‌కి** 2లో

## డిప్యూటీ కలెక్టర్లు భారీగా బదలీ
### తిరుపతి, కడప ఆర్డీఓల బదలీ

**రాజంపేట అర్బన్, అక్టోబరు 19 ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్ జవహర్ రెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఇఒఆర్‌టి నంబరు, జిఒ ఆర్‌టి నంబరు 2057విడుదలచేశారు. పలాసఆర్‌డిఒగా ఎస్.భరత్ నాయక్‌ను నియమించారు. అక్కడ పనిచేస్తున్న టి.సీతారామమూర్తిని జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. అమలాపురం ఆర్‌డిఒగా జి.కేశవర్దన్ రెడ్డిని నియమించారు. అక్కడ పనిచేస్తున్న వసంత రాయులును జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. దేవరకొండ అఖిలను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సివిల్ డిఫెన్స్‌కు బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న కె.భవానిని జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. భీమవరం ఆర్‌డిఒగా కె.శ్రీనివాసులు రావును నియమించారు. అక్కడ పనిచేస్తున్న డి.రాజును ఉయ్యూరుకు బదిలీ చేశారు. ఉయ్యూరులో పనిచేస్తున్న ఎల్.విజయ్‌కుమార్‌ను జిఎడిలో రిపోర్టులో చేయాలని ఆదేశించారు. మచిలీపట్నం ఆర్‌డిఒగా ఎం.వాణిని నియమించారు. అక్కడ పనిచేస్తున్న కిషోర్‌ను కాకినాడ ఆర్‌డిఒగాబదిలీ చేశారు. కాకినాడలో పనిచేస్తున్న ఎన్‌వివి సత్యనారాయణను జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. చింతూరు ఆర్‌డిఒగా కె.చైతన్యను నియమించారు. ఎం.అచ్యుత అంబరీష్‌ను నరసాపురం ఆర్‌డిఒగా బదిలీ చేశారు. కొత్త మాధవిని ≫2

## నీటి కొరతతో ఎండుతున్న పైర్లు
### ఆరుతడి పంటలకు నీరివ్వలేని ప్రభుత్వం
### 25లోగా రైతుల డిమాండ్లు పరిష్కరించకుంటే ఉద్యమం ఉధృతం
### మీడియాతో తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి

**అమరావతి, అక్టోబరు 19, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో కరువు విలయతాండవం చేస్తుంటే సిఎం జగన్ కరువు నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదని తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు.. తాము పిలిస్తే దేవుడు పలుకుతాడన్న సజ్జల, ప్రస్తుతం వరుణదేవుడిని పిలిచి వర్షం కురిపిస్తే రైతులు ఆనందిస్తారు కదా.. అని వ్యాఖ్యానించారు. గురువారం టిడిపి జాతీయ కార్యాలయంలో మర్రెడ్డి మీడియాతో మాట్లాడారు.. రైతుల విషయంలో జగన్ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రతిపక్షాలపై అక్రమ కేసులు బనాయించటంలో చూపిస్తున్న శ్రద్ధ రైతులపట్ల చూపటం లేదన్నారు. రైతు వ్యతిరేక విధానాలపట్ల నిరన తెలుపుతున్న వారిని అక్రమంగా నిర్బంధిస్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్ర అవసరాలను మరిచారన్నారు. రైతుల ఖాతాల్లో



ఇవ్వని డబ్బులు ఇచ్చినట్టు బటన్లు నొక్కడాలే తప్ప ఇవ్వటం అంటూ లేదని విమర్శించారు. ఎపుడు చూసినా ప్రపంచ బ్యాంకువద్ద అప్పు కోసం ఆలోచనలేతప్ప, రైతు బాగు కోసం ఆలోచించటం లేదన్నారు. ఈ ఏడాది రాష్ట్రంలో సాధారణ వర్షపాతం కంటే తక్కువ నమోదైందని, ≫2



## నవంబరులో కులగణన ఆరంభం
### - మంత్రి వేణుగోపాల్

**విజయవాడ,అక్టోబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నవంబరు 15 నుంచి కులగణను ప్రారంభిస్తున్నట్లు బిసి సంక్షేమ, సమాచార, పౌరసంబంధాల శాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల్ కృష్ణ తెలిపారు. బిసి జనగణన జరపాలనే కీలక లక్ష్యంతో ప్రభుత్వం ఉందన్నారు. చెల్లుబోయిన మీడియాతో మాట్లాడుతూ బిసి సంక్షేమానికి సిఎం జగన్ అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు. కులగణన అంశంలో గ్రామ, సచివాలయ వాంటీర్ల వ్యవస్ధనను వినియోగించుకుంటామని తెలిపారు. విశాఖ, రాజమహేంద్రవరం, విజయవాడ, తిరుపతి, కర్నూలు నగరాల్లో కులగణనన అంశంపై అన్ని పక్షాలతో రౌండ్ టెబుల్ సమావేశాలు నిర్వహిస్తామన్నారు. బిసి సంఘాల నుంచి సలహాలు స్వీకరిస్తామన్నారు.
యాప్,మెయిల్ ద్వారా కుడా సూచనలు ≫2

## సర్కారీ బడులలో విద్యార్థులకు 'చాట్‌బోట్'
### అందుబాటులోకి 'కృత్రిమ మేధ'
### స్కూళ్లలో డిజిటలైజేషన్ ప్రక్రియ

**విజయవాడ,అక్టోబరు19,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వం పాఠశాల విద్యార్ధుల కోసం మరో వినూత్న కార్యక్రమాన్ని అందుబాటులోకి తీసుకుని వచ్చింది.రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను డిజిటలైజెషన్ చేసే దిశలో సిఎం జగన్ ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా ఈ కీలక నిర్ణయం తీసుకుంది.రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్ధులకు ఆయా అంశాలపై సందేహ నివృత్తి కోసం చాట్‌బోట్ పేరిట ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ పరిజానం అందుబాటులో ఉంచుతుంది. ఎపి పాఠశాల విద్యాశాఖ చాట్‌బోట్‌కు సంబంధించిన ఉత్తర్వులను జారీ చేసింది.మొబైల్ యాప్ ద్వారా ఎఐ చాట్ బోట్ పనిచేస్తుందని ఈ ఉత్తర్వుల్లో వెల్లడించింది. సిఎం జగన్ కీలకాదేశాలకు అనుగుణంగా పాఠశాల విద్యాశాఖ ఈ ఎఐ చాట్‌బోట్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చే క్రమంలో అంతర్జాతీయ సంస్థ కొన్వే జీనియస్ ఎఐ సోల్యూషన్స్‌తో ఒప్పందం కుదుర్చుకున్న విషయాన్ని పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ తెలిపారు. విద్యార్థులకు పంపిణీ చేసిన ట్యాబులు, పాఠశాలల్లో స్మార్ట్ బోర్డుల ద్వారా ఎఐ సందేహ నివృత్తి చాట్‌బోట్ అందుబాటులోకి వస్తుంది.దీని ద్వారా విద్యార్ధులు తమ సందేహాలు నివృత్తి చేసుకోవచ్చు.
ఆంధ్రప్రదేశ్ విద్యా వ్యవస్థలో పూర్తి స్థాయిలో మార్పులు తీసుకుని వచ్చే దిశగా సిఎం జగన్ ప్రణాళికాయుతంగా అడుగులు ముందుకు వేస్తున్నారు. విద్యార్థులను అత్యున్నతంగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా సిఎం జగన్ చర్యలుంటున్నాయి. నాడు,నేడు కార్యక్రమంతో పాఠశాలల రూపు రేఖలు మారాయి. పాఠశాలల్లో డిజిటల్ తరగతులు, ప్యానెల్స్ ఇతరంశాలు అందుబాటులోకి వచ్చాయి.దాదాపుగా ప్రాథమికోన్నత దశలోనే విద్యార్ధులకు కంప్యూటర్‌పై పరిజ్ఞానంతో పాటు, అనర్గళంగా ఆంగ్లంలో మాట్లాడే పరిస్థితులు అందుబాటులో ఉన్నాయి.ప్రభుత్వం దాదాపు 53నెలల కాలంలో తీసుకుని వచ్చిన క్రమంలో ప్రభుత్వ పాఠశాలల టెన్త్ విద్యార్థులు దాదాపు నాలుగు దశాబ్దాల కాలం తరువాత గత విద్యా సంవత్సరంలో మొదటి 10 ర్యాంకులు సాధిం ≫2




*Terms and conditions apply. *Benefits up to differs from model to model and is inclusive of consumer offer, offer valid till 15 OCT'23, exchange bonus and maximum corporate offer. ^Warranty cover for 3 years/ 1 Lakh km, whichever ends earlier. Images and illustrations are indicative and for information purposes only. All features/specifications are not available in all variants and may vary for different variants. Specifications/features are subject to change without prior information. Colours may vary due to printing limitations. Local taxes and octroi extra. *Lower EMI would only be if existing car is traded for new car and is the vlaue given by our channel partner if agreed by the customer us used as a downpayment for new car purchase, thereby reducing the loan amount and hence EMI. * Fair Value is a value as determined by our channel partner through a free and fair assessment of existing car given for evaluation. The price offered is dependent on multiple factors such as condition of existing car, age, mileage, color, market dynamics, statutory taxes etc. *Gold coin offer valid for deliveries before 24th Oct 2023. All offers from dealers.
JASPER INDUSTRIES: Bhimavaram: 8291096098; Eluru: 7506024539




బీహార్‌లోని మోతీహారిద్ద మహాత్మా గాంధీ సెంట్రల్ వర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము. చిత్రంలో బీహార్ సిఎం నితీష్ కుమార్ ఉన్నారు

# 'జగనన్న చేదోడు'తో భారీ సాయం

పొందుతున్న వారందరికీ కూడా బతకలేని పరిస్థితి వస్తే ఎలా అన్నది కూడా ఆలోచన చేయండి. గత ప్రభుత్వం ఎప్పుడూ కూడా ఈ ఆలోచన చేయలేదు. మన ప్రభుత్వం వచ్చాక వారిని ఆదుకునేందుకు ఆలోచన చేస్తూ అడుగులు వేస్తున్నాం. చేదోడు కార్యక్రమం, వాహన మిత్ర, స్వయం ఉపాధిని ప్రోత్సహించే అనేక పథకాల ద్వారా తోడుగా నిలుస్తున్నాం. క్రమం తప్పకుండా ప్రతి ఏడాది సహాయం అందించే కార్యక్రమం జరుగుతున్నది. ఈ నాలుగేళ్ల పాలనలోనే అన్నది గమనించాలని కోరుతున్నాను అని సిఎం జగన్ అన్నారు. అక్కచెల్లెమ్మల సాధికారతకు, వారికి అండగా తోడుగా నిలబడే మంచి అన్న, తమ్ముడు ముఖ్యమంత్రి స్థానంలో ఉండాలని ప్రతి కుటుంబం కోరుకుంటుందని, ఇలాంటి మార్పులన్నీ కూడా రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోనూ, ప్రతి కుటుంబంలోనూ ఇలాంటి మార్పులు కోరుకుంటే అలాంటి పాలన కనిపిస్తే అది మా పాలన, మనందరి పాలన అంటారని, అది మీ బిడ్డ పాలన అంటారని, అది మీ జగనన్న పరిపాలన అంటారని సిఎం జగన్ ఉద్ఘాటించారు.

**చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ, బిసి సంక్షేమ శాఖ మంత్రి**

అన్నా రక్తాన్ని స్వేదంగా మార్చి, శ్రమ తప్ప సేద తీరాలన్న ఆలోచన లేని, కష్టం తప్ప కల్మషం లేని, బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనార్టీలను నా వాళ్లని చెప్పుకున్న నాయకుడు గతంలో లేరు. వీరంతా జగనన్న బిడ్డలుగా, అగ్రవర్ణాల్లోని పేదలు కూడా జగనన్న బంధువులే, వీరంతా గతంలో మోసపోయారు, మన జీవితాలు మారాలంటే కులవృత్తులకే పరిమితం కాదని, విద్య మాత్రమే మార్గమని నాలు వైఎస్ఆర్ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం తీసుకొచ్చారు. ఆ తర్వాత మళ్లీ కోతలు పెట్టారు, నేడు సిఎం జగన్ ప్రతి బీసీ గర్వపడేలా, మిగిలినవారంతా బాగుపడేలా కులగణన చేయబోతున్నారు. ఇది మన జీవితాలను మార్చబోతుంది, మనమంతా జగనన్న కుటుంబం, కులవిభక్తకు గురైన రజకులు, నాయి బ్రాహ్మణులకు ప్రత్యేక చట్టం తీసుకొచ్చారు. జగనన్న..చేదోడు పథకం బీసీ కుటుంబాలలో దివ్వెను వెలిగిస్తుంది. ఇది అందరికీ భరోసా, భాగ్య, భద్రత కల్పిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.



భారీ వర్షాల కారణంగా గురువారం రామేశ్వరం ఆలయంలోకి వరదనీరు చేరిన దృశ్యం

# డిప్యూటీ కలెక్టర్లు భారీగా బదిలీ

తిరుపురు ఆర్‌డిఓగా బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న వైవి ప్రసన్నలక్ష్మిని జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. కె.కౌసర్‌బానును తెలుగుగంగ ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్ పిఎగా బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న ఎన్.రవికంఠరెడ్డిని శ్రీకాళహస్తి ఆర్‌డిఓగా బదిలీ చేశారు. గుంటూరు ఆర్‌డిఓగా పి.శ్రీకరను నియమించారు. అక్కడ పనిచేస్తున్న ఎం.ప్రభాకర్‌రెడ్డిని జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. గురజాల ఆర్‌డిఓగా జివి రామకాంత్‌రెడ్డిని నియమించారు. అక్కడ పనిచేస్తున్న కె.అద్దయ్యను జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. కె.భవానిశంకర్‌ని తిరుపతి తెలుగుగంగకు బదిలీ చేశారు. కనిగిరి ఆర్‌డిఓగా పాలపర్తిని బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న టి.అజయ్‌కుమార్‌ను జిఎడిలో రిపోర్టు చేసుకోవాలని ఆదేశించారు. అలాగే అనంతపురం ఆర్‌డిఓగా గ్రంధి వెంకటేశ్‌ను నియమించారు. అక్కడ పనిచేస్తున్న డిఆర్ మధుసూదన్‌ను కడప ఆర్‌డిఓగా బదిలీ చేశారు. కడప ఆర్‌డిఓ పి.ధర్మచంద్రారెడ్డిని జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. పి.శ్రీలేఖను అన్నమయ్య జిల్లా తెలుగుగంగకు బదిలీ చేశారు. కళ్యాణదుర్గం ఆర్‌డిఓగా రాణిసుస్మితను బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న ఎ.నిషాంత్‌రెడ్డిని తిరుపతి ఆర్‌డిఓగా బదిలీ చేశారు. తిరుపతి ఆర్‌డిఓగా పనిచేస్తున్న వి.కనకనరసారెడ్డిని జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. కదిరి ఆర్‌డిఓగా ఎంఎస్ వంశీకృష్ణను నియమించారు. అక్కడ పనిచేస్తున్న ఎస్.రాజేంద్రను జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. అనకాపల్లి తెలుగుగంగకు ఎ.మహేష్‌ను బదిలీ చేశారు. పలమనేరు ఆర్‌డిఓగా నిమ్మలపల్లి మనోజ్‌రెడ్డిని నియమించారు. అక్కడ పనిచేస్తున్న ఎస్.శివయ్యను జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. ఎన్.రామలక్ష్మిని పత్తికొండ ఆర్‌డిఓగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న ఎం.మోహన్‌దాస్‌ను జిఎడికి బదిలీ రిపోర్టు చేయాలని ఆదేశించారు. రేపల్లె ఆర్‌డిఓగా బిఎస్ సాలోమన్‌ను నియమించారు. అక్కడ పనిచేస్తున్న జె.పార్థసారథిని జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. విజయనగరం ఆర్‌డిఓగా డి.కీర్తిని నియమించారు. శ్రీకాకుళం ఆర్‌డిఓగా ఎం.సూర్యకళను నియమించారు. అక్కడ పనిచేస్తున్న బి.శాంతిని చీపురుపల్లి ఆర్‌డిఓగా బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న ఎం.అప్పారావును జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. బొబ్బిలి ఆర్‌డిఓగా ఆదిమూలం సాయిశ్రీని నియమించారు. అక్కడ పనిచేస్తున్న శైలజాను జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. ఆత్మకూరు ఆర్‌డిఓగా కె.మధులతను నియమించారు. అక్కడ పనిచేస్తున్న కరుణకుమారిని జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. ఎస్.సుధాసాగర్‌ను అమలాపురం ఆర్‌డిఓగా నియమించారు. పి.సింధు సుబ్రమణ్యంను జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. గుంతకల్ ఆర్‌డిఓగా కె.అనురాధను నియమించారు. అక్కడ పనిచేస్తున్న ఎస్.లావణ్యను జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. జి.చిన్నయ్యను చిత్తూరు ఆర్‌డిఓగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న సి.రేణుకాను జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. కుప్పం ఆర్‌డిఓగా జి.శ్రీనివాసులును నియమించారు. కాకినాడ ఎపి గ్యాస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా టి.చంద్రశేఖర్‌నాయుడును నియమించారు. ఎవిఎన్‌ఎస్ మూర్తిని కాకినాడ ప్రత్యేక ఆర్థికమండలి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా బదిలీ చేశారు.

## సిఎం జగన్ విధానంతో
# విద్యా వ్యవస్థ అధ్వాన్నం
### టీచర్లకు జీతాలు ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం
### 2024లో జనసేన-టిడిపిదే విజయం: నాదెండ్ల మనోహర్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,అక్టోబర్ 19, ప్రభాతవార్త :** ప్రభుత్వ ఉపాధ్యాయులకు జీతాలు సక్రమంగా ఇవ్వలేని వైఎస్సార్సీపీ ప్రభుత్వం సీఎం జగన్ అర్థజ్ఞానంతో వేల కోట్ల రూపాయలు దుర్వినియోగం చేయటానికి స్విట్జర్లాండ్ సంస్థతో ఒప్పందం చేసుకుందని ప్రజాధనం దుర్వినియోగం చేయటానికేనని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ అధ్యక్షులు నాదెండ్ల మనోహర్ తీవ్ర స్థాయిలో ఆరోపించారు. ఈ ఒప్పందం వల్ల విద్యా వ్యవస్థ నాశనం అవుతుందని అంటూ ఉన్నత స్థాయి అధికారులు చెప్పినా సీఎం జగన్ వినిపించుకోవడం లేదని క్విడ్ ప్రోకో కిందకు వస్తుందన్నారు. గురువారం కాకినాడ మనోహర్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్, కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ ఇతర నాయకులతో కలిసి పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మనోహర్ మాట్లాడారు. భారతీయ చట్టాలకు ఆమోదయోగ్యంకాని స్విట్జర్లాండ్‌కు చెందిన ఐబీ సంస్థతో రాష్ట్రంలో పాఠశాలలలో విద్యా విధానానికి ఒప్పందం చేసుకోవడం వెనుక చాలా పెద్ద స్కాంఉందన్నారు. రాష్ట్రంలో ఉన్న దాదాపు నలభై వేల పైచిలుకు పాఠశాలలో ఐబీ విద్యా విధానానికి వేలకోట్లు రూపాయలు చెల్లించటానికి రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకోవడం క్విడ్ ప్రోకో కనిపిస్తుందని ఆరోపించారు. న్యాయ, ఆర్థిక నిపుణులు సైతం ఈ ఒప్పందం మంచిది కాదని చెప్పినా జగన్ గుడ్డి ధోరణితో ఐబీతో ఒప్పందాలు చేసుకోవడం వెనుక పెద్ద కుట్ర కోణం కనిపిస్తుందన్నారు. రాష్ట్రంలో ఉన్న రాష్ట్ర సిలబస్ పాఠశాలలను, కేంద్ర సిలబస్ (సిబిఎస్సి)గా మార్చటానికి కేంద్రం అవకాశం కల్పించినా కేవలం వెయ్యి పాఠశాలలు మాత్రమే సిబిఎస్సీ విద్యా విధానంగా మార్చ గల్గిన సీఎం జగన్ ఏ విధంగా వేల కోట్ల రూపాయలు పరాయి దేశం సంస్థలకు రాష్ట్ర ప్రజల సొమ్ము ధారాధత్తం చేస్తారని నాదెండ్ల ప్రశ్నించారు. తమ నాయకుడు తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలిపారని, రానున్న రోజుల్లో ఇరుపార్టీలు ఐక్య కార్యాచరణతో వైఎస్సార్సీపీ విముక్త ఎపి కోసం పనిచేస్తామన్నారు.

# ఎండుతున్న పైర్లు

నష్టపోయిన రైతుల వద్దకు ప్రభుత్వాధికారులు వెళ్లి భరోసా కల్పించిన దాఖలాలు లేవన్నారు. రాష్ట్రంలో వరిధాన్యం పొట్ట దశలో ఉందని, ఇలాంటి సమయంలో వరికి నీరు అవసరం అన్నారు. నీటి కొరతతో వరి ఎండిపోతోందని అన్నారు. తాము పిలిస్తే వరుణదేవుడు పలుకు తాడన్న సజ్జల ప్రస్తుతం వరుణదేవుడిని పిలిచి వర్షం కురిపిస్తే రైతులు ఆనందిస్తారని అన్నారు.. జగన్ చేతకాని తనంతో నదీజలాలన్నీ సముద్రం పాలయ్యాయని అన్నారు. చంద్రబాబునాయుడులో నదులు,కుంటలు,వాగులు, వంకలు, జలాశయాలు కళకళలాడేవి అన్నారు. నేడు అవి అన్యాక్రాంతమయ్యాయని అన్నారు. రాయల సీమ వాసులకు ముఖ్యమైన ఆధార పంట అయిన వేరుశెనగ సాగు కావటం లేదన్నారు.. రాష్ట్రంలో పప్పుధాన్యాల పంట ఆశించిన దిశగా లేదన్నారు. రాష్ట్రంలో వేరుశెనగ పంట 40శాతం మాత్రమే వేశారని, 18లక్షల ఎకరాల్లో వేరుశెనగ పంట పెట్టాల్సి ఉండగా, ఈ ఏడాది ఆరేడు లక్షల ఎకరాల్లో మాత్రమే పంట పెట్టడం జరిగిందన్నారు. పంట దిగుబడి తగ్గిపోయిందన్నారు. నేడు ఎకరా పొలంలో పత్తిపంట పెట్టటానికి దాదాపు రూ.40వేలు పెట్టిన పంట ఎండిపోవటంతో రైతులు నష్టపోయారన్నారు. లక్ష రూపాయలు పెట్టి మిరప పంట వేస్తే అసలు కూడ ఎండిపోయిందన్నారు. ఆరుతడి పంటలకు ప్రభుత్వం నీరివ్వటం లేదన్నారు. రైతులు పంట నష్టపోయి దిగాలుగా ఉన్నారని మర్రెడ్డి పేర్కొన్నారు. నీటి సౌలభ్యత లేని కారణంగారైతులు దాదాపు 35 లక్షల ఎకరాల్లో పంటలు వేయలేదన్నారు. ప్రజా స్వామ్యాన్ని కాపాడే ఉద్దేశ్యంతోనే తమ నాయకుడు చంద్రబాబు జైలులో ఉన్నారని అన్నారు. జగన్ తన దుర్మార్గపు ఆలోచనలను పక్కనపెట్టాలని, ఈనెల 25లోపు రైతుల డిమాండ్లు పరిష్కరించ కుంటే ఆ తర్వాత ఉద్యమం ఉధృతం చేస్తామని తెలుగు రైతు విభాగం నుంచి హెచ్చరిస్తున్నామని ఆయనతెలిపారు.

# కులగణన ఆరంభం

తీసుకుంటామన్నారు. కులగణన అంశంపై బడ్జెట్ సమావేశాల్లోనే ప్రభుత్వం కీలక నిర్ణయంగా తీసుకుందన్నారు. అసెంబ్లీలో ఈ అంశంపైన తీర్మానం చేసి కేంద్రాని పంపామన్నారు.అక్కడ నుంచి ఇందుకు అనుకూల స్పందన రాకపోవడం తోను, కులగణనలో జాప్యత ఎక్కువ అవుతుందని గుర్తించామన్నారు.అందుకే రాష్ట్ర ప్రభుత్వమే కులగణన చయాలని నిర్ణయించిందన్నారు.25వేల జనభా ఉన్న కులాలకు ఓ కార్పోరేషన్ ఏర్పాటు చేసామన్నారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:19/10/23

| DAY - SINGAM SERIES Dr No:209 | DAY - KUIL SERIES Dr No:209 |
|---|---|
| 1st Prize Rs.100000/- 639875 | 1st Prize Rs.100000/- 768359 |
| 2nd Prize Rs.7000/- 88840 | 2nd Prize Rs.7000/- 13450 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13806 19440 22597 25279 41519 | 15943 28882 30376 42439 46882 |
| 41675 45271 46379 76772 92920 | 55820 62765 64341 97279 97655 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1177 1591 2489 4240 4269 4874 5783 | 1678 1868 3218 6017 7813 7893 7959 |
| 6896 9862 9865 | 8281 8714 8937 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1835 2436 3672 4608 5275 5517 5771 | 0319 1354 2142 4468 4760 5297 5768 |
| 7030 8362 9902 | 7074 8867 9089 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0121 1153 2754 3833 5332 7174 8857 | 0024 1564 2833 4949 6048 7537 9168 |
| 0177 1219 2820 3847 5353 7364 8872 | 0051 1653 2834 5146 6067 7570 9307 |
| 0211 1290 2870 3848 5414 7388 9086 | 0056 1986 3249 5225 6110 7617 9366 |
| 0250 1481 2881 3861 5466 7443 9230 | 0260 2023 3398 5262 6228 7684 9531 |
| 0302 1502 2951 4134 5518 7580 9248 | 0467 2206 3417 5272 6573 7842 9597 |
| 0605 1654 3048 4233 6015 8030 9396 | 0568 2234 3445 5285 6586 7914 9693 |
| 0634 1808 3138 4651 6107 8086 9644 | 0702 2286 3744 5301 6659 7968 9809 |
| 0636 1911 3187 4774 6255 8104 9651 | 0832 2528 3955 5335 6729 8028 9858 |
| 0666 2150 3205 4812 6607 8138 9825 | 0898 2626 4052 5589 6786 8222 9879 |
| 0823 2314 3413 4822 6682 8171 9957 | 1026 2627 4306 5618 7092 8294 9972 |
| 0869 2358 3688 4997 6734 8215 | 1207 2705 4373 5693 7202 8317 |
| 0945 2403 3717 5067 6753 8374 | 1258 2716 4421 5782 7331 8472 |
| 1034 2575 3720 5104 6893 8404 | 1481 2725 4475 5809 7389 8682 |
| 1096 2670 3805 5162 6987 8458 | 1534 2790 4511 6029 7426 8837 |
| 1140 2746 3813 5173 7068 8505 | 1540 2823 4887 6044 7440 8948 |

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:19/10/23

| DAY - ROSA SERIES Dr No:209 | DAY - DEAR SERIES Dr No:209 |
|---|---|
| 1st Prize Rs.100000/- 581187 | 1st Prize Rs.100000/- 145211 |
| 2nd Prize Rs.7000/- 97692 | 2nd Prize Rs.7000/- 54817 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05324 22428 29099 53128 58509 | 05143 08932 22544 32272 38297 |
| 65042 74527 83096 88469 92744 | 41453 49455 86536 88758 95108 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0462 1552 2988 4493 4707 6005 7256 | 0040 0661 0873 2035 2626 2738 3220 |
| 7917 9541 9890 | 5179 6296 8521 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0015 1648 3840 4783 5909 6330 6391 | 0282 1213 3531 3972 4123 4449 5172 |
| 7173 8710 9497 | 5728 8628 9333 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0000 1476 2600 4480 5624 6759 8350 | 0000 2279 3347 4388 5752 7043 8906 |
| 0096 1551 2746 4604 5652 6776 8366 | 0086 2295 3366 4476 5918 7081 8976 |
| 0098 1632 3286 4642 5740 6888 8385 | 0094 2360 3440 4605 5969 7258 9085 |
| 0153 1837 3357 4754 5744 6923 8431 | 0156 2466 3481 4621 5997 7489 9119 |
| 0738 1908 3597 4766 5814 7090 8612 | 0202 2482 3545 4649 6309 7536 9197 |
| 0786 2037 3662 4825 5889 7303 8685 | 0257 2498 3547 4650 6423 7712 9320 |
| 0813 2103 3687 4845 5917 7310 8866 | 0262 2664 3705 4691 6645 7994 9476 |
| 0888 2196 3739 4857 6000 7464 8963 | 0298 2859 3887 4746 6738 8018 9611 |
| 1068 2243 3744 5005 6010 7514 9095 | 0589 3040 3927 5034 6775 8064 9698 |
| 1084 2264 3922 5234 6116 7722 9172 | 0850 3052 3930 5081 6778 8145 9748 |
| 1085 2265 4010 5328 6186 7810 | 1421 3150 3964 5224 6849 8183 |
| 1108 2507 4076 5332 6219 8067 | 1680 3211 4048 5423 6857 8451 |
| 1319 2513 4137 5412 6410 8081 | 1748 3217 4225 5488 6881 8560 |
| 1338 2532 4321 5424 6433 8112 | 2182 3278 4356 5529 7002 8671 |
| 1403 2599 4441 5525 6504 8142 | 2196 3284 4358 5588 7022 8753 |

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:19/10/23

| DAY - THANGAM SERIES Dr No:209 | DAY - VAIRAM SERIES Dr No:68 |
|---|---|
| 1st Prize Rs.100000/- 888400 | 1st Prize Rs.50000/- 475573 |
| 2nd Prize Rs.7000/- 84028 | 2nd Prize Rs.7000/- 62313 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01727 02042 28339 31215 47205 | 11481 36207 37036 51607 54137 |
| 47373 51615 71511 76726 80965 | 55806 58564 87312 93705 95227 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1634 1686 4251 4349 5655 7110 7312 | 0800 1427 3225 6629 7060 7169 7635 |
| 7771 9281 9796 | 8159 9303 9448 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 3253 3640 4268 4886 4978 5687 5833 | 2404 3257 3439 3449 3506 3556 6755 |
| 6764 9176 9629 | 9330 9749 9922 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0045 1691 2729 4866 6332 7583 9130 | 0010 1132 2683 4163 5644 7293 9064 |
| 0047 1764 3025 4904 6348 7585 9140 | 0168 1371 2793 4307 5719 7825 9331 |
| 0049 1784 3111 4926 6408 7780 9198 | 0503 1445 2901 4418 5737 7970 9362 |
| 0286 1850 3349 4966 6439 7829 9302 | 0505 1461 3010 4639 5953 8045 9507 |
| 0347 1876 3391 5303 6977 7970 9495 | 0587 1473 3076 4708 5981 8174 9578 |
| 0475 1877 3398 5396 7004 8105 9647 | 0652 1619 3263 4834 6026 8342 9703 |
| 0815 1956 3511 5559 7011 8159 9795 | 0660 1628 3273 4886 6211 8351 9737 |
| 0909 2002 3560 5569 7085 8225 9827 | 0920 1848 3379 4966 6406 8450 9791 |
| 0964 2004 3961 5576 7230 8228 9933 | 0937 1938 3516 5058 6530 8463 9938 |
| 1156 2302 4210 5591 7405 8332 9987 | 0944 2101 3643 5074 6585 8515 9985 |
| 1259 2382 4317 5685 7436 8411 | 0969 2128 3648 5116 6649 8571 |
| 1262 2443 4394 5694 7444 8480 | 1011 2169 3729 5127 6677 8591 |
| 1529 2485 4423 5702 7501 8866 | 1056 2560 3814 5509 6892 8951 |
| 1537 2498 4623 6188 7508 8933 | 1057 2567 3894 5518 7183 9011 |
| 1654 2561 4697 6289 7531 9065 | 1107 2681 3979 5533 7208 9035 |

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:19/10/23

| DAY - NALLANERAM SERIES Dr No:209 | DAY - MANI SERIES Dr No:68 |
|---|---|
| 1st Prize Rs.50000/- 641296 | 1st Prize Rs.50000/- 386904 |
| 2nd Prize Rs.7000/- 69954 | 2nd Prize Rs.7000/- 46876 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03812 05742 18304 26381 35623 | 02845 07886 28044 33868 50225 |
| 42621 50898 65911 71305 81657 | 54925 59286 59586 90556 96793 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0218 1921 1946 3020 3388 4145 4950 | 0397 1060 1258 2362 2835 6092 8027 |
| 7142 8319 9669 | 8131 8348 9403 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0202 1767 4200 5580 5906 6110 6675 | 1034 1414 3812 4134 5560 6042 6077 |
| 6784 7569 9024 | 6358 6871 6986 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0125 1419 2741 3984 5655 7285 8394 | 0028 1366 2826 4881 6578 7975 9306 |
| 0213 1563 2789 3989 5753 7334 8486 | 0091 1518 2871 4896 6601 7993 9315 |
| 0294 1712 2906 4142 6039 7395 8604 | 0180 1566 2942 5239 6624 8144 9372 |
| 0322 2046 2985 4302 6422 7603 8775 | 0226 1795 2962 5322 6818 8151 9619 |
| 0324 2103 3012 4344 6477 7686 8797 | 0274 1834 3047 5596 6859 8303 9676 |
| 0462 2210 3396 4371 6541 7699 8956 | 0400 1893 4082 5635 6887 8306 9694 |
| 0477 2261 3423 4563 6660 7700 9138 | 0470 2007 4129 5794 7038 8392 9731 |
| 0624 2324 3497 4787 6661 7728 9398 | 0527 2297 4140 5830 7068 8445 9891 |
| 0688 2340 3578 4872 6693 7765 9626 | 0572 2343 4166 5889 7071 8585 9939 |
| 0790 2400 3602 5017 6757 7789 9637 | 0632 2451 4185 6024 7378 8591 9941 |
| 0865 2449 3656 5190 6764 7844 | 0783 2499 4188 6098 7602 8752 |
| 0890 2470 3686 5211 6780 8005 | 0785 2586 4305 6202 7766 8792 |
| 1065 2586 3692 5297 6821 8115 | 0845 2592 4396 6220 7859 8840 |
| 1353 2660 3779 5499 6868 8121 | 0896 2733 4843 6250 7910 9191 |
| 1395 2700 3976 5520 7066 8355 | 0991 2756 4860 6338 7927 9237 |

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:19/10/23

| DAY - KUMARAN SERIES Dr No:209 | DAY - VISHNU SERIES Dr No:209 |
|---|---|
| 1st Prize Rs.50000/- 168739 | 1st Prize Rs.50000/- 736347 |
| 2nd Prize Rs.7000/- 29130 | 2nd Prize Rs.7000/- 63273 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04381 26486 31311 34786 51764 | 03419 14838 27405 38890 63336 |
| 57705 70452 78410 82048 99311 | 64903 75410 85167 85367 91558 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2552 4257 4678 7663 7734 7829 8407 | 0359 1690 2604 2838 4453 5917 6150 |
| 8929 9476 9655 | 6675 9030 9653 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0554 0741 0862 1427 3472 3482 6106 | 0069 1647 1866 4762 5835 8504 8639 |
| 7322 8324 8735 | 9286 9700 9968 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0016 2282 4194 5519 6567 7785 8559 | 0024 1554 2780 4384 6072 7721 9358 |
| 0074 2342 4212 5523 6687 7835 9065 | 0265 1570 2886 4507 6120 7728 9566 |
| 0134 2387 4319 5573 6738 7874 9355 | 0300 1667 3043 4526 6307 7822 9684 |
| 0200 2413 4356 5589 6780 8015 9481 | 0397 1687 3098 4707 6310 7923 9692 |
| 0313 2694 4402 5598 6893 8070 9507 | 0425 1749 3124 4736 6339 7959 9784 |
| 0329 3190 4537 5688 6926 8122 9552 | 0548 1972 3257 4869 6570 7983 9840 |
| 0713 3233 4617 5726 7204 8182 9621 | 0551 2055 3273 4956 6600 8026 9881 |
| 1038 3377 4650 5812 7248 8255 9679 | 0638 2191 3452 5062 6896 8255 9899 |
| 1122 3429 4838 5861 7287 8268 9828 | 0888 2297 3598 5179 6904 8274 9921 |
| 1213 3616 4909 5906 7400 8371 9858 | 0943 2315 3746 5470 7180 8380 9983 |
| 1563 3663 4968 5985 7502 8383 | 1100 2327 3992 5473 7264 8532 |
| 1770 3695 5088 6026 7503 8405 | 1125 2447 4152 5669 7283 8644 |
| 1942 3811 5252 6144 7597 8495 | 1247 2611 4171 5723 7621 8682 |
| 2116 3871 5276 6189 7650 8528 | 1288 2624 4172 5899 7638 8686 |
| 2183 4062 5419 6230 7730 8533 | 1381 2662 4251 6025 7714 9250 |

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:19/10/23

| SWARNALAXMI SERIES Dr No:209 | DAY - LION SERIES Dr No:68 |
|---|---|
| 1st Prize Rs.50000/- 454142 | 1st Prize Rs.50000/- 475407 |
| 2nd Prize Rs.7000/- 87519 | 2nd Prize Rs.7000/- 42960 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19244 21557 32669 65100 65678 | 18570 29395 31411 42152 53491 |
| 76380 76512 87205 98339 98709 | 64835 75689 86430 97112 97759 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0130 1453 2284 2307 3004 5723 7390 | 0975 1039 3770 3943 4198 4603 4992 |
| 8539 8968 9617 | 6147 6148 8333 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1808 4586 5065 5171 6176 6354 6667 | 1085 3419 3677 5484 5835 6141 7004 |
| 8159 8376 9984 | 7383 8832 9907 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0089 1195 2345 4306 6541 8055 9230 | 0099 1805 3507 5188 7025 7870 9047 |
| 0113 1281 2348 4487 6544 8146 9232 | 0141 1817 3560 5190 7068 7918 9094 |
| 0200 1357 2422 4525 6603 8326 9314 | 0258 1821 3674 5273 7095 7922 9213 |
| 0247 1401 2428 4534 6816 8423 9349 | 0295 1859 3758 5430 7105 8021 9219 |
| 0249 1428 2698 4632 6875 8449 9384 | 0444 1950 3779 5657 7130 8028 9293 |
| 0301 1501 2713 4964 6923 8607 9531 | 0587 2175 3857 5693 7214 8047 9427 |
| 0480 1520 2718 5204 7138 8684 9601 | 0764 2326 3888 5923 7254 8071 9440 |
| 0513 1536 3252 5301 7281 8724 9736 | 1130 2592 4280 5993 7265 8131 9610 |
| 0522 1581 3315 5407 7411 8879 9878 | 1295 2739 4308 6138 7287 8232 9873 |
| 0716 1774 3581 5522 7653 8893 9979 | 1541 2825 4377 6266 7373 8406 9903 |
| 0721 1836 3729 5927 7699 8902 | 1566 3111 4389 6426 7492 8667 |
| 0792 1907 3979 6065 7905 9029 | 1574 3145 4667 6624 7498 8916 |
| 0926 1922 4031 6137 7947 9043 | 1601 3213 4905 6627 7520 8954 |
| 0956 2123 4071 6313 8018 9163 | 1701 3269 4940 6675 7563 9023 |
| 1107 2260 4240 6485 8034 9165 | 1791 3399 5084 6768 7645 9040 |

# 'స్కిల్‌స్కామ్' విచారణ వెకేషన్ బెంచ్‌కి

**విజయవాడ,అక్టోబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో చంద్రబాబు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ వేకేషన్ బెంచ్‌కు బదిలీ అయింది. నేడు కోర్టులో విచారణ జరిగింది.ఈ సందర్భంలో బెయిల్ పిటిషన్‌పై దసరా సెలవుల తరువాత విచారణ జరపుతామని హైకోర్టు వ్యాఖ్యానించింది.చంద్రబాబు ఆరోగ్యం.భద్రత దృష్ట్యా బెయిల్ పిటిషన్‌పై విచారణ వెకేషన్ బెంచ్‌కు బదిలీ చేయాలని చంద్రబాబు తరపు న్యాయవాదులు కోరారు.వాదనల అనంతరం చంద్రబాబు తరపు న్యాయవాదుల అభ్యర్దనకు హైకోర్టు అంగీకరించింది.చంద్రబాబు ఆరోగ్యపరిస్థితి దృష్ట్యా మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కోర్టు ఆయన తరపు న్యాయవాది సిద్దార్థ లూథ్రా కోరారు. ఈ కేసులో ఇతర నిందితులు బెయిల్‌పై ఉన్నారని న్యాయస్థానం దృష్టికి తీసుకుని వెళ్లారు. సిఐడి తరపున ఎఏజి పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదిస్తూ ఈఅంశంపై మధ్యాహ్నం వరకు గడువుఇవ్వాలనికోరారు. మధ్యాహ్నం తిరిగి కోర్టులో విచారణ ఆరంభమైంది. ఇరువురి వాదనలు విన్న హైకోర్టు కేసు విచారణను వెకేషన్ కోర్టుకు బదలాయించింది.చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది.ఈ విషయంలోను ఆయనకు వ్యక్తిగత వైద్యుల ద్వారా ఆరోగ్యపరీక్షలకు అనుమతినివ్వాలని బాబు న్యాయవాది లూథ్రా హైకోర్టును అభ్యర్థించారు స్కిల్‌స్కామ్ కేసుతో చంద్రబాబు ఆరోగ్యస్థితిపై దాఖలైన పిటిషన్‌ను వెకేషన్ బెంచ్ విచారణ జరుపుతుందని జడ్జి తెలిపారు. ఆయన ఆరోగ్య నివేదికను వేకేషన్ బెంచ్‌కు ఇవ్వాలని రాజమండ్రి సెంట్రల్ జైలు అధికారులను న్యాయమూర్తి ఆదేశించారు. మరో పక్క చంద్రబాబుతో న్యాయవాదులకు రోజుకు మూడు పర్యాయాలు ములాఖత్‌కు అవకాశం కల్పించాలని ఎసిబి విజయవాడ కోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి.

# ఈ దేశాల్లో నేరాలు అతి తక్కువ!

**డెన్మార్క్, అక్టోబరు 19:** జపాన్; సింగపూర్‌లో నేరాలు చాలా తక్కువ స్విట్జర్లాండ్‌లోనూ భద్రత పాళ్లు ఎక్కువే నేరాలు, నిబంధనల ఉల్లంఘనలకు కఠిన శిక్షలు వీటితో పోలిస్తే మన దేశంల్లో కూడా నేరాలు ఎక్కువే. హత్యలు, అత్యాచారాలు, మోసాల కేసులు ఎక్కువగా నమోదవుతుంటాయిప. వీటి గురించి విన్నప్పుడు.. ఆందోళన పెరిగిపోతుంది. నేరాల్లేని సమాజం ఉంటే బాగుండును. అని అనుకుంటూ ఉంటాం. అసలు నేరాలు లేని సమాజం గురించి పక్కన పెడితే.. నేరాల రేటు అతి తక్కువ దేశాలు చాలానే ఉన్నాయి. ఐస్‌లాండ్ ఎంతో ప్రశాంతత కలిగిన దేశం. నాటి దేశాల్లో తక్కువ జనాభా కలిగినది. ఇక్కడ సైన్యం లేదంటే అర్థం చేసుకోవచ్చు. 2021లో ప్రతి రెండు లక్షల జనాభాకు ఒక నేరం నమోదైంది. ఈ దేశ జనాభా3.73 లక్షలే కావడం గమనార్హం. డెన్మార్క్ నివాసానికి, పర్యాటకానికి సురక్షిత దేశంగా ఉంది. మానవ హక్కులకు ఇక్కడ ఎక్కడాలేని ప్రాధాన్యత ఇస్తారు. పత్రికా స్వేచ్ఛ ఎక్కువ. 2021లో మూడు లక్షల జనాభాకు రెండు నేరాలు నమోదయ్యాయి. ఐర్లాండ్ సంపన్న, అభివృద్ధిచెందిన దేశాల్లో ఒకటి. సంతోషకరమైన దేశం కూడా.ప్రశాంతత, భద్రత కూడా ఎక్కువ. 2021లో 5 లక్షల జనాభాకు రెండు నేరాలు నమోదయ్యాయి. న్యూజిలాండ్ సురక్షిత దేశాల్లో ఒకటి. గొడవలు, నేరాలు చాలా తక్కువ. ఆస్ట్రియా కూడా నివాసయోగ్యమైన దేశం. నేరాలరేటు తక్కువ. నాలుగు లక్షలమందికి మూడు నేరాలు నమోదవుతుం టాయి. సింగపూర్‌లోనూ భద్రత పాళ్లుఎక్కువే. ఇక్కడ నిబంధన ఉల్లంఘన చాలా సీరియస్‌గా తీసు కుంటారు. కఠిన శిక్షలు అమలు చేస్తుంటారు పదిలక్షల జనాభాకు ఒకటే నేరం నమోదవుతుంటుంది. పోర్చుగల్‌లో పని-వ్యక్తిగత జీవితానికి సమ ప్రాధాన్యం ఉంటుంది. పర్యావరణ నాణ్యత మెరుగ్గా ఉంటుంది. వ్యక్తిగత భద్రత ఎక్కువ. ఇక్కడి జనాభా కోటి. 2022లో 3,43,845 నేరాలు నమోదయ్యాయి.
ప్రశాంత జీవనానికి అనుకూలమైన టాప్ 10 దేశాల్లో స్లోవేనియా కూడా ఒకటి. ఇక్కడ భద్రత ఎక్కువ. లక్షల మంది జానాభాకు ఇక్కడ 2021లో 2 నేరాలు నమోదయ్యాయి. జపాన్ నాణ్యమైన జీవనానికి పెట్టింది పేరు. జపాన్ ప్రజలు సగటు ఆయుర్ధాయం 85 సంవత్సరాలు. కానీ మన దేశంలో 70 సంవత్సరాలుగా ఉంది. ఇక్కడి నేరాల రేటు నాలుగులక్షల మందికి ఒక్కటంటే ఒక్కటి. స్విట్జర్లాండ్‌లో నేరాల రేటు చాలా తక్కువ. ప్రతి 2 లక్షల మందికిగాను 2021లో అక్కడ ఒక్కనేరమే చోటుచేసుకుంది. చివరగా మనభారత్ గురించి కూడా చెప్పుకోవాలి. ఇక్కడ ప్రతి లక్షమంది జనాభాకు ఏటా 445.5 (2021 లెక్కల ప్రకారం) నమోదవుతుంటాయి.

## ట్రూడో ఆరోపణలను విభేదించడానికి కారణం లేదు: ఆస్ట్రేలియా ఇంటెలిజెన్స్ చీఫ్

**ఒట్టావో, అక్టోబరు 19:** ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్యలో భారత ఏజెంట్ల హస్తం ఉందంటూ ఇటీవల కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడో చేసిన ఆరోపణలు రెండు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలకు దారితీసిన సంగతి విదితమే. ట్రూడో చేసిన వ్యాఖ్యలను తాజాగా ఆస్ట్రేలియన్ ఇంటిలిజెన్స్ చీఫ్ మైక్ బర్జెస్ సమర్థించడం విశేషం. ట్రూడో ప్రకటనతో విభేదించేందుకు తనకు ఎటువంటి కారణం కనిపించడం లేదన్నారు. అమెరికాలోని కాలిఫోర్నియాలో జరిగిన ఫైవ్ ఐస్ కూటమి భాగస్వాముల సమావేశంలో పాల్గొన్న సమయంలో విలేకర్ల వద్ద ఈ విధంగా స్పందించారు. 'కెనడా ప్రభుత్వం చేసిన వ్యాఖ్యలతో విభేదించేందుకు ఎటువంటి కారణం కనిపించడం లేదు. అవి తీవ్రమైన ఆరోపణలు. అలాంటి చర్యలకు ఏ దేశమూ పాల్పడకూడదు' అని బర్జెస్ వ్యాఖ్యానించారు. అలాగే భారత ఏజెంట్ల తదుపిర లక్ష్యం ఆస్ట్రేలియా అవుతుందా? అని ప్రశ్నించగా, 'ఇలాంటి విషయాలపై నేను బహిరంగంగా ఊహాగానాలు చేయను. అది సరైన పద్ధతి కాదనుకుంటున్నాను. మా దేశంలో ఇతర ప్రభుత్వాలు జోక్యం చేసుకుంటున్నాయని లేదా ఆ రకంగా ప్రణాళికలు వేస్తున్నాయని గుర్తిస్తే, అటువంటి పరిస్థితులను మేము సమర్ధవంతంగా డీల్ చేస్తామని చెప్పగలను' అని అన్నారు. దాదాపు నెలక్రితం ట్రూడో చేసిన వ్యాఖ్యలపై భారత ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. భారత్‌లోని కెనడాకు చెందిన సీనియర్ దౌత్యవేత్తను బహిష్కరించింది.

## వారం - వర్జ్యం

తేది : 20-10-2023, శుక్రవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్ల పక్షం
షష్ఠి రా.11.25, మూల రా.8.41,
వ.రా.7.06-8.41, 2) తె.5.58 ల॥
దు.మ.12.15-1.02, చిత్త కార్తె
శుభసమయం లేదు ఉ.6.00-6.50
రాహుకాలం ఉ.10.30-12.00 వరకు

## వారఫలం

**మేషం :** బంధువులతో ఏర్పడిన కలహాలు పరిష్కరించుకొంటారు. ఉద్యోగాలలో స్థానమార్పులు.

**వృషభం :** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకుని లాభపడతారు.

**మిథునం :** పనులు నెమ్మదిగా సాగుతాయి. ఆర్థిక ఇబ్బందులు ఎదురైన అధిగమిస్తారు.

**కర్కాటకం :** ఇంటాబయటా ఏర్పడిన చికాకులు కొంతవరకు తొలుగుతాయి.

**సింహం :** ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**కన్య :** నూతన వస్తు సేకరణ. కుటుంబ సభ్యులలో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకొంటారు.

**తుల :** సంతానంనాకు సాంకేతిక విద్యావకాశాలు పొందుతారు. ఉద్యోగాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

**వృశ్చికం :** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**ధనుస్సు :** ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు. వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

**మకరం :** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. తండ్రి నుండి ధనలాభం పొందుతతారు.

**కుంభం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఆరోగ్యం పట్ల మెలుకవ అవసరం.

**మీనం :** షేర్లు భూముల క్రయవిక్రయాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# గరుడుని సేవకు నిండిన కొండ



భక్తుల సౌకర్యాలపై ఆరాతీస్తున్న చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఎవి ధర్మారెడ్డి తదితరులు

**తిరుమల,అక్టోబరు 19 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరుని నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో గురువారం రాత్రి జరిగిన గరుడవాహనసేవకు లక్షలాదిమంది భక్తులు తిరుమలకు చేరుకున్నారు. దసరాసెలవులు, వారాంతపురోజులు గరుడసేవ రావడంతో తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా,కర్ణాటక రాష్ట్రాల నుండి భారీగా భక్తులు చేరుకున్నారు. గురువారం ఉదయం మోహినీఅవతారం వాహనం ముగిసిన వెంటనే మాఢవీధుల్లోని గ్యాలరీల్లోకి భక్తులు చేరుకున్నారు. తిరుమలకొండ ఎటుచూసినా బందీఖానాలా మార్చేశారు. పూర్తిగా నాలుగుమఢవీధుల్లోని గ్యాలరీల్లోకి వెళ్లే భక్తులు ఆయా నిర్ధేశిత మార్గాల్లో తప్ప ఇంకెక్కడా ప్రవేశించడానికి వీలులేకపోయింది. నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో అత్యంత విశిష్టమైన గరుడసేవను తిలకించడానికి భారీగా భక్తులు రావడంతో ఇబ్బందులు తప్పలేదు. ఉదయం 7గంటల నుండి రాత్రి 8గంటలవరకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, తాగునీరు, మజ్జిగ, టీ, సుండలు పంపిణీ చేశారు.

## గ్యాలరీల్లోకి చేరిన భక్తులు

గురువారం ఉదయం నుండే తిరుమలలో భక్తుల సంఖ్య మొస్తరుగా పెరిగింది.

గురువారం ఉదయానికి భక్తులు గ్యాలరీల్లోకి చేరుకున్నారు. 2.50 లక్షలు మంది భక్తులు గ్యాలరీల్లో సామర్థ్యంవుంది. మధ్యాహ్నం 2 గంటలకే దాదాపు 1.50లక్షలమంది భక్తులు గ్యాలరీల్లో నిండిపోయారు. మధ్యాహ్నం తిరుమలలో ఆలయ దక్షిణమాడ, ఉత్తరమాడ వీధుల్లో గ్యాలరీలు పూర్తిగానిండాయి. సాయంత్రం 3గంటలకు నాలుగుమాడవీధులు గ్యాలరీలు నిండిపోవడంతో ఆ తరువాత భక్తులను ఖాళీలను బట్టి క్యూలైన్లలో అనుమతించారు. గరుడవాహన సేవకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు,టిటిడి పటిష్ట ఏర్పాట్లుచేసింది. క్షుణ్ణంగా తనిఖీచేసిన తరూవాత భక్తులను గ్యాలరీల్లోకి అనుమతించారు.

**నిరంతరాయంగా అన్నప్రసాదాలు:**

గరుడసేవ వీక్షణకు వచ్చిన భక్తులకు గ్యాలరీల్లో వున్నవారందరికీ ఉదయం 8గంటల నుండినిరంతరాయంగా భక్తులకు సాంబారన్నం, బిస్మిల్లాబాత్, సాయంత్రం పులిహోర, సుండలు, తదితర అన్నప్రసాదాలు, తాగునీరు, మజ్జిగ పంపిణీచేశారు. అన్నప్రసాదం విభాగం అధికారులు నిరంతర కృషితో శ్రీవారి సేవకులు, స్కౌట్స్‌గైడ్స్ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంపిణీచేశారు. సాయంత్రం 6.30గంటలకే గరుడవాహనసేవను ప్రారంభించి అర్ధరాత్రి 12గంటల వరకు భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.

**ఊరటనిచ్చిన ఎల్ఇడి స్క్రీన్లు:**

గ్యాలరీల్లోకి చేరుకోలేని భక్తులకు గరుడవాహన సేవను వీక్షించేందుకు ఆలయ మాఢవీధుల్లో ,భక్తుల రద్దీ వున్న ఇతరప్రాంతాల్లో పెద్ద డిజిటల్ స్క్రీన్లు ఏర్పాటుచేశారు. తిరుమలలో అన్ని ప్రధాన కూడళ్లలో పెద్దపెద్ద స్క్రీన్లు ఏర్పాటుచేయడంతో అక్కడి నుండే గరుడసేవపై స్వామివారిని దర్శించుకోవడం జరిగింది.

**పూర్తితనిఖీల్లో అధికారులు:**

గరుడసేవ ఆరంభానికి ముందు మధ్యాహ్నం నుండే తిరుమలలో అనేక ప్రాంతాలలో, మాఢవీధుల్లోని గ్యాలరీలను టిటిడిఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, తిరుపతి ఎస్పి పరమేశ్వరరెడ్డి ఎక్కడికక్కడే ఎప్పటికప్పుడు సిబ్బంది,భక్తుల సౌకర్యాలపై ఆరాతీస్తూ తనిఖీలు చేశారు. గ్యాలరీల్లో ఉన్న భక్తులను పలకరిస్తూ అందుతున్న సౌకర్యాలు తెలుసుకున్నారు. భక్తులు సంతృప్తి వ్యక్తం చేయడంతో టిటిడి కూడా సేవలపై ఒకింత ఆనందం వ్యక్తం చేసింది.

## నవరాత్రి బ్రహ్మోత్సవాలు



## మోహినీ అలంకారంలో శ్రీనివాసుడు

**తిరుమల, అక్టోబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగవైకుంఠం వేంకటాద్రిపర్వతంపై కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి గురువారం ఉదయం మోహినీ అలంకారంలో ముగ్ధమనోహరంగా భక్తులను కటాక్షించాడు. నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు ఉదయం నిత్యకైంకర్యాలు ముగించుకుని ఆలయంలోపల నుంచి వెలుపలకు పల్లకీపై వచ్చిన శ్రీనివాసుడు శృంగారరసాధిదేవతగా మోహినీరూపంలో భక్తులకు మోక్షంకలిగించాడు. ఆపద మొక్కులవాడు శ్రీమలయప్పస్వామి దంతపుపల్లకిపై చేతిలో బంగారపు చిలుకను ధరించి మరోరూపంలో పక్కనే శ్రీకృష్ణుడు అలంకృతుడై కన్నులపండువగా ఆలయంముందుకు విచ్చేశాడు. కమనీయమైన శ్రీకాంతునిరూపం జగత్సమ్మోహకంగా కనువిందుచేసింది. "పుంసాంమోహనరూపాయ"అన్నట్లు శ్రీమహావిష్ణువు ఏరూపం ఎత్తినా,పురుషులకు కూడా సమ్మోహకుడవుతాడు. ఈ జగత్తునుంచి బయటపడటానికి మోహినీరూపంలో తిరుమల మాఢవీధులలో ఊరేగిన మలయప్ప దర్శనమిచ్చారు.ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్న జీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి దంపతులు, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, బోర్డుసభ్యులు, టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, అర్చకులు పాల్గొన్నారు.

## విజయవంతంగా గరుడసేవ



**తిరుమల, అక్టోబరు 19 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరునికి బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు రాత్రి జరగడం ప్రత్యేకత. నవరాత్రి బ్రహ్మోత్స వాల్లో శ్రీనివాసుడు తనకెంతో ప్రియమైన గరుడుని వాహనంగా చేసుకుని దివ్యమైన మంగళరూపంలో గురువారం రాత్రి భక్తులను కటాక్షించాడు. జగన్నాటకసూత్రధారి శ్రీమలయప్పస్వామి తనకిష్టమైన గరుడునిపై విహరించారు. రాత్రి 6.30 గంటలకు వాహనమండపంవద్ద గరుడవాహనాన్ని అధిరోహింపజేసిన అర్చకులు వేదఘోష్టితో కర్పూరహారతులిచ్చారు. చల్లటివాతావరణంలో వింజామరలు చల్లగా విసురుతుండగా భక్తుల గోవిందనామ్మరణల మధ్య భక్తకోటిని కరుణించడానికి ఆలయమాఢవీధుల్లో ఊరేగారు. గరుడవాహనంద్వారా స్వామివారు దాసానుదాస ప్రపత్తికి దాసుడని స్వామి తెలియజేశారు. జ్ఞానవైరాగ్య ప్రాప్తికోరే మానవులు జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే భగవదధిష్టుతుడైన గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తకోటికి తెలియజేశాడు.



## అలరించిన బిహూ, సోంగి ముఖోటా, డ్రమ్స్

**తిరుమల,అక్టోబరు 19ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకండలవేంకటేశ్వరుని నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో గురువారం ఉదయం మోహినీఅలంకారంలో వివిధ రాష్ట్రాలకు చెందిన కళాకారులు ప్రదర్శించిన అపూర్వ కళారూపాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. 12 కళాబృందాల్లో 313మంది కళాకారులు పాల్గొని ప్రదర్శనలిచ్చారు. బిహూ అస్సాంరాష్ట్ర సాంప్రదాయ జానపదనృత్యం. ఇది సాధారణంగా వసంతరుతువును స్వాగతిస్తూ యువతీయువకులు ప్రదర్శించే నృత్యం.మహారాష్ట్రకు చెందిన జానపదనృత్యం సోంగి ముఖోటాను పూణేకి చెందిన కళాబృందం ప్రదర్శించింది. 25మంది సభ్యులు 25కిలోల బరువున్న రంగురంగుల దుస్తులు ధరించి చక్కగా నృత్యప్రదర్శన చేశారు. శ్రీవేంకటేశ్వర సంగీత నృత్యకళాశాల విద్యార్థులు మోహినీ అవతార నృత్య ప్రదర్శన భక్తులను సమ్మోహనపరిచింది. రాజమండ్రికి చెందిన దుర్గానాగమణి బృందం డప్పు నృత్యం,హైదరాబాద్‌కు చెందిన అభిరామి బృందం ఒడిస్సీ నృత్యంతో అలరించారు. తెలంగాణా వరంగల్‌కు చెందిన రాహుల్ బృందం కావడి నృత్యాన్ని, రాజమండ్రికి చెందిన సుమన్ డ్రమ్స్ విన్యాసాలతో, కొత్తగూడెంకు చెందిన వాసు బృందం కోలాటాలతో అలరించారు. కర్నాటక బళ్ళారి కంప్లికిచెందిన కృష్ణ బృందం కొంబుకహాలేఅనే జానపదనృత్యం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

## మహాచండీ దేవి అలంకారంలో ముత్యాలమ్మ అమ్మవారు



**శ్రీకాళహస్తి, అక్టోబరు 19 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో జరుగుతున్న దసరా నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. గురువారం అమ్మవారికి ప్రత్యేకత కాబట్టి మహిళా భక్తులు శక్తి ఆలయాలకు, కొండకింద వెలసిన ముత్యాలమ్మ ఆలయంలో, ఏడుగంగమ్మలు నిలుచుస్థలంలోనూ శీతలాంబ అలయం, వాసవి కన్యకారపరమేశ్వరి ఆలయాల్లో మహిళా భక్తులు సందడి చోటు చేసుకుంది. గురువారం ఆలయంలో వెలసిన జ్ఞాన ప్రసూనాంబదేవి ఆలయం ఎదురుగా ఉన్న బొమ్మల కొలువులో స్కందమాతాదేవి అలంకారం జరపగా, ముత్యాలమ్మకు మహాచండి దేవి ఆలంకారం జరిపారు. మహిళా భక్తులు భవానిమాల ధరించి పూజలకు హాజరయ్యారు. ముత్యాలమ్మ గుడివీధిలోని ముత్యాలమ్మ ఆలయం, అలాగే ఏడుగంగమ్మల ఆలయంలో 'స్కందమాత ఆలంకారం'ప్రత్యేక అలంకారాలు జరిపారు.ఇక ఆలయాల్లో నేతి దీపాలతో కళకళ లాడింది. ఆలయాధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. వచ్చిన భక్తులకు ఇబ్బంది లేకుండా దర్శనం, అలాగే తీర్థ ప్రసాదాలను ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి గర్భగుడి ఎదురుగా ఏర్పాటు చేసిన బొమ్మల కొలువులో అమ్మవారి రూపాల అలంకారాలు ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. అమ్మవారికి ఒక్కొక్క రోజు ఒక్కొక్క అలంకారం ప్రత్యేకంగా కనబడింది. ఇక బొమ్మల కొలువులో వెలసిన అమ్మవారికి స్కందమాతా దేవి అలంకారాన్ని ఆలయ అలంకార గురుకుల్ రాజేష్,సూరిలు కన్నులు మిరుమిట్లు గొల్పునట్లు తీర్చి దిద్దారు. కాగా ఆలయానికి అనుబంధంగా ఉన్న దుర్గమ్మ కొండపై అమ్మవారికి అన్నపూర్ణాదేవి అలంకారం నిర్వహించారు.కాగా బజారు వీధిలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి ధనలక్ష్మీ అలంకారం నిర్వహించారు.

**అమ్మవారి ఆలయాల్లో . . .**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలోని దక్షిణ కాళి మాత ఆలయానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పోటెత్తారు. అమ్మవారి విగ్రహం ప్రత్యేక రూపంలో ఉంటుంది. అమ్మవారు వీణావాణిగా దర్శనమిస్తున్నారు. ఇక పట్టణంలోని పానగల్‌లో వెలసిన పొన్నాలమ్మ ఆలయంలో ప్రతి రోజూ ప్రత్యేక అలంకరణలతో ఆకట్టుకుంటున్నారు. ఇక్కడ నిర్వాహకులు వచ్చిన భక్తులకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా కొత్తపేటలోని శీతలాంబ అమ్మవారి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలకు సంబంధించి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేకాకర్షణగా ఉంది.

## చెంగాళమ్మకు శాస్త్రోక్తంగా శివయ్య సారె అందజేత



చెంగాళమ్మ తల్లికి సారె తీసుకెళ్తున్న శ్రీకాళహస్తీశ్వరాలయ ఛైర్మన్, సభ్యులు

**శ్రీకాళహస్తి,అక్టోబరు 19 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాలకు సారె అందించే మంచి సంప్రదాయాన్ని ప్రస్తుత శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి,ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసుల సారధ్యంలో ప్రవేశ పెట్టారు.ఈ నేపథ్యంలో ప్రస్తుతం దసరా సంబరాలు జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలకు శివయ్య సన్నిధి నుంచి పలు దేవాలయాలకు సారె అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలో వెలసిన సూళూరుపేట చెంగాళమ్మ సారెను అందించారు. ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ధర్మకర్తల మండలి సభ్యులు, ప్రత్యేకాహ్వితులు వేదపండితులు ఆలయాధికారులు కలిసి అమ్మవారికి సారెను అందించారు.

**సమసమాజ స్థాపనకే సారె సంప్రదాయం:**

ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని దేవాలయాలు సమన్వయంతో పని చేయాలనేలక్ష్యంతో దేవాలయాలను సమన్వయం చేస్తూ సారెఅందించే కొత్త సంప్రదాయాన్ని వైకాపా ప్రభుత్వం అమలు చేసిందన్నారు.ఈ నేపథ్యంలో తాము ఇటు కాణిపాకం,వెంకటగిరి, శ్రీశైలం, విజయవాడలకు సారె అందిస్తున్నట్లు వివరించారు.అంతేకాక ఆయా దేవాలయాల ప్రదాన్యతను గుర్తించి ఆయా జిల్లాల్లో ప్రచార రథాలను పంపుతున్నామని తెలిపారు. ఆలయాలకు సంబంధించి నేటి తరం యువతకు అవగాహనకు ప్రభుత్వం మంచి సంప్రదాయాలను అమలు చేస్తున్నట్లు అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు.


## లిడ్‌క్యాప్ భూముల అన్యాక్రాంతంపై భవిష్యత్ పోరాటాలకు కమిటీ

### ఉమ్మడి చిత్తూరు జిల్లా ఐక్య కమిటీ నేతలు



**తిరుపతి, అక్టోబరు 19 ప్రభాతవార్తప్రతినిధి:** లిడ్ క్యాప్ భూముల్లో మాదిగ లిడ్‌క్యాప్ భూముల పరిరక్షణకు వారంరోజుల్లో ఓ కమిటీ ఏర్పాటుకు సమావేశం తీర్మానించింది. గురువారం లిడ్‌క్యాప్ భూముల పరిరక్షణ కమిటీ ఛైర్మన్ పి.సుబ్బయ్య అధ్యక్షతన తిరుపతిలో జరిగిన సమావేశంలో ఎస్సీ ఎస్టీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గౌడపేర చిట్టిబాబు, మాదిగ మహాజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కరాటపు సుధాకర్ మాట్లాడుతూ మాదిగల సంక్షేమం కోసం వారి అభివృద్ధికి ఐదు ఎకరాల భూములను ప్రభుత్వం కేటాయిస్తే, ఆక్రమించుకోవడానికి కొందరు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. లిడ్‌క్యాప్ భూములను ఎవరు అక్రమణలకు ప్రయత్నించినా అడ్డుకుంటామని తిరుపతి,చిత్తూరు ఉమ్మడి జిల్లా మాదిగల ఐక్యకమిటీ స్పష్టం చేసింది. స్పందనలోకూడా ఈ భూముల పరిరక్షణకు వినతిపత్రం అందించినా, స్పందన లేదని అన్నారు. కొందరు కబ్జాదారులు తమకు ఫోన్‌చేసి ఫిర్యాదు చేయడంపై బెదిరిస్తున్నారని చెప్పారు.

## ఆచార్య రాచపాళెంకు సాహిత్య జీవిత సాఫల్య పురస్కారం



**అనంతపురం బ్యూరో: అక్టోబరు 19 ప్రభాతవార్త:** ప్రముఖ సాహితీవేత్త ఆచార్య రాచపాళెం చంద్రశేఖర రెడ్డికి సాహిత్య జీవిత సాఫల్య పురస్కారం దక్కింది. 2006 నుండి సాహితీ వేత్త శాంతినారాయణ సతీమణి విమలశాంతి జ్ఞాపకార్థం స్థాపించిన 'విమల శాంతి సాహిత్య సేవా సమితి' ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో తెలుగు సాహితీ వేత్తలకు ప్రతిష్టాత్మకంగా సాహిత్య పురస్కారాలు అందించి గౌరవిస్తున్న విషయం తెలిసిందే. 2021నుండి విమల స్మారక సాహిత్య పురస్కారాలతోపాటు విమల స్మారక సాహిత్య జీవిత సాఫల్య పురస్కారాలను అందిస్తోంది. ఇందులో భాగంగాఈ సంవత్సరం సాహిత్య జీవిత సాఫల్య పురస్కారానికి ఆచార్య రాచపాళెం చంద్రశేఖరరెడ్డిని జ్యూరీ సభ్యులు ఎంపిక చేశారు. ఈ పురస్కారసభ స్థానిక ఎస్ఎస్‌బిఎన్ కళాశాలలోనిఆడిటోరియంలో ఈ నెల 22న ఉదయం 10 గంటలకు జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

## 'గరుడ'కు అశేష భక్తజనం

### మధ్యాహ్నం 2గంటలకే నిండిన గ్యాలరీలు

**తిరుమల,అక్టోబరు 19 ప్రభాతవార్తప్రతినిధి:** దసరా సెలవులు... ఆపై నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో గరుడసేవ కావడంతో వాహనాన్ని వీక్షించేందుకు గురువారం తిరుమల మాఢవీధులు భక్తులతో నిండిపోయాయి. గరుడసేవ రద్దీ ముందుగానే ఊహించిన టిటిడి అధికారులు ఆ దిశగా అన్ని చర్యలు,ఏర్పాట్లు చేపట్టారు. మాడవీధుల్లోకి భక్తులు చేరుకునేలా ప్రవేశ మార్గాల గేట్లను సూచిస్తూ బోర్డులు ఏర్పాటుచేయడం, ప్రసారసాధనాల ద్వారా వెల్లడించారు. అశేషంగా వచ్చిన భక్తుల సంఖ్యతో మాఢవీధులు పూర్తిగా నిండిపోయాయి. బ్రహ్మోత్సవాల్లో అత్యంత విశిష్టమైన గరుడవాహనసేవ వీక్షణకు ఆంధ్రప్రదేశ్ నుంచేగాక తెలంగాణా, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్రల నుంచి భారీగా భక్తులు రావడంతో తిరుమలకొండలు భక్తజనసందోహంగా మారింది. మధ్యాహ్నం 2గంటలకు మాఢవీధుల్లోని గ్యాలరీల్లో 1.50లక్షల మంది భక్తులు నిండిపోయారు. దాదాపు 50వేలమందివరకు భక్తులు సాయంత్రం వరకు గ్యాలరీలోకిచేరుకున్నారు.

గ్యాలరీలను టిటిడి అధికారులు, జెఇఒ వీరబ్రహ్మం, తిరుపతి జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, పోలీసు అదికారులు మాడవీధుల్లో వేచివున్న భక్తులను పలకరించి సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు. ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 12గంటలవరకు తిరుమలలో ఆలయ దక్షిణమాడ, ఉత్తర పడమర వీధుల్లో గ్యాలరీలు పూర్తిగా నిండిపోయాయి. గ్యాలరీల్లోని భక్తులకు 2వేల మంది శ్రీవారి సేవకులు అన్నప్రసాదాలు, తాగునీరు, టీ,మజ్జిగ పంపిణీచేశారు.

## 23 మందికి వైఎస్సార్ జీవన సాఫల్య, నలుగురికి సాఫల్య అవార్డులు

**విజయవాడ,అక్టోబరు19,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతి ఏటా ప్రతిష్టాత్మకంగా గత మూడేళ్ళగా ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న వైఎస్ రాజశేఖరరెడ్డి జీవన సాఫల్య.సాఫల్య పురస్కారాలను అందిస్తోంది.2023 సంవత్సరానికి ఈ పురస్కారాలకు ఎంపికైన వారి వివరాలు గురువారం ప్రకటించింది. అవార్డు గ్రహీతల వివరాలను ప్రభుత్వ (కమ్యూనికేషన్స్)సలహాదారులు జివిడి కృష్ణమోహన్ సచివాలయం పబ్లిసిటీ సెల్‌లోఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా వైఎస్ రాజశేఖరరెడ్డి జీవన సాఫల్య, సాఫల్య పురస్కారాలను ఎపి ప్రభుత్వం అందిస్తోందన్నారు.ఈఏడాది ఈ అవార్డులకు 27మంది ఎంపికయ్యారన్నారు. వీరిలో నలుగురికి సాఫల్య అవార్డులకు, 23 మంది జీవన సాఫల్య అవార్డులకు ఎంపికైనట్లు తెలిపారు.అన్ని రంగాల్లో లబ్దప్రతిష్టుల వ్యక్తిగత అభ్యర్ధన,జిల్లా కలెక్టర్లు నామినేషన్స్ చేసిన నామినేషన్స్ ద్వారా ఎంపిక చేసామన్నారు. వ్యవసాయరంగంలో పంగి వినీత(సాఫల్య పురస్కారం) వైవి మల్లారెడ్డి అనంతపురంలు కళలు, సాంస్కృతిక రంగంలో శ్రీకాకుళంకు చెందిన రంగస్థల కళాకారుడు యడ్ల గోపాలరావు,తిరుపతికి చెందిన కలంకారీ కళాకారుడు తలిసెట్టి మోహన్, బాపట్లకు చెందిన హరికథా కళాకారుడు కోట సచ్చిదానందశాస్త్రి, శ్రీకాకుళంకు చెందిన తప్పెటగుళ్ళు కళాకారుడు కోస సన్యాసి, కాకినాడు ఉప్పాడ హ్యాండ్‌లూమ్స్‌కు, కృష్ణా జిల్లాకు చెందిన ప్రఖ్యాత చిత్రకారుడు ఎస్వీ రామారావు, నేపథ్య గాయని రావు బాలసరస్వతి,ప్రకాశం జిల్లాకు చెందిన చిత్రకారుడు, రచయిత తల్లావర్జుల శివాజీ, అనంతపురానికి చెందిన చింగిచెర్ల కృష్ణారెడ్డి, ప్రకాశం జిల్లాకు చెందిన నాదస్వరం దంపతులు కలీసాహెబ్ మహబూబ్, షేక్ మహబూబ్ దంపతులకు జీవన సాఫ్యల పురస్కారాలు లభించాయి. తెలుగు భాష-సాహిత్యంలో ఖదీర్ బాబు, మహెజబీన్‌లకు సాఫల్య, బేతవోలు రామ బ్రహ్మం, నామిని సుబ్రహ్మణ్య నాయుడు, అట్టాడ అప్పల నాయుడులకు జీవన సాఫల్య పురస్కారాలు లభించాయి. క్రీడల్లో కరణం మల్లీశ్వరి, పుల్లెల గోపీచంద్‌లకు, వైద్యరంగంలో ఇండ్ల రామసుబ్బారెడ్డి (మానసిక వైద్యం) ఈఎన్టీ వినయ్‌కుమార్‌రెడ్డి (ఈఎన్‌టీ)లకు, మీడియారంగంలో గోవిందరాజు చక్రధర్, హెచ్చార్కే, సమాజసేవలో బెజవాడ విల్సన్, శ్యాంమోహన్,విజయవాడ నిర్మల హృదయభవన్, గోపరాజు సమరంలకు జీవనసాఫల్య అవార్డులు లభించాయి. వీరందరికి అవార్డులను నవంబర్1న విజయవాడలో జరిగే రాష్ట్ర అవతరణ దినోత్సవాల్లో సిఎం జగన్ స్వయంగా అందజేస్తారు. జీవన సాఫల్య పురస్కారంగా అవార్డికి రూ.10లక్షలు, జ్ఞాపిక, ఇతరాలు సాఫ్యల పురస్కార గ్రహీతకు రూ.5 లక్షల అవార్డు.జ్ఞాపిక ఇతరాలు అందజేస్తారు.అవార్డుల ఎంపిక కమిటీలో సజ్జల రామ కృష్ణారెడ్డి,దేవులపల్లి అమర్, జివిడి కృష్ణమోహన్, సిఎం రాజకీయ కార్యదర్శి ముత్యాలరాజు, ఐఅండ్ పీఆర్ కమీషనర్ తుమ్మా విజయకుమార్‌రెడ్డి,వివిధ శాఖల ముఖ్యకార్య దర్శులు సభ్యులుగా ఉన్నారు.



అవార్డులు ప్రకటిస్తున్న జివిడి కృష్ణమోహన్


**GOVERNMENT OF INDIA : MINISTRY OF DEFENCE**
**EX-SERVICEMEN CONTRIBUTORY HEALTH SCHEME, STATION HQ (ECHS CELL), SECUNDERABAD. Ph.: 09154079624, E-mail : echsstnhqsecbad@gmail.com**

**EMPLOYMENT NOTICE**

**(1)** ECHS invites applications to engage following Medical, Para-Medical & Non-Medical Staff on contractual basis in 15 ECHS Polyclinics, under the AOR of Station Head quarters, Secunderabad for a period of 12 Months for ESMs and Widows of Service Personnel and 11 Months for Civilian candidates at various locations as given below:-

| Appointment | Minimum Qualification | Salary (Rs) | Vacancies | Location of Vacancies |
|---|---|---|---|---|
| OIC Polyclinic | Graduate (Retired Defence Officers Drawing Pension from CDA) | 75,000/- | 07 | Anantapur, Chittoor, Golconda, Guntur, Mahbubnagar,Secunderabad-II & Vijayawada |
| Medical Specialist | MD/MS in General Medicine | 1,00,000/- | 04 | Secunderabad-I, Golconda, Giddalur & Guntur |
| Medical Officer | MBBS | 75,000/- | 22 | Karimnagar, Anantapur, Chittoor, Eluru, Giddalur, Guntur, Kadapa, Khammam, Kurnool, Nellorae, Secunderabad-I Secunderabad-II, RC Hyderabad, Vijayawada |
| Dental Officer | BDS | 75,000/- | 11 | Anantapur, Eluru, Giddalur, Golconda, Guntur, Kadapa, Kurnool, Mahbubnagar, Vijayawada Secunderabad-I & Secunderabad-II |
| Dental Hygienist | Diploma in Dental Hyg/Class-I DH/DORA Course (Armed Forces) | 28,100/- | 07 | Anantapur, Chittoor, Guntur, Eluru, Kadapa, Golconda & Mahbubnagar |
| Pharmacist | B Pharmacy OR 10+2 with Science and Diploma in Pharmacy | 28,100/- | 11 | Anantapur, Chittoor, Eluru, Giddalur, Khammam, Kurnool, Nellore, Secunderabad-1 ,Vijayawada, Kadapa & Secunderabad-II |
| Lab Technician | B Sc (Medical Lab Tech (MLT) OR 10+2 with Science and Diploma in Medical Lab Tech (DMLT) | 28,100/- | 12 | Anantapur, Chittoor, Eluru, Giddalur, Karimnagar, Khammam, Kurnool, Mahbubnagar, Nellore, Secunderabad-1, Vijayawada, Golconda |
| Lab Assistant | DMLT/Class-I Lab Tech Course (Armed Forces) | 28,100/- | 04 | Giddalur, Guntur, Golconda & Secunderabad-1 |
| Nursing Assistant | BSc Nursing, GNM/Diploma/Class-I Nursing Assistant Course Cert from (Armed Forces) | 28,100/- | 11 | Anantapur, Chittoor, Giddalur, Kadapa, Karimnagar, Nellore, Golconda, Secunderabad-1 & Secunderabad-II, |
| Physiotherapist | Diploma/Class-I Physiotherapist Course (Armed Forces) | 28,100/- | 04 | Giddalur, Guntur, Golconda & Secunderabad-1 |
| Clerk & DEO | Graduate/Class-I Clerical Trade (Armed Forces) | 16,800/- | 07 & 03 | Chittoor, Golconda, Giddalur, Guntur, Secunderabad-I , Eluru Regional Centre, Hyderabad |
| IT Net Technician | Diploma/Certificate/Equivalent in IT Networking & Computer Application) | 28,100/- | 02 | Secunderabad-I & Regional Centre, Hyderabad |
| Female Attendant | Literate | 16,800/- | 03 | Anantapur, Kadapa & Chittoor |
| Chowkidar & Peon | 8th Class or GD Trade for Armed Forces personnel | 16,800/- | 05 & 01 | Chittoor, Eluru, Kurnool, Karimnagar & Nellore Golconda (Peon) |
| Driver | 8th Class / Class-I MT Driver (Armed Forces) | 19,700/- | 07 | Anantapur, Chittoor, Kadapa, Khammam, Karimnagar, Mahbubnagar & Nellore |
| Safaiwala | Literate | 16,800/- | 09 | Anantapur, Eluru, Giddalur, Golconda, Khammam, Mahbubnagar, Nellore, Secunderabad-II & Vijayawada |

**(2) For Terms & Conditions, Application Form & Remuneration**. For qualifications, work experience and age limits, kindly see www.echs.gov.in>Polices>SOPs> General SOP/CO ECHS COMPENDIUM 2022. Application Form can be collected from nearest Station Headquarters/ECHS Polyclinic. For additional details, contact on Tele No. **09154079624** & email ID : echsstnhqsecbad@gmail.com. Preference will be given to the Ex-Servicemen. **(3) Last Date of Receipt of Application as per Format Given at our Website.** Application as per requisite format alongwith self attested photocopies of testimonials in support of educational qualification (with Mark Sheets), work experience, Registration Certificates,Discharge book & PPO) will be submitted to Station Headquarters ECHS Cell, c/o Station HQ ECHS Cell, HQ TASA, Near Rastrapati Nilayam, Secunderabad 500010, Telangana by **04 Nov 2023 (1800hours)**. Any application received after **04 Nov 2023** will not be accepted. No online applications will be accepted. **(4) Interview Date, Timing & Venue**. Date & Time of interview will be intimated to all Accepted applicant through email. **(5)** Only candidates meeting the Qualitative Requirements should apply. **(6)** Candidates must bring all the original certificates, marks sheets of $10^{th}$, 10+2 & graduation/post-graduation/ diploma/course, work experience and discharge book, PPO, Service Records and two PP size colour photographs at the time of interview. **(7)** No TA/DA is admissible.

వార్త

పీపా పెద్దదయినా చిన్న రంధ్రం ఉంటే అంతా వృధాయే.
-బేకర్ ఎడ్డీ

# రైతుల చుట్టూ నేతల ప్రదక్షిణలు

భూమిని నమ్ముకున్నవారు ఎన్నటికీ చెడిపోరనే పాతకాలపు సామెత వాస్తవమని అంగీకరించక తప్పని పరిస్థితులు రానున్నాయేమోననిపిస్తున్నది. ఊహించని విధంగా భూముల ధరలు విపరీతంగా పెరగడం, ఇంతకాలం భూమిని, ఆ భూమిని నమ్ముకున్న రైతులను పట్టించుకోని రాజకీయ నేతలు ఒక్కసారిగా రైతులపై కరుణ, అభిమానంతో వరాల వర్షాలు కురిపిస్తున్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు సాధారణంగా ఆపదమొక్కులు మొక్కడం సహజమే. కానీ గత దశాబ్దకాలంగా రైతుల పట్ల అన్నోఇన్నో పథకాలు ప్రవేశపెట్టి వారి అభ్యున్నతికి, సంక్షేమానికి కృషి చేస్తూనే ఉన్నారు. అందులో కొన్నిపార్టీలు కొంత మేరకు చేస్తున్నా మరికొందరు నేతలు మాటలకే పరిమితమవుతున్నారు. అయితే ఈసారి ఐదురాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికల్లో మాత్రం మేనిఫెస్టోలో కానీ, ప్రసంగాల్లో కానీ రైతులకు, వ్యవసాయానికి అగ్రపీఠం వేస్తున్నారనే చెప్పొచ్చు. రైతులను, వ్యవసాయరంగాన్ని విస్మరించడం వారి సమస్యలను పట్టించుకోకపోవడం పట్ల పశ్చాత్తాపపడి త్రికరణశుద్ధిగా వ్యవసాయరంగాన్ని సంక్షోభం నుండి గట్టెక్కించేందుకు ఈ వాగ్దానాలు, పథకాల ద్వారా ప్రయత్నాలు చేస్తున్నారో లేక ఓట్ల ఆశలోపడి రైతుల మనసులకు దగ్గరయ్యేందుకు ఈ విన్యాసాలు చేస్తున్నారేమోకానీ దాదాపు అన్ని పార్టీలు అడిగినవే కాదు అడగని వరాలు కూడా ప్రకటిస్తున్నారు. వ్యవసాయ ఆధారితమైన భారత్ లాంటి దేశంలో ఈ పరిణామం ఆహ్వానించదగినదే. కానీ ఇలాంటి పరిణామాలు భవిష్యత్‌లో చోటు చేసుకుంటాయని ఒక సినీకవి ఎంతోకాలం క్రితమే ఊహించారు. దాదాపు ఆరేడు దశాబ్దాల క్రితం ఆయన ఒక పాటరాస్తూ 'కల్లాకపటం కాననివాడా, లోకంపోకడ తెలియనివాడా... పాలిటిక్స్‌తో బతికేవారు, ప్రజాసేవ అని అరిచేవాళ్లు, పదవులు స్థిరమని భ్రమిసేవాళ్లే, ఓట్లు గుంజి నిన్ను మరిచేవాళ్లు, నీవే దిక్కని ఒత్తురుపోవోయ్... అంటూ ఆశాభావం వ్యక్తం చేశారు. ఆ కవి వ్యక్తం చేసిన ఆశాభావం ఇంతకాలం నిజమయ్యే రోజులు కనుచూపులో లేవని పెదవి విరిచిన వారే నేడు మారుతున్న పరిస్థితులు, పార్టీల నేతలు చేస్తున్న వాగ్దానాలు, ప్రకటిస్తున్న పథకాలతో రోజులు మారుతున్నట్లు కన్పిస్తున్నాయని అభిప్రాయపడుతున్నారు. ఇప్పటివరకు వ్యవసాయరంగాన్ని పట్టించుకోలేదని, ఏమీ చేయలేదని చెప్పడం లేదు. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి వ్యవసాయ రంగంపై దేశవ్యాప్తంగా లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చించారు. లెక్కలేనన్ని పథకాలు ప్రవేశపెట్టారు. తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతర్వాత మరోఅడుగు ముందుకువేసి రైతుబంధు, రైతుబీమా లాంటి పథకాలను ప్రవేశపెట్టి, కరెంట్ సమస్యలు చాలా వరకు తగ్గించగలిగారు. ఇవే పథకాలు ఇతరరాష్ట్రాల్లో ప్రవేశపెట్టకపోయినా ఏదోఒక రూపంలో రైతులకు చేయూతనిచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. మరెన్నో కార్యక్రమాలు చేపడుతున్నారు. అయినా వ్యవసాయరంగ పరిస్థితి ఏ మాత్రం మారకపోగా దిగజారిపోతున్నది.వేలకువేలు అప్పు తెచ్చి సాగుచేసిన పంటలు రకరకాల కారణాలతో అడుగంటిపోతుంటే రైతులు పడుతున్న బాధలు వర్ణనాతీతం. ఈసారి దేశంలో సగానికిపైగా జిల్లాల్లో కరవు ఛాయలు కన్పిస్తున్నాయని వ్యవసాయరంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఎందుకోఏమోకానీ ప్రకృతి కూడారైతులపై పగబట్టి, పంతంబూని వ్యవహరిస్తున్నదేమోననిపిస్తున్నది. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుండి కరవులకు, వరదలకు కొరత లేకుండాపోతున్నది. వ్యవసాయం తప్ప మరో జీవనాధారం లేక గ్రామాన్ని, పరిసరాలను వదిలిపెట్టిఎక్కడికి వెళ్లాలో తెలియకవారు పడుతున్న వేదన గుండెను పిండేస్తున్నది. మరోకపక్క దేశంలో ఎన్నో ప్రాంతాలు మంచి నీటి కాలుష్య కాటుకు గురైనవేనని అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా భూగర్భజలాల వినియోగం నానాటికీ పెరిగిపోతున్నది. అందుకు అనుగుణంగా భూగర్భజలాల భర్తీకి నిర్దిష్టమైన ప్రణాళికాబద్ధమైన గట్టి ప్రయత్నాలు జరగడం లేదు. ప్రపంచంలో ఎక్కడలేని విధంగా యేటా 250ఘనపు మీటర్ల భూగర్భ జలాలు భారత్‌లో వినియోగిస్తున్నారు. దేశంలో 6వేల 572 భూగర్భజలాల బ్లాకులుండగా వాటిలో డెబ్బైశాతం పైగా బ్లాకుల్లో అవసరానికి మించి భూగర్భజలాలను తోడేస్తున్నారు. ఇదే పరిస్థితి మిగతా బ్లాకుల్లో కూడా విస్తరిస్తే పూర్తిగా భూగర్భజలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భారత్‌లో బోరుబావుల సంఖ్య గత ఏడుదశాబ్దాల్లో 160రెట్లకుపైగా పెరిగి దాదాపు మూడున్నర కోట్లకు చేరుకున్నట్లు అనధికార గణాంకాలు వెల్లడిస్తున్నాయి.వీటివల్ల పేద రైతులకు కొంత లాభం చేకూర్చినా నీటిసంరక్షణ పద్ధతులు పాటించకుండా బోరుబావుల మీదనే ఆధారపడే పరిస్థితి అనేక అనర్థాలకు దారితీస్తున్నది.పంజాబ్‌లో 75శాతం,రాజస్థాన్‌లో 60 శాతం, కర్ణాటక, తమిళనాడులో 40శాతం అధికంగా భూగర్భ జలాలు వాడుకుంటున్నారు.ఇదే పరిస్థితి కొనసాగితే మరో రెండు,మూడు దశాబ్దాల్లో జలవనరుల్లో 60 శాతంపైగా నీరు హరించుకుపోతుందని ప్రపంచ బ్యాంకు నివేదిక హెచ్చరించింది. భూగర్భజలాలు అంతకంతకు అడుగంటి పోవడం, గ్రామీణ జీవనంపై తీవ్రప్రభావం చూపుతున్నది. తెలుగు రాష్ట్రాల్లో కూడా పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. ఇక వ్యవసాయాన్ని సంక్షోభంలో నెడుతున్న నాసిరకం, నకిలీ విత్తనాలు, మందులతోపాటు గిట్టుబాటుధర విషయంలో కూడా పాలకులు దృష్టి పెట్టాలి. దేశవ్యాప్తంగా ఇప్పుడు రైతుల్లో ఆశలు పెరుగుతున్నాయి. మంచి రోజులు వస్తున్నాయనే విశ్వాసం ఏర్పడుతున్నది. విశ్వాసం అనేది మానవ జీవన పోరాటంలో ఎంతో ముఖ్యమైంది. రైతుల్లో ఆ విశ్వాసం పెంపొందించేందుకు మాటలు, వాగ్దానాల్లో కాక చేతల్లో చూపాలి.

విషయాలను యథాతథంగా చూడగల నేర్పరితనంతోబాటు, వాటిని నిర్వహించవలసిన రీతిలో నిర్వహించడమే లోకజ్ఞానం.



చార్లెస్ ఎడ్వర్డ్

వినోదం కోసం కొంత సమయాన్ని కేటాయించలేని వ్యక్తి త్వరలో అనారోగ్యానికి సమయాన్ని కేటాయించవలసి వస్తుంది.



సామ్ లెవెన్సన్

## ప్రజావాక్కు



### అందరూ మోసగాళ్లే

తెలంగాణ ప్రజల కలనుసాకారం చేసిన సోనియాగాంధీ దేవత అని, ఆవిడకి కోటి దండాలు పెట్టినా తక్కువే అని టిఆర్ఎస్‌ని కాంగ్రెస్‌పార్టీలో విలీనంచేసి సోనియా గాంధీ రుణం తీర్చుకుంటానని కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా నేనుండనని,దళితుడిని ఆపదవిలో కూర్చుండబెడతానని ఉద్యమ సమయంలో ఇలామాట్లాడిన కెసిఆర్ తన మాటలను మరచిపోయారు. సోనియాకి కోటి దండాలు కాదు కనీసం ఒక్క దండమైనా పెట్టలేదు. రాష్ట్రం తన చేతుల్లోకి వచ్చాక ఢిల్లీ వెళ్లి సోనియా గాంధీ మొహం అయినా చూడలేదు. ఆ పేరు కూడా ఎప్పుడూ ఉచ్చరించలేదు. కెసిఆర్ దళితుడిని ముఖ్యమంత్రి చేయలేదు. కానీ తన కుటుంబ సభ్యులందరికి మంత్రి పదవులిచ్చుకున్నారు. మునుగోడులో బిఆర్ఎస్ గెలుపుకి సహకరించిన కమ్యూనిస్టులకి కృతజ్ఞతలు చెప్పుకున్నారు. ఇక ముందు వారితో కలిసి పనిచేస్తానని అన్ని ఎన్నికల్లోనూ సీట్లు ఇస్తామని చెప్పి స్నేహహస్తాన్ని అందించారు. అయితే ఆ తరువాత ఆయన ఇవేమీ చేయలేదు. అందించిన హస్తాన్ని కూడా వెనక్కి పెట్టేసుకున్నారు. ఇలా ఎన్నోసార్లు మాట తప్పారు.

-మిథునం, హైదరాబాద్

### విద్యావ్యవస్థను బలోపేతం చేయాలి

తెలంగాణ వస్తే చదువులు, కొలువులు వస్తాయని ఆశించిన విద్యార్థులు, నిరుద్యోగులకు పదేళ్ల ఏలుబడి తర్వాత కూడా నిరాశేమిగిలింది.ముఖ్యమంత్రి కలగా మొదలుపెట్టిన కెజినుండి పిజి వరకు ఉచిత విద్య అద్దె భవనాల్లో అధ్యాపక కొరతతో, వసతుల లేమితో నడిపిస్తూ విద్య అందరికీ అందిందన్నట్లు డబ్బా కొట్టుకుంటున్నది. మరో పక్క భవనాలుఉండి,విద్యార్థులు ఉన్న ప్రభుత్వ బడులను అబద్ధాలతో, అశాస్త్రీయ కారణాలతో, రేషనలైజేషన్ పేర పాఠశాలలను మూసివేసింది. మిగిలిన పాఠశాలల్లో వసతులులేక చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాయి.

-అమృతరాజ్, హైదరాబాద్

### దళిత వికలాంగుల సంక్షేమం!

తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి రాజకీయపార్టీ వారి మేనిఫెస్టోలో దళిత వికలాంగుల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి. సంక్షేమపథకాలలో దళితులు, వికలాంగులకు ప్రత్యేక సంక్షేమ పథకాలు ప్రారంభించాలి. ప్రతిరాజకీయ పార్టీ తమ మేనిఫెస్టోలో వీరి సంక్షేమం కోసం ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించే విధంగా, నిధులు, నియామకాలకు ప్రాధాన్యత కల్పించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### అతిపెద్ద మహమ్మారి

రెండేళ్లక్రితం వచ్చిన కొవిడ్ మహమ్మారి ప్రపంచాన్ని గజగజలాడించింది.అయితే ఇటువంటివి వందేళ్లకొకసారి అవకాశం ఉంటుంది.దీనికంటే భయంకరమైన ఆకలి దారిద్ర్యం పెరుగుతున్న జనాభా, తగ్గుతున్న వ్యవసాయం తదితర కారణాల్లో రోజురోజుకూ ఆహారపు కొరత పెరుగుతుంది. ప్రపంచంలో ఆకలితో ఉన్నవారిలో60శాతం మంది మహిళలేఉన్నారు. ప్రతి సంవత్సరం దాదాపు 20 మిలియన్ల మంది పిల్లలు తక్కువ బరువుతో పుడుతున్నారు.ఇందులో కూడా 96.5 శాతం మంది అభివృద్ధి చెందుతున్న దేశాల్లోఉన్నారు. జనాభా 2050 నాటికి ప్రపంచ జనాభా 9.6 బిలియన్లకు చేరుకుంటుందని అంచనా. ఈ పరిస్థితుల్లో ఆహార ఉత్పత్తిని పెంచడం అంటే తక్కువ ప్రాంతంలో ఎక్కువ ఆహారాన్ని ఉత్పత్తి చేసి కొంతలో కొంత ఆహార సంక్షోభాన్ని నివారించవచ్చు. ఆహారపు కొరతను తగ్గించడానికి హరిత విప్లవం కొంతవరకు దోహదపడింది. అయితే దిగుబడులు పెంచడానికి రసాయనిక ఎరువులు ఎక్కువగా వాడటం వల్ల నేల కాలుష్యం పెరిగింది.

-యం.రాం ప్రదీప్, తిరువూరు

### అవార్డుల పండుగ

ఇటీవలే భారతదేశ రాజధాని ఢిల్లీ వేదికగా విజ్ఞాన్ భవన్‌లో జరిగిన 69వ జాతీయ చలన చిత్ర అవార్డుల ప్రదానోత్సవంలో భారతీయ సినిమా రంగానికి సంబంధించిన పలు భాషలకు చెందిన అత్యంత ప్రతిభావంతమైన అతిరథ మహారథులకు, నటీనటులకు, దర్శకులకు,నిర్మాతలకు,సంగీతదర్శకులకు, రచయితలకు, నేపథ్య గాయకులకు, సినీ విమర్శకులకు జాతీయ అవార్డులు లభించడం అనేది నిజంగా ఒకగొప్ప పండుగ వాతావరణాన్ని తలపిస్తున్నది అనడంలో ఎలాంటి సందేహం లేదు. విధంగా చెప్పాలంటే ప్రజలను చైతన్యం చేయడానికి ఉపయోగపడే ఒక వేదిక.

-బుగ్గన మధుసూదన రెడ్డి, నంద్యాలజిల్లా

### ఆధునిక టెక్నాలజీ అవసరం

తపాల శాఖ చాలా పోస్టాఫీసులను కంప్యూటీకరణ చేయాల్సిన అవసరం ఉంది. కంప్యూటీకరణ లేని కారణంగా ప్రజలు కొన్ని సేవలను ఉపయోగించుకోలేకపోతున్నారు. 75 సంవత్సరాల స్వాతంత్య్ర భారతదేశంలో పోస్టాఫీసుల పురోగతి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న విధంగా ఉంది. పోస్టల్ సేవలు వినియోగించుకోలేని కారణంగా చాలామంది ప్రైవేట్ కొరియర్‌లను ఆశ్రయిస్తున్నారు. అధికారులు తక్షణం చర్యలు చేపట్టాలి.

- షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మానవ తప్పిదాల ఫలితమే పర్యావరణ కాలుష్యం

**దేశంలో 2030 నాటికి 300 కోట్ల టన్నుల బొగ్గుపులుసు వాయువుకు సమానమైన ఉద్గారాలను తగ్గించడానికి వీలుగా అటవీ విస్తీర్ణం చేపట్టాలని నిర్ణయించారు. అందుకోసం దేశంలో అటవీ విస్తీర్ణం ప్రస్తుతం ఉన్న దానికంటే మరోపన్నెండు శాతం పెంచి కనీసం 33శాతానికి అన్ని రాష్ట్రాలు చేరాలి అని నిర్ణయిం చారు. కానీ ఇప్పటివరకు ఆ స్థాయిలో చర్యలు ఏమీ కనపడటం లేదు. రోజురోజుకూ పరిస్థితులు అదుపుతప్పుతున్నాయి. 2050 నాటికి నగర జనాభా మరో 300 కోట్ల మంది జమ అవుతారని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రజల ఆర్థిక అవసరాలు, ప్రజల భిన్న భౌతిక కోర్కెలు తీర్చేపట్టణాలు, నగరాల ఉనికి, అభివృద్ధి అవసరమే కానీ నిరంతర పరిసరాల పర్యావరణ సమతుల్యత స్వచ్ఛత కూడా ఇంతకన్నా అత్యవసరమైనదని గమనించాలి.**

డాక్టర్ రామ్ కిశోర్

నేడు ప్రపంచ దేశాల్లో జనాభా విస్తారంగా పెరిగిపోతుంది. విద్య, ఉద్యోగ, ఉపాధి, వ్యాపార అవసరాల కోసం సహజ ప్రకృతి సౌందర్యంతో విలసిల్లే గ్రామాలను విడిచి పట్టణ ప్రాంతాలకు ప్రజలు వలసలు పోతున్నారు. ఈ వలసల పెరుగుదల కారణంగా పట్టణాల్లో మురికివాడలు ఏర్పడుతున్నాయి. శుచి శుభ్రత లోపిస్తుంది. తాగునీరు సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, గృహ నిర్మాణం, ప్రణాళికా బద్ధంగా ఉండదు. హానికర సూక్ష్మజీవులు, ఇతర బ్యాక్టీరియా క్రిములు వ్యాప్తితో పరిసర వాతావరణం దెబ్బతింటుంది. దీనికితోడు పరిశ్రమల వ్యర్థాలు, సర్జికల్ వేస్టు, ఎలక్ట్రానిక్ వస్తువుల వేస్టేజీ పెరుగుదల ప్రైవేట్, ప్రభుత్వ రవాణా వాహనాల వాయుకాలుష్యం, పంటల దిగుబడి పెంచడానికి రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం పర్యావరణ కాలుష్యానికి కారణమవుతున్నాయి. దీనితోపాటు ఇరుగుపొరుగు దేశాల మధ్య యుద్ధాలలో రసాయన ఆయుధాలు, జీవ సంబంధ ఆయుధాలు, క్లస్టర్ బాంబులు, సల్ఫర్ ఆయుధాలు, అణు ఆయుధాల పరిశోధనలు వాటి వినియోగం, విచక్షణారహితంగా ప్లాస్టిక్ వాడకం, ఖనిజ నిక్షేపాల కోసం గనుల తవ్వకం, ప్రపంచవ్యాప్తంగా గాలి, నీరు, నేల, భూగర్భం కూడా విషకాసారాలుగా తయారవుతున్నాయి. రోజురోజుకి నాగరిక నగర జీవితం నరకప్రాయం అవుతుంది. కాలుష్య నివారణకు చేపట్టవలసిన జాగ్రత్తలపై ఎప్పటికప్పుడు అంతర్జాతీయంగా శాస్త్రవేత్తల హెచ్చరికలు చేస్తూనే ఉన్నారు. అనేక సలహాలు కూడా ఇస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ, పర్యావరణ బోర్డు అనేక సూచనలు చేస్తున్నాయి. అయినా మన ప్రభుత్వాలు వాటిని పెడచెవిన పెడుతున్నాయి. ఏ దేశానికి ఆ దేశమే సొంతన లేని ఆచరణ సాధ్యంకాని, కాలయాపన విధానాలతో ప్రయోగాలు చేస్తూ సమస్యలను రోజురోజుకు జటిలం చేస్తున్నాయి. ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా ఎన్నో మహానగరాల్లో, పట్టణాల్లో పర్యావరణం విషపూరితం అవుతుంది. రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య యేడాదిన్నరగా కొనసాగుతున్న యుద్ధాలు, ప్రస్తుతం ఇజ్రాయెల్, హమాస్‌ల మధ్య జరుగుతున్న బాంబుదాడులతో కూడా పర్యావరణం కలుషితం అవుతుంది. కోట్లాది మంది ప్రజలు కేన్సర్, శ్వాస కోశ వ్యాధులు లాంటి అనేక వ్యాధులకు గురవుతున్నారు. ఏ మందులకూ లొంగని రకరకాల 'కరోనా' వంటి భయంకర వ్యాధులు అనేక పరివర్తనలు చెంది ఉధృతంగా వ్యాపిస్తున్నాయి. ఈ ప్రభుత్వాలకు ప్రజారోగ్యంపై దీర్ఘకాలికమైన ఒక నిర్దిష్టమైన ప్రణాళికలు ఉండవు. ఒకవేళ పాత నిబంధనలు, ప్రొటోకాల్స్ ఉన్నా వాటిని అమలు చేయరు. ప్రభుత్వాలు మారితే పాత నిర్ణయాలు, పథకాలు మారిపోతాయి. మంచి నిర్ణయాలను కూడా వక్రబుద్ధితో కొత్త ప్రభుత్వాలు అమలు చేయవు. దానితో కాలుష్యం అంతకంతకు పెరిగిపోతున్నది. రానురాను మనిషి మాత్రమేకాదు సకల జీవకోటి మనుగడకే ప్రమాదం ముంచుకొస్తుంది. పర్యావరణవేత్తలు, పరిశోధకుల హెచ్చరికలకు విలువలేకుండాపోతుంది. అన్నింటికంటే ముఖ్యంగా మానవుడు తన స్వార్థం కోసం అనవసర వస్తు వ్యామోహం కోసం, భౌతిక విషయ వాంఛల కోసం గొంతెమ్మ కోర్కెల కోసం ప్రకృతి విధ్వం సానికి పూనుకుంటున్నాడు. దానితో



సకలప్రాణుల హితాన్ని కోరే తల్లిలాంటి ప్రకృతి ఈ నవనాగరిక ముసుగులో కొనసాగే అతితెలివి మనుష్యజాతిపై అంతకు రెట్టింపు స్థాయిలో తిరగబడుతుంది. క్లౌడ్ బ్రస్టులు, ఉప్పెనలు, ప్రళయాలు, అకాల వర్షాలు, కరవుకాటకాలకు కారణం మానవ తప్పిదాలే కానీ మరొకటి కారణం కాదు. ఈ సమస్య ఒక్క భారతదేశానికే కాదు ప్రపంచవ్యాప్తంగా ఉంది. పర్యావరణ సమతుల్యాన్ని కాపాడటంలో కీలకపాత్ర వహించే అడవులపై మానవుడు చేస్తున్న విధ్వంసం అంతా ఇంతా కాదు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 200 కోట్ల మందికిపైగా అటవీ వనరులపై ఆధారపడి జీవిస్తున్నారు. భూ తాపాన్ని పెంచే ఉద్గారాలను 12 నుంచి 20శాతం తగ్గించడంలో అడవులు కీలక పాత్ర వహిస్తున్నాయి. ప్రాణవాయువు అందించే వర్షాలకు కారణమయ్యే అడవుల నరికివేతతో అడవుల విస్తీర్ణం నానాటికీ గణనీయంగా, వేగంగా తగ్గిపోతుంది. ఒక అంచనా ప్రకారం మొత్తం ప్రపంచంలో అటవీ విస్తీర్ణం దాదాపు 590 కోట్ల హెక్టార్లు దానిలో యేటా 1015 కోట్ల హెక్టార్ల అటవీ ప్రాంతం కోతలతో పాటు రకరకాల కారణాలతో అంతరించిపోతుంది. మన దేశానికి సంబంధించి 1952 నివేదిక ప్రకారం దేశ భూభాగంలో 33శాతం విస్తీర్ణంలో అడవులు ఉన్నాయి. ఎత్తైన పీఠభూమి ప్రాంతాల్లో 60 శాతం మైదాన భూముల్లో 20 శాతం ఖచ్చితంగా అడవులు ఉండాలి అని అటవీశాఖ నిబంధనలు ఘోషిస్తున్నాయి. కానీ ఈశాన్యరాష్ట్రాలు, మధ్యప్రదేశ్, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, అండ మాన్ నికోబార్ ప్రాంతాల్లో కొంతమేరకు నిబంధనల మేరకు అడవులు విస్తరించి ఉన్నాయి. కానీ దేశవ్యాప్తంగా చూస్తే 2019 నాటి నివేదిక ప్రకారం దేశంలో అటవీ విస్తీర్ణం 21.61 శాతానికి తగ్గిపోయింది. తెలంగాణలో కేవలం 18.36శాతం కాగా ఆంధ్ర ప్రదేశ్‌లో 17.78 శాతం మాత్రమే అటవీ భూమి ఉంది. కేరళలో మొత్తంలో 54.42 శాతం, అరుణాచల్‌ప్రదేశ్‌లో 79.63 శాతం, మేఘాలయలో 76.33 శాతం మిగతా రాష్ట్రాలకన్నా ఆయా రాష్ట్రాలు కాస్త ముందంజలో ఉన్నాయి. మొత్తంమీద దేశ వ్యాప్తంగా పరిశీలిస్తే అడవుల విస్తీర్ణం రానురాను తగ్గిపోతుంది. దీంతో ఓజోన్‌పొర దెబ్బతిని భూతాపం పెరిగి అధిక ఉష్ణోగ్రతలు నమోద వుతున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే వాతావరణంలో అతి ప్రమాదకరమైన మార్పులు చోటుచేసుకుంటాయి. ఒక్క మానవుడికే కాదు మొత్తం ప్రాణకోటి మనుగడకే ప్రమాదం సంభవించే పరిస్థితులు ఏర్పడతాయని వాతావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. ఈ విపత్తులను దృష్టిలో ఉంచుకునే మున్ముందు తీసుకోవాల్సిన చర్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టిపెట్టాలి. 2015 లో ఐక్యరాజ్యసమితి సూచన మేరకు ప్రపంచ రాజ్యాలు పారిశ్రామికీకరణకు ముందు కంటే రెండు డిగ్రీల సెంటి గ్రేడ్ ఉష్ణోగ్రతలు తక్కువ ఉండేలా ప్రపంచ దేశాలు పట్టుదలతో కృషి చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయించాయి. ఈ ఒప్పందం ప్రకారం మన దేశంలో 2030 నాటికి 300 కోట్ల టన్నుల బొగ్గుపులుసు వాయువుకు సమానమైన ఉద్గారాలను తగ్గించడానికి వీలుగా అటవీ విస్తీర్ణం చేపట్టాలని నిర్ణయించారు. అందుకోసం దేశంలో అటవీ విస్తీర్ణం ప్రస్తుతం ఉన్న దానికంటే మరోపన్నెండు శాతం పెంచి కనీసం 33శాతానికి అన్ని రాష్ట్రాలు చేరాలి అని నిర్ణయించారు. కానీ ఇప్పటివరకు ఆ స్థాయిలో చర్యలు ఏమీ కనపడటం లేదు. రోజురోజుకూ పరిస్థితులు అదుపుతప్పుతున్నాయి. 2050 నాటికి నగర జనాభా మరో 300 కోట్ల మంది జమ అవుతారని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రజల ఆర్థిక అవసరాలు, ప్రజల భిన్న భౌతిక కోర్కెలు తీర్చేపట్టణాలు, నగరాల ఉనికి, అభివృద్ధి అవసరమే కానీ నిరంతర పరిసరాల పర్యావరణ సమతుల్యత స్వచ్ఛత కూడా ఇంతకన్నా అత్యవసరమైనదని గమనించాలి. ●

# దేశ ప్రగతి పథంలో విద్యుత్ రంగం కీలకం



మోటె చిరంజీవి

తెలంగాణ ఒక రాష్ట్రంగా ఏర్పడితే చీకటే అన్నవారి జోస్యం తప్పని నిరూపిస్తూ తెలంగాణ అంతటా విద్యుత్ వెలుగులు నింపుతోంది విద్యుత్ శాఖ. 2014 నాటి పరిస్థితులు ఒకసారి అవలోకనం చేసుకుంటే విద్యుత్ కొరత ప్రధాన సమస్య. విద్యుత్ కోతలతో రైతులు, పరిశ్రమలు, గృహ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. గల్లీ నుండి అసెంబ్లీ వరకు విద్యుత్ కోతలపై చర్చలు, రోడ్లపై ధర్నాలు, పొలాలు ఎండిపోయి, బోర్లలో నీరు ఇంకిపోయి రైతుల ఆత్మహత్యలు నిత్యకృత్యంగా ఉండేవి. రాష్ట్రం ఏర్పడే నాటికి పీక్ డిమాండ్‌కి 2,700 మెగావాట్లు విద్యుత్ లోటు ఉండేది. రోజుకు నాలుగు నుంచి 8 గంటల వరకు గృహ అవసరాలతో పాటు, ఇతర వినియోగదారులకు కోతలు తప్పనిసరి. పరిశ్రమలకు వారంలో రెండు రోజులు పవర్‌హాలిడే ప్రకటించే పరిస్థితులు ఉండేవి. వ్యవసాయరంగానికి నాలుగు నుంచి ఆరు గంటల విద్యుత్ అందించడం కష్టంగా ఉండేది. అదీ నాణ్యమైన విద్యుత్ అందించలేని పరిస్థితి. మోటార్లు కాలిపోవడం, ట్రాన్స్ ఫార్మర్లు పేలిపోవడం వంటి సంఘటనలు తరచూ జరుగుతుండేవి. పంటలు ఎండిపోయి రైతుల ఆత్మహత్యల వార్తలు ప్రతీ రోజూ పత్రికల్లో ప్రధానంగా కనిపించే పరిస్థితులు ఉండేవి. రాత్రిపూట విద్యుత్ ఇవ్వడం వల్ల రైతులు కరెంట్ షాక్ తగిలి చనిపోవడం, పాముకాటుకు గురై రైతులు చనిపోయిన సంఘటనలు కోకొల్లలు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటికీ తీవ్ర విద్యుత్ సంక్షోభం ఉంది. నిత్యం కరెంటు కోతలు, పవర్ హాలిడేలు విధించేవారు. హైదరాబాద్ నగరంలో రోజూ రెండు నుంచి నాలుగు గంటలు, పట్టణాల్లో ఆరు గంటలు, గ్రామాల్లో 12 గంటలు విద్యుత్ కోతలు అమలు అయ్యేవి. కావలసినంత కరెంటు లేకపోవడంతో పరిశ్రమలు పెద్దఎత్తున మూతపడ్డవి. కరెంటు కోసం పారిశ్రామికవేత్తలు నిత్యం ధర్నాలు చేసేవారు. హైదరాబాద్‌లో పరిశ్రమలు పెట్టాలంటేనే భయపడే వాతావరణం ఉండేది. వ్యవసాయానికి రెండు, మూడు గంటలు కరెంటు కూడా అందకపోవడంతో పంటలు ఎండిపోయేవి. భూగర్భంలో నీళ్లు ఉన్నా తోడుకునేందుకు కరెంటు లేక చేతికి వచ్చిన పంట కళ్లేదుటే నాశనం అయ్యేది. లో వోల్టేజి సమస్యల వల్ల నిత్యం




మోటార్లు కాలిపోయేవి. ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోయేవి. నష్టపోయిన రైతులు ఆత్మహత్యలు చేసుకునేవారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్లలో కూడా ఈ దుస్థితి కొనసాగింది. విభజన చట్టంలో ఇవ్వాల్సిన కరెంటును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇవ్వలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యుత్ సంక్షోభం నుంచి గట్టెక్కడానికి అనేక సవాళ్లను ముఖ్యమంత్రి స్వీకరించారు. లోటు విద్యుత్ కలిగిన రాష్ట్రాన్ని మిగులు విద్యుత్ రాష్ట్రంగా మార్చాలని ప్రణాళికలు వేశారు. ముందుగా సంస్థాగత సామర్థ్యాన్ని పెంచారు. సరఫరాలో పంపిణీలో కలుగుతున్న నష్టాలను బాగా తగ్గించుకోగలిగారు. నత్తనడక నడుస్తున్న భూపాలపల్లి, జూరాల, పులిచింతల, జైపూర్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నిర్మాణాలను పరుగులు పెట్టించారు. అతవేగంగా పూర్తయి ఉత్పత్తి ప్రారంభించే వరకు వెంటపడ్డారు. తెలంగాణలో పరిశ్రమలకు, వ్యవసాయానికి విద్యుత్ అవసరం కాబట్టి, ఎంత ఖర్చైనా వెనకాడకుండా ఎక్కడ కరెంటు అందుబాటులో ఉంటే అక్కడ నుంచి తీసుకున్నారు. ఉత్తరాది నుంచి కరెంటు పొందడానికి వీలుగా ఛత్తీస్‌గఢ్‌తో విద్యుత్ కొనుగోలు ఒప్పందం కుదుర్చుకొని పిజిసిఎల్ ద్వారా కొత్తలైన్ నిర్మాణం చేయించారు. కొత్త విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు రూపకల్పన చేశారు. వ్యవసాయ సాగుకు తగినంత నీరు, బోరు లేదా బావుల ద్వారా అందుబాటులో ఉన్నప్పటికీ నిరంతర కరెంటుకోతల వల్ల వ్యవసాయాన్ని సాగు చేసుకోలేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన సమస్య విద్యుత్ కనుక ప్రభుత్వం వ్యవసాయానికి 2018జనవరి 1నుంచి రైతులకు 24గంటలు కరెంటు ఉచితంగా అందిస్తున్నది. రాష్ట్రంలోని మొత్తం 24.16 లక్షల వ్యవసాయ పంపుసెట్లను 24 గంటలతోపాటు నిరంతరాయంగా నాణ్యమై, ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం కొత్తచరిత్రను లిఖించింది. తీవ్రమైన విద్యుత్ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న 16రాష్ట్రాల్లో సగానికి పైగా బిజెపి పాలిత రాష్ట్రాలే. తెలంగాణలో అప్పుడప్పుడు ట్రిప్పింగ్, ట్రాన్స్మిసన్‌తో చిన్నపాటి అంతరాయాలు మినహా పెద్దగా కరెంటు సమస్య లేదు.సరైన ప్రణాళిక,బొగ్గువనరులు సమర్థవంతమైన నిర్వహణ కారణంగా మాత్రమే తెలంగాణ తన గరిష్ట డిమాండ్‌నుఎలాంటి ఇబ్బంది లేకుండా చేరుకుంటుంది. ఆంధ్రప్రదేశ్‌తోసహా అనేక రాష్ట్రాలు డిమాండ్‌ను తీర్చడానికి గ్రిడ్ నుండి భారీగా విద్యుత్‌ను డ్రా చేస్తున్నాయి. థర్మల్ పవర్ ప్లాంట్లకు తగినంత బొగ్గు లభ్యత కోసం కేంద్రాన్ని అభ్యర్థించాయి. ఒక దేశం, ఒక రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తున్నదని చెప్పడానికి నిర్దేశించిన ప్రమాణాల్లో విద్యుత్ రంగం అత్యంత కీలకమైనది. అలాంటి రంగంలో దేశానికే స్ఫూర్తిగా నిలిచింది తెలంగాణ రాష్ట్రం. ●

# పోషకాహార లోపంతో సంక్రమిస్తున్న వ్యాధులు!



రామకిష్టయ్య సంగనభట్ల

ఆధునిక సమాజంలో ఎన్నో వ్యాధులు మానవుల మనుగడకు ప్రశ్నార్థకంగా మారాయి. బల వర్ధకమైన ఆహారం తీసుకోకపోవడం తో శరీరంలో శక్తి క్షీణించడమే కాకుండా, ఎముకల పటుత్వంకూడా కోల్పోయే పరిస్థితి వస్తుంది. దీని వల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నా యి. ముఖ్యంగా అస్టియో పోరోసిస్ (బోలు ఎముకలు) వ్యాధి సంక్రమిస్తుంది. ఆహారపు అలవాట్లు, చెడు వ్యసనాల కారణంగా శరీరంలోని ఎముకలు పెలుసుగా మారి పలువురు ప్రమాదానికి లోనవుతున్నారు. ఎక్కువగా వృద్ధు లకు వచ్చే ఈ వ్యాధి ప్రస్తుతం యువకుల్లోనూ కనిపిస్తున్నది. ప్రత్యేకించి మహిళల్లో ఈ వ్యాధిగ్రస్తులు ఎక్కువగా ఉండటం ఆందోళన కలిగిస్తున్నది. ఒక్కోసారి ఈ వ్యాధి మరణానికి కూడా దారి తీస్తుంది. ఈ నేపథ్యంలో అస్టియో పోరోసిస్ వ్యాధిపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు హెచ్చరిస్తు న్నారు. ఈ వ్యాధిపై అవగాహన కలిగించేలా ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతియేటా అక్టోబరు 20వ తేదీన ప్రపంచ అస్టియో పోరోసిస్ నివారణ దినోత్సవాన్ని నిర్వహించాలని తీర్మానించింది. గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఆధునిక పనిముట్లు అందుబాటులోకి రావడంతో శారీరక శ్రమ తగ్గింది. దీనికితోడు బలవర్ధకమైన ఆహా రం తీసుకునే పరిస్థితి లేదు. వ్యాధిపై అవగాహన లేకపోవడంతో వ్యాధిగ్రస్తుల సంఖ్య నానాటికీ పెరుగుతున్నది. ఈ వ్యాధిపై ముందస్తు జాగ్రత్తలు లేకపోవడంతో కొందరు మంచానికే పరిమి తం అవుతున్నారు. 80 శాతం మహిళలు, 20 శాతం పురుషుల్లో కనిపిస్తున్న ఈ బోలు వ్యాధి అందరినీ ఆందోళనకు గురిచేస్తోంది. గతంలో 50-60 యేళ్లల్లో కనిపించే బోలు వ్యాధి ఇప్పుడు 30 యేళ్ల వారిలోనూ ఉండటం గమనార్హం. వృద్ధుల్లో ప్రధాన సమస్యగా ఉన్న ఈ వ్యాధిపై అవగాహన లేకపోవడమే దీనికి ప్రధాన కారణం. చిన్నతనం నుంచి కాల్షియంతో కూడిన ఆహార పదార్థాలు తరచుగా తీసుకోవడంద్వారా ఈ వ్యాధి నుంచి ఉపశమనం పొందవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ వ్యాధి ప్రభావం ఎక్కువగా మహిళల్లో వస్తుంది. 45 యేళ్ల పైబడిన మహిళలు ఈ వ్యాధికి ఎక్కువగా గురవుతున్నారు.విటమిన్ డి లోపం, కాల్షియం తక్కువగా తీసుకోవడం, రుతుస్రావం తొందరగా ఆగిపోవడం, జన్యుపరమైన కారణాలు, రోగ నిర్ధారణ నియమాలు లేకపోవడం, ఎముకల ఆరోగ్యంపై అవగాహన లేకపోవడం వంటి కారణాల



వల్ల మహిళల్లో ఈ సమస్య ఎక్కువగా వస్తుంది. థైరాయిడ్ కారణంగా కూడా దీని ప్రభావం ఎముకల సాంద్రతపై కూడా పడుతోంది. సూర్యరశ్మి తగలకపోవడం, జంక్‌ఫుడ్ అధికంగా తీసుకోవడం, విటమిన్ 'డి' కొరత, స్టెరాయిడ్స్ వాడటం తదితర కారణాలతో ఇది వస్తుంది. సూర్యకాంతిలో గడిపే సమయం తక్కువగా ఉండడంతో మహిళలు ఈ సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం సాఫ్ట్‌వేర్ రంగంలో పనిచేస్తున్న వారికి సూర్యరశ్మి తగలకపోవడం, ఎసిలోనే ఎక్కువ సేపు గడపడం వల్ల కూడా అస్టియో పోరోసిస్ వస్తుంది. ఉదర సంబంధమైన వ్యాధులు ఉన్న వారిలో బోలు వ్యాధి ఎక్కువగా కనిపిస్తుంది. సరైన పోషకాహారం తీసుకోకపోవడం, హైపో థైరాయిడిజం, హైపర్ థైరాయిడిజం, చిన్న వయసులోనే గర్భసంచి ఆపరేషన్ చేయించుకోవడం, కేన్సర్ చికిత్సలో భాగంగా కిమోథెరపీ చేయించడం, బక్కపలుచగా ఉండటం, శారీరక శ్రమ లేకపోవడం,రొమటాయిడ్ ఆర్థరైటిస్ ఉన్నవారిలోనూ బోలు వ్యాధి కనిపిస్తుంది. బోలు వ్యాధి ఉంటే తుంటి ఎముక, వెన్నుపూస, మణికట్టులు చిన్న చిన్న దెబ్బలకే విరిగిపోతుంటాయి. గతుకుల రోడ్లలో వేగంగా వెళ్లడం, సడన్‌గా బ్రేక్ వేసినప్పుడు ఎముకలు విరిగిపోతుంటాయి. బోలు ఎముకల వల్ల తీవ్రంగా నీరసం వస్తుంది. విరిగిన వెన్నుపూస, ఎముకల వల్ల తీవ్ర నొప్పి, పెరుగుదల తగ్గడం,శరీరం వంగిపోవడం, నడవలేని పరిస్థితి, మనిషికదలిక మందగించడం తదితరాలు. ఎముకల పటిష్టతకు కాల్షియంఉండే ఆహార పదార్థాలతోపాటు మీగడ తీసిన పాలు, జున్ను తీసుకుంటే ఎంతో మేలు. ఉడకబెట్టిన బచ్చలికూర, బీన్స్, పచ్చి క్యాబేజీ, పచ్చికారెట్, ఉడకబెట్టిన క్యాలీఫ్లవర్ తీసుకోవాలి. ఉడకబెట్టిన బెండ, బఠానీలు, సోయాబీన్స్, ఉడకబెట్టిన పాలకూర,స్వీట్ పొటాటో తరచూతీసుకోవాలి.ఖర్జూరం,కమలాలు, బొప్పాయి, బ్లాక్ బెర్రీలు తరచూతీసుకోవాలి. బాదంపప్పు, ఎండబెట్టిన నువ్వులు, గుడ్లు,తీసుకుంటే ఎముకల పటిష్టత పెరుగుతుంది. ప్రధాన జీవనశైలిలో తప్పనిసరిగా మార్పులు చేసుకోవాలి. వ్యాధిపై అవగాహన పెంచుకుని జాగ్రత్తపడాలి.వ్యాధికి గురికాకుండా మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలి. యువతీయువకులు మద్యపానం, ధూమపానానికి దూరంగా ఉండాలి. తక్కువ కొవ్వు పదార్థాలు ఉండే ఆహారపదార్థాలు తీసుకోవాలి.వ్యాధిగ్రస్తులు దృఢమైన ఎముకల కోసం పగుళ్ల నివారణ కోసం కాల్షియం ఎక్కువగా ఉండే ఆహారపదార్థాలు తీసుకోవాలి. తృణధాన్యాలు కూడా ఎక్కువగా తీసుకోవాలి. ఎముకల సాంద్రత తగ్గిపోవడానికి నివారించే మందులు ప్రస్తుతం ఎన్నో అందుబాటులో ఉన్నాయి. ఈస్ట్రోజన్ హార్మోన్ చికిత్సలు కూడా ప్రస్తుతం అందుబాటులోకి వచ్చాయి. ఇంజక్షన్లతోపాటు మందులు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి. 45 సంవత్సరాలు పైబడినవారు తప్పనిసరిగా ఎముకల పరీక్ష చేయించుకోవాలి. చిన్నతనం నుంచే కాల్షియంతో కూడిన ఆహార పదార్థాలు తీసుకుంటే భవిష్యత్‌లో సమస్యలు రావు. ఆహార నియమాలు తప్పనిసరిగా పాటించాలి.వ్యాధిపై నిర్లక్ష్యంవద్దు. ●

# రేపు గగన్‌యాన్ టివి-డి1 ప్రయోగం

- మానవ సహిత ప్రయోగానికి ముందు క్రూ ఎస్కేప్ పరీక్ష
- ప్రధాని నరేంద్రమోడీ సైతం ఈ ప్రయోగంపై ఆసక్తి
- ఇస్రో ఛైర్మన్ ఆధ్వర్యంలో షార్‌లో రాకెట్ ప్రయోగ సన్నాహాలు



**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 19 ప్రభాతవార్త** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ గగన్‌యాన్ ప్రయోగానికి ముందు శనివారం ఉదయం జరపనున్న టెస్ట్ వెహికల్ డి1 ప్రయోగంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి ఈ చిన్న రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. ఇది కేవలం 16.9 కిలోమీటర్ల దూరం మాత్రమే ప్రయాణిస్తుంది. అయితే భవిష్యత్‌లో ఈ పరిశోధన ఇస్రో శాస్త్రవేత్తలకు ఎంతో అవసరమై ఉంది. గగన్‌యాన్ ప్రయోగంలో వ్యోమగాములను అంతరిక్షంలోకి చేర్చే ఘట్టంలో భాగంగా ఏదైనా అవాంతరం చోటుచేసుకుంటే క్షేమంగా వారు తప్పించుకోవడానికి ఈ క్రూ ఎస్కేప్ సిస్టంను ఉపయోగిస్తున్నారు. మనుషులు ప్రయాణించే క్రూ మాడ్యూల్ ఖాళీగా ఉంచి ఒక చిన్న రాకెట్ ద్వారా ఈ ప్రయోగం చేపడుతున్నారు. ఇది అంతరిక్షంలో తక్కువ దూరంలో చేరిన తర్వాత రాకెట్ నుంచి విచ్చుకొని పారాచూట్ల సహాయంతో సముద్రంలో ఒక చోట అత్యంత భద్రంగా దిగడం ఈ ప్రయోగం ప్రాధాన్యత. అనంతరం క్రూ మాడ్యూల్‌ను షిప్‌ల ద్వారా భూమికి తీసుకొస్తారు. ఇటువంటి ప్రయోగాలు గగన్‌యాన్‌కు ముందు ఇంకా అవసరమై ఉన్నాయి. ప్రధాని నరేంద్రమోడీ ఆసక్తి ప్రధానమంత్రి గగన్‌యాన్ ప్రయోగాన్ని ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారో క్రూమాడ్యూల్ ఎస్కేప్ సిస్టం ప్రయోగంపై కూడా అంతే ఆసక్తి కనబరుస్తున్నారు. చంద్రయాన్-3 ప్రయోగం ఇచ్చిన ఉత్సాహంతోనూ, ఆదిత్య ఎల్1 కూడా సూర్యుని వైపు లాగ్రాంజ్ పాయింట్‌కు దగ్గరవుతున్న సమయాన ప్రధానమంత్రి గగన్‌యాన్‌ను విజయవంతంగా ప్రయోగించడానికి శాస్త్రవేత్తలను ఉత్సాహ పరుస్తున్నారు. ఇందులో భాగంగా ఆయన ఇటీవల శాస్త్రవేత్తలు కేంద్ర ప్రముఖులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వాస్తవానికి 2025లో మాత్రమే అసలుసిసలైన గగన్‌యాన్ ప్రయోగం జరపనున్నారు. అప్పటికి మనుషులను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టి ఇస్రో మరో చరిత్రకు శ్రీకారంచుట్టనుంది.

అంతకుముందు జరిగే వివిధ పరిశోధనలు, పరీక్షలను సక్రమంగా జరపడానికి కేంద్రప్రభుత్వం ఇస్రోకు అన్ని విధాలా సహాయం చేస్తోంది. ఈ కారణంగా శనివారం శ్రీహరికోట నుంచి జరిగే క్రూ మాడ్యూల్ ఎస్కేప్ సిస్టం ప్రయోగం సైతం శాస్త్రవేత్తలు ఆశించిన మేరకు విజయవంతం కావాలని అందరూ ఆసక్తితో ఎదురు చూస్తున్నారు.

# ఇజ్రాయెల్ బాధలో ఉంది.. ఉగ్రవాదంపై పోరులో మేము ఆ దేశం వెంటే : రిషి సునాక్

**జెరూసలెం,అక్టోబర్ 19 :** ఇజ్రాయెల్- హమాస్ మధ్య పోరు సాగుతున్న సమయంలో ప్రపంచస్థాయి నేతలు ఇజ్రాయెల్‌లో పర్యటిస్తున్నారు.ఎమేము ఉన్నాంఅంటూ సంఘీభావం ప్రకటిస్తున్నారు. ఇజ్రాయెల్-హమాస్ మిలిటెంట్ల మధ్య భీకర యుద్ధం కొనసాగుతున్న వెళ బ్రిటన్ ప్రధానమంత్రి రిషి సునాక్ ఇజ్రాయిల్ పర్యటన చేపట్టారు. గురువారం ఇజ్రాయెల్ పర్యటనలో భాగంగా టెల్ అవీవ్‌లో దిగిన ఆయన.. ఆ దేశ ప్రధాని బెంజిమిన్ నేతన్యాహుతో భేటీ కానున్నారు. హమాస్‌తో పోరు జరుగుతున్న సమయంలో ఇజ్రాయెల్‌కు సునాక్ మద్దతు ప్రకటించారు.ఏనేను ఇజ్రాయెల్‌లో ఉన్నాను. ఈ దేశం బాధలో ఉంది. ఇప్పుడూ, ఎప్పుడూ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఈ దేశం పక్షాన నిలబడతాన్ణు అని ఆయన అన్నారు.సునాక్ పర్యటన ముందు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కూడా ఇజ్రాయెల్ వచ్చారు. హమాస్ వ్యతిరేకంగా ఇజ్రాయెల్ చేస్తోన్న పోరుకు అమెరికా మద్దతుగా నిలుస్తుందనే విషయాన్ని చెప్పడానికి ఇజ్రాయెల్ గడ్డపై అడుగుపెట్టినట్లు స్పష్టం చేశారు. బైడెన్ పర్యటన ముగించుకొని వెళ్లిపోయిన తర్వాత హమాస్ రాకెట్ల వర్షం కురిపించినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.



## గాజాకు అమెరికా 100 మిలియన్ డాలర్ల ఆర్థిక సాయం

ఇజ్రాయెల్ దాడులతో గాజా ప్రాంతం ధ్వంసమైంది. వైమానిక దాడులతో గాజాపై ఇజ్రాయెల్ విరుచుకుపడడంతో ఆ ప్రాంతమంతా విషాదఛాయలు అలుముకున్నాయి. అనేక భవనాలు, ఇళ్లు నేలమట్టమై పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఈ క్రమంలో వందలాది మంది ప్రాణాలు కోల్పోగా.. వేల సంఖ్యలో గాయపడ్డారు. లక్షలాదిమంది ఆశ్రయం కోల్పోయి నిరాశ్రయులయ్యారు. తినడానికి తిండి లేక, తాగడానికి మంచినీరు లేక, ఉండడానికి నివాసం లేక వారంతా రోడ్డునపడ్డారు. ప్రాణాలను అరచేతిలో పట్టుకుని బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారు. ఏ క్షణంలో ఎటువైపు నుంచి ఎలాంటి ప్రమాదం ముంచుకొస్తుందోననే భయంతోనే సగం చచ్చిపోతున్నారు. కనీసం తమ ఆకలి, దాహం తీర్చే వారికోసం ఎదురుచూస్తున్నార. ఈ క్రమంలోనే గాజా వాసులకు చేదోడువాదోడుగా నిలవడానికి అగ్రరాజ్యం అమెరికా ముందుకొచ్చింది. గాజకు 100 మిలియన్ డాలర్ల మానవతా సాయం చేయనున్నట్లు అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ప్రకటించారు. ప్రస్తుతం ఇజ్రాయెల్ పర్యటనలోనే ఉన్న బైడెన్ గాజా ప్రజలకు ఆహారం, నీరు, మందులు, ఆశ్రయం అవసరమని పేర్కొన్నారు. గాజా పౌరుల ప్రాణాలను రక్షించేందుకు మానవతా సహాయాన్ని అందించడానికి అంగీకరించాలని ఇజ్రాయెల్ మంత్రివర్గాన్ని కోరినట్లు కూడా ఆయన చెప్పారు. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ఎక్స్ (ట్విట్టర్)లో ఓ ట్వీట్ ద్వారా వెల్లడించారు. గాజా, వెస్ట్‌బ్యాంకుకు 100 మిలియన్ డాలర్ల సహాయాన్ని అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సాయం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఓ మిలియన్‌పైగా ఉన్న పాలస్తీనియన్లకు ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సాయం బాధితుల వద్దకు చేరుకోవడానికి తమ వద్ద అవసరమైన యంత్రాంగాలు కూడా ఉన్నాయని ఆయన అన్నారు. వాస్తవానికి గాజాలోకి ప్రవేశించాలంటే గాజా-ఈజిప్ట్ సరిహద్దులో ఉన్న రఫా సరిహద్దు క్రాసింగ్ గుండా వెళ్లాల్సి ఉంటుంది. అయితే పలు కారణాలతో ఈ సరిహద్దును ఈజిప్ట్ మూసేసింది. దీంతో ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దెల ఫతా అల్ సిసితో బైడెన్ చర్చలు జరిపారు. చర్చల ఫలించి రఫా బార్డర్ క్రాసింగ్‌ను తెరిచేందుకు ఈజిప్ట్ అంగీకరించింది. దీంతో గాజాకు సాయం చేయడానికి మార్గం సుగమమైంది. ఈ మేరకు వైట్‌హౌస్ నుంచి కూడా అధికారిక ప్రకటన విడుదలైంది. అలాగే హమాస్‌తో వివాదంలో ఇజ్రాయెల్‌కు మద్దతు ఇవ్వడంపై కూడా అమెరికా వైఖరిని బైడెన్ పునరుద్ఘాటించారు. ' ఇజ్రాయెల్‌పై దాడి చేయాలని ఆలోచిస్తున్న ఏ రాష్ట్రానికైనా లేదా మరే ఇతర శత్రువులకైనా నా సందేశం వారం క్రితం మాదిరిగానే ఉంది - వద్దు. చేయవద్దు. వద్దు' అని అన్నారు. అలాగే ఇజ్రాయెల్‌పై హమాస్ దాడిని యుఎస్‌లోని 9బై11 ట్విన్ టవర్ దాడులతో బైడెన్ పోల్చారు. ఈ దాడిని ఇజ్రాయెల్ 9బై11గా వర్ణించడాన్ని తాను చూశానని పేర్కొన్నారు.

## ఇజ్రాయెల్ బలైంది వాస్తవమే.. కానీ: బైడెన్ ఆసక్తికర వ్యాఖ్యలు



హమాస్‌పై పోరు సాగిస్తున్న ఇజ్రాయెల్‌కు తమ పూర్తి మద్దతు ప్రకటించేందుకు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ టెల్ అవీవ్‌లో పర్యటించిన విషయం విదితమే. దీనిలో భాగంగా ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో ఆయన భేటీ అయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఇజ్రాయెల్ దారుణంగా బలైందని (హమాస్ మిలిటెంట్ల దాడులను ఉద్దేశిస్తూ) అన్నారు. అయితే గాజా వాసుల బాధను పోగొట్టే మార్గాలను కూడా ఇజ్రాయెల్ అన్వేషించాలని సూచించారు. ఇజ్రాయెల్ పర్యటన ముగించి బైడెన్ వాషింగ్టన్‌కు తిరుగుపయనమయ్యారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ,' ప్రస్తుత పరిస్థితుల్లో ఇజ్రాయెల్ బాధిత దేశం అనేది వాస్తవం. కానీ మరో విషయం ఏంటంటే, గాజా నుంచి ఎటూ వెళ్లలేని అమాయక పౌరుల బాధను తీర్చే అవకాశం గనుక వారికి ఉంటే ఆ దిశగా చర్యలు చేపట్టాలి. ఒకవేళ అలా చేయలేకపోతే, జరిగేదానికి వారిని బాధ్యుల్ని చేస్తారు. అది బహుశా అన్యాయమే అవుతుంది. ఇక్కడ నేను చెప్పేది ఒక్కటే. ఒకరి బాధను తగినగంచే అవకాశముంటే తగ్గించాలి. లేదంటే ప్రపంచం దృష్టిలో మనం విశ్వసనీయతను కోల్పోతాం. దీని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకుంటారని భావిస్తున్నా' అని అన్నారు. మరోవైపు ఇజ్రాయెల్-హమాస్ యుద్ధ సెగ అమెరికా కేపిటల్ భవనాన్ని తాకింది. హమాస్‌పై ఇజ్రాయెల్ దాడులను నిరసిస్తూ కొందరు ఆందోళనకారులు కేపిటల్ భవనాన్ని ముట్టడించారు. ఈ ఉద్రిక్తతలను ఆపేలా అమెరికా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అప్రమత్తమైన భద్రతా బలగాలు ఆందోళనకారులను అడ్డుకున్నాయి. దాదాపు 300 మంది నిరసనకారులను అదుపులోకి తీసుకున్నట్లు అమెరికా మీడియా కథనాలు వెల్లడించాయి.

## బిజెపితో పొత్తు వివాదం: రాష్ట్ర కమిటీని రద్దు చేసిన దేవెగౌడ



**బెంగళూరు, అక్టోబరు 19:** బీజేపీతో జేడీ(ఎస్)పొత్తుకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన పార్టీ కర్ణాటక శాఖ అధ్యక్షుడు సీఎం ఇబ్రహీంపై పార్టీ అధినేత హెచ్‌డీ దేవగౌడ గురువారం చర్యలు చేపట్టారు. ఆయనను పార్టీ నుంచి తొలగించారు. అలాగే జేడీఎస్‌న రాష్ట్ర కార్యవర్గాన్ని రద్దు చేశారు. తన కుమారుడు, మాజీ మంత్రి హెచ్‌డీ కుమారస్వామిని పార్టీ రాష్ట్ర శాఖ తాత్కాలిక అధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా దేవగౌడ మీడియాతో మాట్లాడారు పార్టీ రాజానయంగం ప్రకారం ఇబ్రహీంను తొలగించినట్లు తెలిపారు. కొత్త అధ్యక్షుడిగా హెచ్‌డీ కుమారస్వామిని నియమించినట్లు చెప్పారు.

## పిఎంవో నకిలీ 'అధికారి' కేసు.. రంగంలోకి సిబిఐ


**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** ప్రధానమంత్రి కార్యాలయంలో తానో ఉన్నతాధికారినని పేర్కొంటూ సెటిల్‌మెంట్ వ్యవహారానికి దిగిన మోసగాడు మయాంక్ తివారీ కేసులో సిబిఐ దర్యాప్తు మొదలుపెట్టింది. ఈ వ్యవహారంపై ఇప్పటికే కేసు నమోదు చేసిన కేంద్ర దర్యాప్తు సంస్థ తాజాగా తివారీకి సంబంధించిన వివిధ ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టింది. ఈ సోదాల్లో కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. అయితే ఈ కేసులో తివారీని ఇంకా అరెస్టు చేయలేదని తెలిపారు.' డాక్టర్ అగర్వాల్ అనే కంటి ఆసుపత్రితో ఇందౌర్‌కు చెందిన ఓ ఆసుపత్రి గతంలో ఒప్పందం చేసుకుంది. అయితే ఒప్పందం నిబంధనలను ఇందౌర్ ఆసుపత్రి ఉల్లంఘించడంతో డాక్టర్ అగర్వాల్ ఆ అగ్రిమెంట్‌ను రదునద చేసుకున్నారు. ఇది కాస్తా ఇరు వర్గాల మధ్య విభేదాలకు దారితీసింది. విషయం హైకోర్టు వరకు వెళ్లడంతో డాక్టర్ అగర్వాల్ ఆసుపత్రికి రూ.16.43కోట్లు చెల్లించాలని ఇందౌర్ ఆసుపత్రిని కోర్టు ఆదేశించింది. ఈ వివాదం సమయంలో మయాంక్ తివారీ నుంచి అగర్వాల్ ఆసుపత్రి ప్రమోటర్ అయిన డాక్టర్ అగర్వాల్‌కు వరుస మొబైల్ సందేశాలు వచ్చాయి. ఆ సొమ్మును ఇక మర్చిపోయి పరిష్కారం కుదుర్చుకోవాలంటూ అందులో తివారీ బెదిరించాడు.

## డికె శివకుమార్‌కు హైకోర్టులో ఎదురుదెబ్బ



**బెంగళూరు, అక్టోబరు 19:** కర్ణాటక పిసిసి చీఫ్, ఆ రాష్ట్ర డిప్యూటీ సిఎం డికె శివకుమార్‌కు కర్ణాటక హైకోర్టులో చుక్కెదురైంది. తనపై నమోదు అయిన అక్రమ ఆస్తుల కేసు కొట్టేయాలని ఆయన వేసిన పిటిషన్‌ను హైకోర్టు గురువారం కొట్టేసింది. అంతేకాకుండా సిబిఐ విచారణ నిలుపుదల పేరిట గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల్ని ఎత్తేస్తూ మూడు నెలల్లో దర్యాప్తు పూర్తి చేసి పూర్తి నివేదిక సమర్పించాలని కోర్టు దర్యాప్తు సంస్థను ఆదేశించింది. ఆదాయానికి మించిన ఆస్తుల్ని కలిగి ఉన్నారంటూ డికె శివకుమార్‌పై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ కేసు నమోదుచేసింది.

## చైనాలో పుతిన్ ప్రసంగం.. సభనుంచి వెళ్లిపోయిన ఐరోపా నేతలు



**బీజింగ్, అక్టోబరు 19:** బీజింగ్‌లో జరిగిన సభలో పుతిన్ మాట్లాడుతుండగా .. కొందరు ఐరోపా నేతలు అక్కడి నుంచి లేచి వెళ్లిపోయారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు వైరల్ అయ్యాయి. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు చైనా పర్యటనలో చేదు అనునభవం ఎదురైంది. బీజింగ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతుండగా ఐరాపాకు చెందిన నేతలు,ప్రతినిధులు సభ నుంచి వెళ్లిపోయారు. ఈ మేరకు పలు అంతర్జాతీయ మీడియాకు కథనాలు వెల్లడింమచాయి. బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ మూడో శిఖరాగ్ర సదస్సుకు హాజరయ్యేందుకు పుతిన్ ఇటీవ చైనాలో పర్యటించిన విషం తెలిసిందే. బీజింగ్‌లోని గ్రేట్ హాల్ ఆఫ్ పీపుల్ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. దీనికి పుతిన్‌తో సహా పలు దేశాల నేతలు 1000 మందికి పైగా ప్రతినిధులు హాజరయ్యారు. ఈ వేదికపై తొలుత చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మాట్లాడారు. అనంతరం పుతిన్ ప్రసంగించారు ఆ సమయంలో ఫ్రాన్స్ మాజీ ప్రధాని జీన్ పెర్రీ రఫరీన్ సహా కొందరు ఐరోపా నేతలు, ప్రతినిధులు సభాప్రాంగణం నుంచి వెళ్లిపోయారు.

## అయోధ్య ఆలయంలో పూజారి దారుణ హత్య - గొంతుకోసి చంపిన దుండగులు

**లక్నో, అక్టోబర్ 19 :** అయోధ్యలో అత్యంత దారుణ ఘటన చోటుచేసుకుంది. రామ జన్మభూమిలో ఉన్న ప్రఖ్యాత గర్హి ఆయల పూజారిని గుర్తు తెలియని దుండగులు కోసి హత్య చేశారు. సీనియర్ పోలీసు సూపరింటెండ్ రాజ్ కరణ్ నయ్యర్ తెలిపిన వివరాల ప్రకారం.. హనుమాన్ గర్హి ఆలయంలో పూజారి రామ్ సహారే దాస్(44) పూజలు నిర్వహిస్తుంటారు. ఈన ఇద్దరు శిష్యులతో కలిసి ఆలయానికి పక్కనే ఉన్న గదిలోఆయన ఉంటున్నారు. రామ జన్మభూమి ప్రాంగణంలోని హై సెక్యూరిటీ జోన్‌లో ఉన్న ఓ గదిలో రామ్ సహారే విగత జీవిగా కనిపించారు. విషయం తెలుసుకున్న పోలీసుల అక్కడికి చేరుకుని ప్రాథమిక విచారణ చేపట్టారు. ఆయనను గొంతు కోసి హత్య చేసినట్లు గుర్తించారు.



## హమాస్ కంటే కాషాయ పార్టీ తక్కువేంకాదు: సంజయ్ రౌత్

**ముంబయి, అక్టోబరు 19:** శివసేవ యూబీటీ నేత, రాజ్యసభ ఎంపీ సంజయ్ రౌత్ వివాదాస్పద వ్యాఖలు చేశారు. కాషాయ పార్టీ ఉగ్ర సంస్థ హమాస్‌తో పోల్చడం దుమారం రేపింది. శివసేన యూబీటీ నేత, రాజ్యసభ ఎంపీ సంజయ్ రౌత్ వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. కాషాయ పార్టీని ఆయన ఉగ్రసంస్థ హమాస్‌తో పోల్చడం దుమారం రేపింది. ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్ ఇజ్రాయెల్-హమాస్ వివాదం గురించి చేసిన వ్యాఖ్యలపై అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ స్పందనకు కౌంటర్ ఇస్తూ రౌత్ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. అసోం సీఎం హిమంత శర్మ ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ హమాస్ కంటే తక్కువేం కాదని, కాషాయ పార్టీ కేంద్ర దర్యాప్తు సంస్థలను ప్రయోగించి విపక్షాన్ని నిర్వీర్యం చేస్తోందని సంజయ రౌత్ మండిపడ్డారు. శర్మ ముందుగా చరిత్రను చదివి అర్థం చేసుకోవాలని హితవు పలికారు. అసోం సీఎం బీజేపీకి చెందిన నేతని, ఆయన ముందుగా పాలస్తీనా-ఇజ్రాయెల్‌పై మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయ్ వైఖరి గురించి తెలుసుకోవాలని అన్నారు. కాగా, అంతకు ముందు శరద్ పవార్ ఆయన కూతురు సుప్రియా సులేపై హిమంత శర్మ తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. శరద్ పవార్ తన కూతురు సుప్రియా సులేను హమాస్ తరఫున పోరాడేందుకు గాజా పంపుతారని తాను అనుకుంటున్నానని అన్నారు. ఈ వ్యాఖ్యలు చేసేముందు శరద్ పవార్ ప్రసంగాన్ని బీజేపీ శ్రద్ధగా వినాలని శర్మ వ్యాఖ్యలపై స్పందిస్తూ సుప్రియ సులే పేర్కొన్నారు. హిమంత శర్మ, తాము ఒక డీఎన్ఏ కలిగి ఉన్నామని, ఇద్దరూ కాంగ్రెస్‌లో పనిచేశామని ఆమె గుర్తు చేశారు. బీజేపీ మహిళలను ఎలా అవమానిస్తుందో తెలిసినా, హిమంత శర్మపై తనకు ఆశలుండేవని, కానీ కాషాయ పార్టీలో చేరగానే ఆయన పూర్తిగా మారిపోవడం ఆశ్చర్యం కలిగించదని అన్నారు.

# సిఎం పదవిని విడిచిపెట్టాలనుకున్నా, అదే నన్ను వదిలిపెట్టడంలేదు

## రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాట్ సంచలన వ్యాఖ్యలు

**జైపూర్, అక్టోబరు 19:** వచ్చే నెలలో జరగబోయే అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు దేశంలో రాజకీయ వేడిని పెంచాయి. ప్రధాన పార్టీలన్నీ, అభ్యర్థుల ఎంపిక, ప్రచారాల్లో మునిగిపోయాయి. మిజోరాం, తెలంగాణలో ప్రాంతీయ పార్టీల ప్రభావం ఎక్కువ ఉన్నప్పటికీ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో ప్రధానంగా బిజెపి, కాంగ్రెస్ మధ్యే ద్విముఖ పోరు నెలకొని ఉంది. ఈ మూడింటిలో రెండు రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్ అధికారంలో ఉంది. 200 స్థానాలున్న రాజస్థాన్ అసెంబ్లీకి నవంబర్ 25న ఒకే విడతలో ఎన్నికలు జరగనున్నాయి. డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తాజాగా రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన ప్రధాన ప్రత్యర్థి, కాంగ్రెస్ సీనియర్ నేత సచిన్ పైలట్‌ని పరోక్షంగా టార్గెట్ చేస్తూ విమర్శలు గుప్పించారు. దేవుడి దయతో తనను నాలుగోసారి ముఖ్యమంత్రిగా చూడాలని కోరుకుంటున్నట్లు ఒక మహిళ తనతో చెప్పారని, తాను ఈ సిఎం పదవిని వదిలిపెట్టాలని అనుకుంటున్నప్పటికీ అది తనను విడిచిపెట్టడం లేదని ఆమెతో చెప్పినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా తనను విడిచిపెట్టదు అని కూడా చెప్పారు. తనలో ఏదో ఉందని, అందుకే పార్టీ హైకమాండ్ తనను రాష్ట్రానికి నాయకత్వం వహించడానికి మూడుసార్లు ఎంపిక చేసిందని అన్నారు. అయితే హైకమాండ్ తీసుకునే ఏ నిర్ణమైనా అందరికీ ఆమోదయోగ్యంగా ఉంటుందని ఆయన అన్నారు. సోనియాగాంధీ జాతీయ అధ్యక్షురాలు అయ్యాక ఆమె తీసుకున్న తొలి నిర్ణయం తననుసిఎం చేయడమేనని చెప్పారు. అదేవిధంగా కాంగ్రెస్ తన అభ్యర్థుల జాబితాను విడుదల చేయడంలో ఎందుకు జాప్యం చేసిందన్న ప్రశ్నకు గెహ్లాట్ స్పందిస్తూ ప్రతిపక్ష బిజెపి మాత్రమే ఆ విషయంపై చింతిస్తోందని కౌంటర్ వేశారు. తాము పోట్లాడటం లేదని బిజెపి ఆందోళన చెందుతోందని చురకలంటించారు. అందరి అభిప్రాయాలను పరిశీలించి, నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. తాను సచిన్ పైలట్ మద్దతుదారులతో కూడా మాట్లాడుతున్నానని, వారికి అనుకూలంగా నిర్ణయం తీసుకుంటున్నానన్నారు. నిర్ణయాలు సజావుగా జరుగుతున్నాయని, అందుకే బిజెపికి టెన్షన్ మొదలైందన్నారు. ఒకవేళ మంచి ప్రత్యామ్నాయాలు దొరికితే కాంగ్రెస్ పార్టీ తప్పకుండా అభ్యర్థుల్ని మారుస్తుందని గెహ్లాట్ స్పష్టం చేశారు. తమ పార్టీలో ఎలాంటి చీలికలు లేవని, తాను క్షమించు, మరచిపో మంత్రాన్ని అనుసరిస్తున్నానని చెప్పారు. ఇంతకుముందు రాజస్థాన్‌లో కాంగ్రెస్ తిరిగి అధికంరలోకి వస్తుందని పైలట్ చెప్పడంతో అతని క్యాంప్‌లోని సభ్యులకు టికెట్లు లభిస్తాయన్న వార్తలు వస్తున్నాయన్నారు. కాగా గతంలో గెహ్లాట్, ఆయన మాజీ డిప్యూటీపైలట్



నేతృత్వంలోని క్యాంపుల మధ్య విభేదాలు తలెత్తిన విషయం తెలిసిందే. పైలట్ తన క్యాంప్‌తో తిరుగుబాటు చేసినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కుప్పకూలిపోయే పరిస్థితి వచ్చిందని, హైకమాండ్ ప్రభుత్వాన్ని కాపాడిందని, అవకాశం దొరికినప్పుడల్లా పైలట్‌పై గెహ్లాట్ విరుచుకుపడుతుంటారు. ఇప్పుడు మరోసారి అతనిపై మండిపడుతూ విమర్శలు గుప్పించారు. మరోవైపు కాంగ్రెస్ రాజస్థాన్ మినహా నాలుగు రాష్ట్రాలకు కనీసం తమ తొలి అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది.

ఒక్క రాజస్థాన్‌ను మాత్రం హోల్డ్‌లో పెట్టింది. అధికార పార్టీ కాంగ్రెస్ తన అభ్యర్థుల జాబితాను విడుదల చేయకపోవడం పెద్ద విషయమనే చెప్పాలి. సిఎం గెహ్లాట్, రెబల్ ఎమ్మెల్యే సచిన్ పైలట్ మధ్య ఉన్న ఘర్షణ కారణంగా అభ్యర్థుల జాబితాను బహిర్గతం చేయడంలో జాప్యం జరుగుతోందని భావిస్తున్నారు.

# తమిళనాడు మంత్రి సెంథిల్ బాలాజీ

## బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించిన హైకోర్టు



**చెన్నై, అక్టోబరు 19:** తమిళనాడు మంత్రి సెంథిల్ బాలాజీకి మద్రాస్ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆయన వేసిన బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు తిరస్క రించింది. మనీ లాండరింగ్ కేసులో అరెస్టయిన సెంథిల్ బాలాజీ తనకు బెయిల్ ఇవ్వాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు. ఈ రోజు వాదనలు విన్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జయచంద్రన్ బెయిల్ పిటిషన్‌ను తోసిపుచ్చారు. ఇప్పటికే పిటిషనర్ సోదరుడు పరారీలో ఉండటం, బెయిల్ ఇస్తే బాలాజీ సాక్షులను ప్రభావితం చేసే అవకాశాలు కూడా ఉండటంతో చివరకు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. గతంలో అన్నాడింఎకె హయాంలో రవాణా శాఖ మంత్రిగా ఉన్న సెంథిల్ బాలాజీ ఆ సమయంలో ఉద్యోగాల విషయంలో నగదు కుంభకోణానికి పాల్పడ్డారని ఆయనపై ఆరోపణలున్నాయి. దీంతో ఉద్యోగాల విషయంలో నగదు కుంభకోణంతో ముడిపడి ఉన్న మనీలాండరింగ్ కేసుకు సంబంధించి జూన్ 14న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ బాలాజీని అరెస్టు చేసింది. అరెస్ట్ చేసిన వెంటనే ఆయనకు ఛాతి నొప్పి రావడంతో ఆసుపత్రికి తరలించారు.

కావేరి ఆసుపత్రిలో బాలాజీకి బైపాస్ సర్జరీ కూడా జరిగింది. అనంతరం జులై 17న పురుల్ సెంట్రల్ జైలులోని జైలు ఆసుపత్రికి తరలించారు. అయితే తాను 100 రోజులకు పైగా జైలులో ఉన్నానని, విచారణకు కూడా సహకరించానని బెయిల్ దరఖాస్తులో బాలాజీ పేర్కొన్నారు. ఇప్పటివరకు పిటిషనర్ కానీ, అతని కుటుంబసభ్యులు కానీ సాక్షులను ప్రభావితం చేయడానికి ప్రయత్నించినట్లు ఫిర్యాదు కూడా రాలేదని సెంథిల్ బాలాజీ తరఫు న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు. కానీ పిటిషనర్ సోదరుడు పరారీలో ఉండడం, దీంతో సాక్షులను ప్రభావితం చేసే అవకాశాలు ఉంటాయని నమ్మిక కోర్టును ఆయనకు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది.

## న్యూస్‌క్లిక్ కేసులో ఢిల్లీ పోలీసులకు 'సుప్రీం' నోటీసులు




**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** ఢిల్లీ పోలీసులకు గురువారం సర్వోన్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. ఉపా కేసులో అరెస్టయిన న్యూస్‌క్లిక్ వ్యవస్థాపకుడు ప్రబీర్ పుర్కాయస్థ, హెచ్‌ఆర్‌హెడ్ అమిత్ చక్రవర్తి దాఖలు చేసిన పిటిషన్ విచారణ జరిపింది. ఈ సందర్భంగా పోలీసులకు నోటీసులు జారీ చేస్తూ విచారణను ఈ నెల 30వ తేదీకి వాయిదా వేసింది. పురకాయస్థ, అమిత్ చక్రవర్తి తరఫు సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, దేవదత్ కామత్ సుప్రీంకోర్టుల పిటిషన్ దాఖలు చేశారు. ఇద్దరు జైలులో ఉన్నారని, సత్వరమే పిటిషన్‌పై విచారణ జరపాలని సుప్రీంకోర్టును కోరారు. పిటిషన్ జస్టిస్ బిఆర్‌గవాయ్, జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా ధర్మాసనం విచారణ జరిపింది. ఈ నెల 30 లోగా సమాధానం ఇవ్వాలని సుప్రీంకోర్టు పోలీసులకు జారీ చేసిన నోటీసుల్లో ఆదేశించింది. కోర్టు ఇంతకుముందు కేసును 16న విచారించేందుకు అంగీకరించింది. ఢిల్లీ స్పెషల్ బ్రాంచ్ నమోదు చేసిన ఉపాకేసులో అరెస్ట్, రిమాండ్ సవాల్ చేస్తూ ఇద్దరు దాఖలు చేసిన పిటిషన్లను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది. దీంతో ఇద్దరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. న్యూస్‌క్లిక్ ఓ డిజిటల్ మీడియా ప్లాట్‌ఫారమ్. విదేశీ నిధుల వ్యవహారంలో కేసు నమోదైన విషయం తెలిసిందే.

## యుపిలో బిజెపి మహిళా కార్యకర్తల బాహాబాహీ

**లక్నో, అక్టోబరు 19:** ఉత్తరప్రదేశ్‌లో అధికార బిజెపి ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమం రసాభాసగా మారింది. ఈ కార్యక్రమానికి హాజరైన మహిళా కార్యకర్తలు కొట్టుకున్నారు. దీనికి సంబంధించిన ఓ విడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయితే సదరు మహిళా కార్యకర్తలు ఎందుకు కొట్టుకున్నారు. గొడవకు కారణమేంటనే వివరాలు తెలియరాలేదు. నడివీధిలో మహిళలు జుట్టుపట్టుకుని మరీ కొట్టుకోవడం స్థానికంగా కలకలం సృష్టించింది. రాష్ట్రంలోని జాలౌన్ జిల్లాలో బిజెపి నారీశక్తి వందన్ సమ్మేళన్ కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి పార్టీకి చెందిన మహిళా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఇందులో ఏం జరిగిందో తెలియదు కానీ ఇద్దరు మహిళల మధ్య గొడవ మొదలైంది. కోపం పట్టలేక ఓ మహిళ మరో మహిళ జుట్టు పట్టుకుని కిందపడేసి కొట్టడం మొదలుపెట్టింది. దీంతో మిగతా మహిళలు బాధితురాలికి సహాయంగా వచ్చారు. దాడి చేస్తున్న మొదటి మహిళగా పిడి గుద్దులు కురిపించారు. నలుగురు మహిళలు చుట్టూ మూగి కొట్టారు. ఓ యువకుడు కూడా మహిళపై దాడి చేయడం వీడియోలో కనిపిస్తోంది. ఇదంతా అక్కడే ఉన్న ఓ యువకుడు తన సెల్‌ఫోన్ కెమెరాలో రికార్డు చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. దీంతో విడియో కాస్తా వైరగా మారింది. ఈ ఘటనపై పోలీస్ ఉన్నతాధికారులు స్పందిస్తూ, ఘటనపై విచారణ జరిపించి, చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## సైబర్ నేరగాళ్లే లక్ష్యంగా 76 చోట్ల సిబిఐ సోదాలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** ఆర్థిక నేరాలకు పాల్పడుతున్న వారే లక్ష్యంగా కేంద్ర దర్యాప్తు సంస్థ ఆపరేషన్ చక్ర 2 కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా 76 చోట్ల సోదాలు నిర్వహించింది. ఆర్థిక మోసాలకు సంబంధించి అయిదు వేర్వేరు కేసులు నమోదు చేసిన సిబిఐ ఈ దాడులకు ఉపక్రమించింది. క్రిప్టోకరెన్సీ మోసానికి పాల్పడుతూ దాదాపు రూ.100 కోట్లను దండుకున్న రాకెట్‌కు సంబంధించి సిబిఐ ఇటీవల ఓ కేసు నమోదు చేసింది. ఫైనాన్షియల్ ఇంటలిజెన్స్ యూనిట్ అందించిన సమాచారంతో ఈ కేసు నమోదైంది. కాల్ సెంటర్లను ఏర్పాటు చేసుకుని సాంకేతిక సహాయసిబ్బందిగా వ్యవహరిస్తూ విదేశీయులే లక్ష్యంగా కొందరు మోసాలకు పాల్పడుతున్నారంటూ అమెజాన్, మైక్రోసాఫ్ట్ కంపెనీలు ఫిర్యాదు చేయడంతో సిబిఐ రెండు కేసులు నమోదు చేసింది.



ఎఫ్‌ఐయు, ఎఫ్‌బిఐ, ఇంటర్‌పోల్‌తోపాటు ఇతర అంతర్జాతీయ విభాగాల నుంచి అందిన సమాచారం మేరకు ఆపరేషన్ చక్ర 2 చేపట్టినట్లు సిబిఐ వర్గాలు వెల్లడించాయి. ఇందులో భాగంగా ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, హర్యానా, కేరళ, తమిళనాడు, పంజాబ్, ఢిల్లీ, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో దాడులు జరిపినట్లు పేర్కొన్నాయి. తాజా సోదాల్లో తొమ్మిది కాల్ సెంటర్లలో సోదాలు జరిపినట్లు తెలిపింది. ఆపరేషన్ కొనసాగుతున్నందున మరో రెండు కేసులకు సంబంధించిన సమాచారాన్ని మాత్రం తెలియజేయలేదు. ఇదిలా ఉంటే సైబర్‌నేరస్థులే లక్ష్యంగా గతేడాది ఆపరేషన్ చక్ర పేరిట సిబిఐ దేశవ్యాప్తంగా 115 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించింది. ఆ సమయంలో కేవలం రాజస్థాన్‌లోని రూ.కోటిన్నర నగదు, అరకేజీ బంగారం స్వాధీనం చేసుకుంది.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# నర్సాపురం నియోజకవర్గంలో ... 27న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బస్సు యాత్ర... చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు.



నరసాపురం ప్రభాతవార్త :నర్సాపురం నియోజకవర్గం లో ఈనెల 27వ తేదీన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బస్సు యాత్ర జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు.నరసాపురం చీఫ్ విప్ వారి క్యాంపు కార్యాలయంలో వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమంపై నరసాపురం మండలం గ్రామ పార్టీ అధ్యక్షులు,సర్పంచ్ లు,ఎంపీటీసీలు, మండల కమిటీ సభ్యులు,సచివాలయకన్వీనర్లు, గృహసారదులు,వాలంటీర్లు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు.నర్సాపురం నియోజకవర్గంలో నవంబర్ 1 నుండి నవంబర్ 30 వరకు వై ఎ పి నీడ్స్ జగన్ కార్యక్రమం జరుగుతుందని ఈ సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలందరికీ సీఎం జగన్మోహనరెడ్డి ఇస్తున్న సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాలంటే ఏపి కి జగన్ కావాలని అన్నారు.అభివృద్ధి కార్యక్రమాలు పూర్తవ్వాలంటే,విద్యార్థుల బంగారు భవిష్యత్ కు,పేద,బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి,ఆరోగ్యశ్రీ పూర్తి స్థాయిలో అమలుకు,పేదలకు మంచి వైద్యం అందాలంటే రాష్ట్రానికి జగన్ కావాలని అన్నారు.రైతులు సంతోషంగా ఉండాలంటే,ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలంటే సీఎం గా మళ్ళీ జగనే కావాలని అన్నారు.నరసాపురం నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు పూర్తవ్వాలంటే జగన్ సీఎం గా మళ్ళీ కావాలని,ఎస్సీ,ఎస్టీ, బీసి,మైనార్టీ ,పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అందాలంటే,నరసాపురం నియోజకవర్గం మరింత అభివృద్ధి కావాలంటే మళ్ళీ సీఎం జగన్ కావాలని ఆయన నాయకత్వంలో మరిన్ని అభివృద్ధి కార్ర్యమాలు మనం చేయాలని చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. వై ఎ పి నీడ్స్ జగన్ కార్యక్రమం ద్వారా మన ప్రభుత్వం చేసే అన్ని కార్యక్రమాలు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని, ప్రతి కుటుంబానికి జరిగిన లబ్ధిని తెలియజేయాలని, సచివాలయాల వద్ద సంక్షేమ కార్యక్రమాలను తెలియజేసే ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా అన్నారు. అదేవిధంగా మండల స్థాయి నాయకులు గ్రామ వాలంటీర్లు సచివాలయం కన్వీనర్లు గృహ సారధులు ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని అన్నారు. అదే రోజు రాత్రి ఆ గ్రామంలో బస చేయాలని, గతంలో నరసాపురం నియోజకవర్గంలో జరిగిన గడపగడపకు కార్యక్రమం మాదిరిగానే ప్రజలకు మరింత చేరువ అవ్వాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ చైర్మన్ పెండ్ర వీరన్న, మార్కెట్ యార్డ్ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జడ్పిటిసి బొక్క రాధాకృష్ణ,పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పోలిశెట్టి గోపీనాథ్, మండల పార్టీ అధ్యక్షులు దొంగ మురళీకృష్ణ, జే సి ఎస్ కన్వీనర్ తిరుమని రామకృష్ణంరాజు, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్, అండ్రాజు చల్లారావు, తిరుమణి నాగరాజు, యువజన విభాగం అధ్యక్షులు చినిమిల్లి చందు, కడలి రాంబాబు, మైలాబత్తుల శ్రీను, ఒడుగు జనార్ధనరావు, సచివాలయం కన్వీనర్లు గృహ సారధులు వాలంటీర్లు పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## నాభూమి-నాదేశం- అమృత కలిశయాత్ర కార్యక్రమం భావితరాల వారికి ఆదర్శం కావాలి : యూత్ అధికారి కిషోర్ పిలుపు



**ప్రభాతవార్త–ఏలూరు :** మన స్వాతంత్ర్య సమరయోధుల జీవితాల గురించి ఈనేల కోసం తమ ప్రాణాలు త్యాగం చేసిన వీరుల గురించి భావితరాలకు తెలియజేసి వారి పట్ల గౌరవాన్ని పెంపొందించి వారి స్ఫూర్తిని యువతలో నింపడం నాభూమి–నాదేశం కార్యక్రమ ముఖ్య ఉద్ధేశ్యమని నెహ్రూ యువకేంద్రం జిల్లా యూత్ అధికారి డి.కిషోర్ తెలిపారు. గురువారం స్థానిక యంపిడిఓ కార్యాలయం నుండి నాభూమి–దేశం, అమృత కలిశయాత్ర ర్యాలీ ప్రారంభించబడింది. ఈ సందర్భంగా యువకేంద్రం జిల్లా యూత్ అధికారి డి.కిషోర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమిష్టితో రాష్ట్ర మంతటా నాభూమి–నాదేశం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగానే ఏలూరు మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల నుంచి మట్టిని సేకరించి కుండల్లో వేసి విజయవాడ చేరవేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ప్రధాన మంత్రి అమృతోత్సవాల్లో భాగంగా నాభూమి–నాదేశం కార్యక్రమం తీసుకోవడం జరిగిందని తెలిపారు. జాతీయ స్థాయిలో తీసుకున్న కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి చెందిన భారతదేశంలో ప్రతి ఒక్కరిని భాగస్వాములుగాచేసి భారతదేశాన్ని విశ్వగురువుగా చేర్చడమే నాభూమి–నాదేశం ప్రధాన ఉద్ధేశ్యమన్నారు. గ్రామీణ భారతానికి ప్రాధాన్యతనిస్తూ మట్టి విలువను తెలియజేస్తూ దేశంకోసం సర్వస్వం అర్పించి వీరులస్ఫూర్తిని ప్రతిఒక్కరిలో నిలపడమే ఈ కార్యక్రమ సంకల్పమన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,అధికారులు, స్వచ్ఛంధ సేవా సంస్థలు, విద్యాసంస్థలు, సచివాలయసిబ్బంది, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయమన్నారు. సెట్ వెల్ ముఖ్య కార్యనిర్వహణాధికారి యండి.హెచ్ మెహరాజ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు నాభూమి–నాదేశం కార్యక్రమం ఏలూరు మండలానికి సంబంధించి గ్రామీల్లోని మట్టిని సేకరించి మన రాష్ట్రంలోని అన్ని కలశాలను విజయవాడకు పంపడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని కలశాలను ఢిల్లీకి పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న ప్రతిఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏలూరు యంపిపి పెన్మెత్స శ్రీనివాసరావు, యంపిడిఓ బి.ప్రణవి, వివిధ శాఖల అధికారులు, సచివాలయాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, భరతనాట్య కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిషాసురమర్ధినిగా కుంకుళ్ళమ్మవారు




ద్వారకా తిరుమల ప్రభాతవార్త : సంగీత ప్రపంచంలో అమ్మవారి వాక్యముతో పరిచయం ఉన్న ప్రతి వారికి మహిషాసుర స్తోత్రం తెలిసిందే ఈ స్తోత్రం వింటుంటే ఒక విధమైన ఉద్వేగం భక్తి కలుగుతూ ఉంటాయి అలాంటి శబ్దం చాలు ఇందులో ప్రత్యేకత ఉంది. ఇందులో ప్రతి శబ్దం కూడా మంత్రమయమే మంత్రము అంటే శక్తి కలిగిన శబ్దంమని అర్థం.ఇది పట్టించిన శ్రవణం చేసినా కూడా దివ్యమైన అనుగ్రహం లభిస్తుంది అటువంటి దేవత అనుగ్రహం కలిగించే స్తోత్రాన్ని ఆదిశంకర భగవంతుడు రచించారు ఎక్కువ ప్రసిద్ధిలో ఉంది చాలామంది పెద్దలు కూడా దాన్ని విశ్వసిస్తూ ఉన్నారు.ఈ రోజు ఆ మహిషాసుర మర్ధిని అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు,నైవేద్యాలు,అభిషేకాలు సమర్పించారు.



## మహాచండీ దేవి గా విజయ ఛాముండేశ్వరీ దేవి


అత్తిలి – అక్టోబర్ 18( ప్రభాత వార్త ):అత్తిలి లో గల స్వయంభు విజయ చాముండేశ్వరి దేవి ఆలయం లో దేవి నవరాత్రుల సందర్భంగా అమ్మవారు మహాచండీ దేవి గా అలంకరణ లో దర్శనం ఇచ్చారు. ఆలయ ధర్మకర్త కందుల సత్యనారాయణ నేతృత్వంలో ఆలయ అర్చకులు కలగ కృష్ణవంశీ శర్మ ఆధ్వర్యంలో కుంకుమ అర్చనలు నిర్వహించారు.టీటీడీ కల్యాణ మండపం వద్ద గల కనకదుర్గమ్మ అమ్మవారు మహాలక్ష్మి దేవిమహాచండీ దేవి అలంకరణ లో దర్శనం ఇచ్చారు. ఆలయ ధర్మకర్త కాకర్ల త్రిమూర్తులు , అర్చకుడు నాగ సురేష్ శర్మ ఆధ్వర్యంలో కుంకుమ పూజలు జరిపారు .రామన్న పేటలో గల ఐశ్వర్య దుర్గ అమ్మవారి ఆలయంలో భక్తులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు .

## కరున్సీ నోట్లు , కాయిన్స్ తో అలంకరించిన అమ్మవార్ల మండపాలు .



అత్తిలి – అక్టోబర్ 19( ప్రభాత వార్త ):తణుకు మండలం దువ్వ గ్రామం లో గల పలు దుర్గా పీఠాలను దేవీ నవరాత్రులు పురస్కరించుకొని కరెన్సీ నోట్లతోనూ, కాయిన్స్ తోను అలంకరించారు, స్థానిక పుంతలో ముసలమ్మ గుడి వద్ద 10 లక్షల రూపాయలు కరెన్సీ నోట్లు తోను, సుబ్బయ్య హెూటల్ దగ్గర ఉన్న దుర్గా పీఠాన్ని 30 లక్షల రూపాయల కరెన్సీ నోట్లతోనూ అలంకరించారు, అనంతరం అమ్మవారికి చీర సారి సమర్పించారు, భక్తులు పాల్గొని అఖండ కోటి దీపారాధన కార్యక్రమం చేపట్టారు, భక్తులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## రీసర్వే పనులు నెలాఖరుకు పూర్తికావాలి



భీమవరం అక్టోబర్ 19 ప్రభాతవార్త :మూడవ విడత రీ సర్వే పనులను నవంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు.విజయవాడ సిసిఎల్ఏ కార్యాలయం నుండి గురువారం వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకం, రీ సర్వే, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లు, జాయింట్ కలెక్టర్లతో సిసిఎల్ఎ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు భూ పరిపాలన ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డిలు పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ మూడో దశ రీసర్వే పనులను నవంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలన్నారు. అలాగే నవంబర్ నెలాఖరు నాటికి సర్వే రాళ్లు వస్తాయని వాటిని డిసెంబర్ నాటికి పాతి రైతులకు సరిహద్దులను చూపించాలన్నారు. రీ సర్వే బృందాలు ఎటువంటి జాప్యం లేకుండా త్వరితగతిన కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. తద్వారా రైతులందరికీ భూహక్కు పత్రాలను సరైన విధంగా అప్పగించడంతో లిటిగేషన్లకు అవకాశం లేకుండా ఉంటుందని తెలిపారు. భూ సర్వే చేసే ముందుగా ప్రతి రైతుకు కచ్చితంగా సమాచారాన్ని అందించాలని ఆమె తెలిపారు. మ్యుటేషన్ దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఎలాంటి పెండింగ్ లేకుండా నాణ్యతగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, జిల్లా సర్వే అధికారి జాషువా, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కూలీలకు వరం ఉపాధి హామీ పథకం



నరసాపురం రూరల్ ప్రభాతవార్త :కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పథకం ఒక వరం లాంటిదని ఈ రోజున య ర్రం శెట్టి వారి పాలెం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన గ్రామసభలో సర్పంచ్ య ర్రం శెట్టి నాగ ముత్యమాంబ అన్నారు గత సంవత్సరం ఉపాధి హామీ పథకం కూలీలకు 19 లక్షల రూపాయలు వారు ఖాతాలకు జమ చేయడం జరిగినదని కొత్త సంవత్సరంలో 25 లక్షల రూపాయలు విలువగల పని దినాలు 47 పనులకు పంట బోదులు పంట కాలువలు చెరువులు పూడికతీతలకు గ్రామ సభ ద్వారా ప్రతిపాదనలకు ఆమోదం తెలపడం జరిగినదని ఆమె అన్నారు గ్రామ సభలో పలువురు ఇంటింటికి రేషన్ సరిగా అందించడం లేదని ఫిర్యాదు చేయడం జరిగినది ఈ సందర్భంగా జగనన్న ఆరోగ్య సురక్ష అందరూ ఉపయోగించుకోవాలని ఆమె మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ ఎర్రం శెట్టి బాబులు ఎంపిటిసి ఆకన శ్రీదేవి శ్రీనివాస్ ఫీల్డ్ అసిస్టెంట్ ప్రకాష్ సెక్రటరీ రఘురాం పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# జగనన్న చేదోడు రజక, నాయీబ్రాహ్మణ, టైలర్ లకు రూ.9.70 కోట్ల లబ్ది

## జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి





భీమవరం: అక్టోబర్19 ప్రభాతవార్త : వృత్తిని అభివృద్ధి చేసుకునేందుకు చేదోడు ఆర్థిక సాయాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రశాంతి లబ్ధిదారులను కోరారు.వరుసగా నాలుగవ విడత జగనన్న చేదోడు ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 3,25,020 మంది అర్హులైన రజక, నాయీబ్రాహ్మణ, టైలర్ అన్నదమ్ములు, అక్క చెల్లెమ్మలకు రూ.325.02 కోట్ల ఆర్థిక సాయాన్ని కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నుండి గౌ. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేడు గురువారం బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయగా, స్థానిక జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కలెక్టర్ పి.ప్రశాంతి, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, సంబంధిత అధికారులు, లబ్ధిదారులతో కలిసి సి.ఎం సమావేశ ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ పేద ప్రజలు అధిక వడ్డీల భారిన పడకుండా ఆర్థికంగా వారు ఎదగాలనే ఉద్దేశ్యంతో కుల వృత్తి చేసుకునే దుకాణాలు కలిగిన రజక, నాయీబ్రాహ్మణ, టైలర్ ల సంక్షేమం కోసం అర్హత కలిగిన లబ్ధిదారులకు సంవత్సరానికి 10 వేల చొప్పున వరుసగా నాలుగు సంవత్సరాలు 40 వేలు అందిస్తున్న ఆర్థిక సహాయం జగనన్న చేదోడు అని, దాని ద్వారా వారి వృత్తిని అభివృద్ధి చేసుకునేందుకు వినియోగించుకోవాలి అని, చేదోడు నాల్గవ విడత నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా లబ్ధిదారుల ఖాతాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నుండి జమ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు అని అన్నారు. జగనన్న చేదోడు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల ప్రాతిపదికన 2020–21 సం.కి గాను 26,372 మంది లబ్ధిదారులకు రూ.26.37 కోట్లు, 2021–22 సం.కి గాను 23,380 మంది లబ్ధిదారులకు రూ.23.38 కోట్లు లబ్ధి చేకూరిందని, పశ్చిమగోదావరి జిల్లా కు 2022–23 సం.కి గాను 10,348 మంది లబ్ధిదారులకు సుమారు రూ.10.35 కోట్లు లబ్ధి చేకూరిందని తెలిపారు. అర్హత ఉండి ఎవరికైనా జగనన్న చేదోడు అందకుంటే వారు మళ్ళీ సంబంధిత సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే వెరిఫై చేసి సోషల్ ఆడిట్ అనంతరం అర్హత మేరకు అందేలా చర్యలు చేపడతామని తెలిపారు.ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ కుల, మత, వర్గ, పార్టీ వివక్షత లేకుండా పేద ప్రజల ఖాతాలలో నిష్పాక్షికంగా అవినీతికి తావు లేకుండా నేరుగా జమ చేసి, ఆర్థికంగా అండగా ఉంటూ సంక్షేమం, అభివృద్ధిని సాకారం చేస్తున్నారని అన్నారు. నేడు ముఖ్యమంత్రి జమ చేయనున్న జగనన్న చేదోడు ఆర్థిక సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ముఖ్యమంత్రి ప్రసంగ వీక్షణ అనంతరం 2023–24 సంవత్సరంలో జిల్లాలోని 9,698 మంది లబ్ధిదారులకు రూ.10 వేల చొప్పున వ్యక్తిగత ఖాతాలకు జమ చేయనున్న మొత్తం సుమారు రూ.9.69,80,000 కోట్లు మెగా చెక్కును లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ తో కలిసి అందచేశారు. నియోజకవర్గాల వారీగా నాల్గవ విడత లబ్ధిదారుల వివరాలు:లి ఆచంట 1,152 మందికి రూ.115.20 లక్షలు, భీమవరం – 1,201 మందికి 120.10 లక్షలు, నరసాపురం – 835 మందికి రూ.83.50 లక్షలు, పాలకొల్లు – 1,155 మందికి రూ.115.50 లక్షలు, తాడేపల్లిగూడెం 1,823 మందికి రూ.182.30 లక్షలు, తణుకు 1,945 మందికి రూ.194.50 లక్షలు, ఉండి – 1,190 మందికి రూ.119 లక్షలు, గణపవరం మండలం 397 మందికి రూ.39.70 లక్షలు వెరసి జిల్లా మొత్తం 9,698 మందికి రూ.10 వేలు చొప్పున సుమారు రూ.9.70 కోట్ల లబ్ధి చేకూరింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ మరియు సాధికార అధికారి జి వి ఆర్ కె ఎస్ ఎస్ గణపతి రావు, బి సి కార్పొరేషన్ ఎ.ఇ కె.ప్రమీల రాణి, టైలర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కోపిల్ల రామ కోటేశ్వరరావు, ఏపీ రజక కార్పొరేషన్ డైరెక్టర్ ఆర్.గోగురాజు, %జ% ఏపీ తూర్పు కాపు సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మల్లు వీరరాఘవమ్మ, టైలర్స్ అసోసియేషన్ టౌన్ సెక్రటరీ కె త్రినాథ్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ వి.సత్యనారాయణ, బి సి సంక్షేమ శాఖ, కార్పొరేషన్ సిబ్బంది, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం ఆరోగ్యం ముఖ్యమంత్రికి రెండు కళ్ళు



నరసాపురం రూరల్ అక్టోబర్ 19. ప్రభాతవార్త :పేదవాడి ప్రాణానికి జగనన్న ఆరోగ్య సురక్ష అండగా నిలుస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు నరసాపురం మండలం మల్లవరం, మల్లవరం లంక గ్రామాలకు సంబంధించిన జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపు గురువారం మల్లవరం గ్రామ సచివాలయం వద్ద జరిగినది. ఈ కార్యక్రమమునకు ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అద్భుతమైన సంక్షేమం దేశం మొత్తం మీద ఒక్క మన రాష్ట్రంలోనే జరుగుతుందన్నారు. వైద్య సేవలు ఖర్చుతో కూడుకున్న ఈ రోజుల్లో పేదల కోసం ఎంత కష్టమైనా వారి ప్రాణాలు కాపాడేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇంతటి గొప్ప కార్యక్రమానికి రూపకల్పన చేశారని అన్నారు, నిపుణులైన ప్రైవేటు డాక్టర్లను ఈ క్యాంపులకు రప్పించి మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందిస్తున్నారని ఆయన అన్నారు. దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి ఆరోగ్యశ్రీ కార్యక్రమం కు శ్రీకారం చుట్టి 300 రోగములకు ఉచితంగా వైద్య సేవలు అందించే వారిని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఆరోగ్యశ్రీ కార్యక్రమం మరింత మెరుగుపరిచి 3,200 రోగములకు గాను పేదవాడికి ఒక్క పైసా కూడా ఖర్చు కాకుండా ప్రభుత్వ వైద్యం చేయించి పేదవాడి ప్రాణానికి ఈ ప్రభుత్వం అండగా నిలుస్తున్నారని ఆయన అన్నారు. అనంతరం మల్లవరం సచివాలయం వద్ద రూ:5, లక్షలతో అభివృద్ధి పరిచిన ఫిల్టర్ బెడ్ ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం శివ ప్రసాద్ యాదవ్, గ్రామ సర్పంచులు శ్రీమతి సంధి సుజాత, శ్రీమతి గొట్టుముక్కల సుజాత, ఎంపీటీసీ శ్రీమతి ఇంజేటి మేరీ రత్నం, సొసైటీ ప్రెసిడెంట్ గునుపూడి వెంకట్, ప్రజా ప్రతినిధులు మైలా బత్తులశ్రీను, చిన్నమిల్లి చందు, ఏలూరు సతీష్ బాబు పులకండ మాధవరావు, మేడిద ప్రభాకర్,ఏలూరు కృష్ణాజి, నల్లిమిల్లి రాజారత్నం,






పులఖండ రామకృష్ణ, వార్డు మెంబర్లు, డాక్టర్లు,సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంసీప విద్యార్థికి కొవ్వలి ఆర్థిక సాయం

ప్రభాతవార్త నరసాపురం: నరసాపురం కొవ్వలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని 8 వార్డుకు చెందిన సంకు శివ ప్రదీప అనే విద్యార్థి యంసిఏ విద్యను అభ్యసించేందుకు రూ 30 వేల ఆర్థిక సాయాన్ని కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు, అధ్యక్ష, ఉపాధ్యక్షులు నిమ్మకాయల గోపాలరావు నీలిమ లు అందజేశారు. కొవ్వలి ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవలను స్ఫూర్తిగా తీసుకుని రామ్మోహన్ నాయుడు స్నేహితుడు బండారు విశ్వ మోహన్ కుమార్ రూ 10 వేలు ఆర్థిక సాయాన్ని శివ ప్రదీప కు అందజేశారు. కొవ్వలి ఫౌండేషన్ సమాజానికి అందిస్తున్న సేవలను గోపాలరావు వివరించారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే కొవ్వలి ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. రామ్మోహన్ నాయుడు సూచనలు మేరకు కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా కొవ్వలి ఫౌండేషన్ ద్వారా నిస్వార్థ సేవలను అందిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో సంకు భాస్కర నాయుడు, నంద్యాల బాబు, నండా రామకృష్ణ, భోగిరెడ్డి ముత్యం, నంద్యాల హనుమంతు, సందక సురేష్, మల్లాడి మూర్తి, పొన్నమండ మురళీ, గుగ్గిలపు బుజ్జి, బండారు విశ్వ మోహన్, గునిసెట్టి రామకృష్ణ, ముస్కుడి రవి, చెళ్ళబోయిన వాసు, నిమ్మకాయల బాబ్జీ, రేవు పద్మారావు, పంజా దినేష్ తదితరులు ఉన్నారు.



## చామకూరి పాలెం లో పోస్ట్ కార్డు ఉద్యమం - పాల్గొన్న టీడీపీ నాయకులు



ప్రభాతవార్త నరసాపురం :తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హౌఅక్రమ అరెస్టును ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ లో ప్రజాస్వామ్యాన్ని కాపాడండి (సేవ్ డెమోక్రసీ, సేవ్ ఆంధ్రప్రదేశ్ ) అంటూ నరసాపురం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు తలపెట్టిన పోస్టు కార్డు ఉద్యమంలో భాగంగా నరసాపురంమండలం చామకూరి పాలెం గ్రామం టిడిపిహౌకుటుంబ సభ్యులు చామకూరి శ్రీను ఆధ్వర్యంలో టిడిపి కుటుంబ సభ్యులు, గ్రామహౌప్రజలు పాల్గొని రాష్ట్రపతి, హౌరాష్ట్ర గవర్నర్ కు పోస్ట్ కార్డులు తపాలా ద్వారా పంపిహౌనిరసనహౌతెలిపారు. ఈ కార్యక్రమంలో చామకూరి శ్రీను, చామకూరి గోపి, కొండల బాబురాజేష్, ప్రసాద్, వెంకటేష్, వీరాస్వామి,హౌఈవనహౌకొండయ్య, బెల్లపుకొండహౌగణేష్,హౌ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : దేశంలో ఏరాష్ట్రంలోనూ ప్రవేశపెట్టని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి మన రాష్ట్రంలోని ప్రజారోగ్యం కోసం ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. జంగారెడ్డిగూడెంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో గురువారం పురపాలక సంఘం ఆధ్వర్యంలో తొమ్మిదవ సచివాలయ పరిధిలోని ప్రజలకు జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు మున్సిపల్ కమిషనర్ పి.భవానీప్రసాద్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఎలీజా ప్రసంగించారు. మున్సిపల్ చైర్పర్సన్ బత్తిన నాగలక్ష్మి, ఉభయగోదావరి జిల్లాల బూత్ కమిటి రీజనల్ కోఆర్డినేటర్ బీవీఆర్.చౌదరి, వైసీపీ సీనియర్ నాయకుడు మేడవరపు విద్యాసాగర్, పట్టణ వైసీపీ అధ్యక్షుడు చిటికె అచ్యుతరామయ్య, ఏలూరు జిల్లా యూత్ అధ్యక్షుడు పసుమర్తి గిరిబాబు గౌడ్, బిలాల్ మసీదు కమిటి అధ్యక్షుడు షేక్ జిలాని, కౌన్సిలర్లు దొంతు మాధవ్, నేకూరి కిషోర్, కశారి సీతారాంబాబు, వైసీపీ నాయకులు బత్తిన చిన్న, చిప్పాడ వెంకన్న, కంచర్ల విష్ణు, షేక్ అమీర్, చింతకాయల లచ్చిరాజు, కంచర్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## యువత జూదక్రీడలకు దూరంగా ఉండాలి



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : యువత జూదక్రీడలు,మాదక ద్రవ్యాలకు, మద్యానికి లోనవ్వకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సీనియర్ డాక్టర్ వజ్రకిరణ్ అన్నారు. ఆసుపత్రి వద్ద గురువారం డీవైఎఫ్ఐ రాష్ట్ర స్పెషల్ సావనీరును డాక్టర్ వజ్రకిరణ్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహనీయుల ఆశయాలతో సేవా దృక్పథంతో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జి.సూర్యకిరణ్, వెంకట్, పి.సుబ్బారావు, ప్రసాద్, రవి తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలంలోని మైసన్నగూడెంలో గల 33 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ లైన్లపై చెట్ల కొమ్మలు తొలగించే నిమిత్తం ఈ నెల 20వ తేదీన ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్టు ఎలక్ట్రికల్ జంగారెడ్డిగూడెం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.రాధాకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ అంతరాయం వల్ల జీలుగుమిల్లి, కుకునూరు, వేలేరుపాడు మండలాల పరిధిలోని ములగలంపల్లి, పి.నారాయణపురం, రాచన్నగూడెం, వేలేరుపాడు, కుకునూరు, రాజీవ్‌నగర్ సబ్ స్టేషన్ల పరిధిలోని ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, ఈ అంతరాయాన్ని వినియోగదారులు గమనించాలని ఈఈ రాధాకృష్ణ తెలిపారు.

## మాదిగ విశ్వరూప సభను విజయవంతం చేయాలి



పోడూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త: హైదరాబాదులో నవంబర్ 7వ తేదీన జరగబోవు మాదిగ విశ్వరూప సభను విజయవంతం చేయాలని జిల్లా ఎమ్.ఎస్.పి నాయకులు పలివెల పైడియ్య మాదిగ పిలుపునిచ్చారు. మండల%శీ%లో నియోజకవర్గ ఇంచార్జ్ దిగుమర్తి వెంకటేశ్వరావు మాదిగ అధ్యక్షతన గురువారం మంద కృష్ణ మాదిగ అల్లంపూర్ నుండి హైదరాబాద్ చేస్తున్న పాదయాత్రకు సంఘీభావంగా పాదయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలివెల పైడియ్య మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ చేస్తున్న పాదయాత్ర ఈనెల 20వ తారీకు కి హైదరాబాద్ చేరుకుని ఆ తర్వాత నుంచి ఆదిలాబాద్ టు హైదరాబాద్ రథయాత్ర ప్రారంభిస్తున్నారని అన్నారు. నవంబర్ 7 తారీఖున జరగబోవు మాదిగల విశ్వరూపం మహాసభను లక్షలాదిగా మాదిగలు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. చిరకాల కల అయినాఎస్సీ వర్గీకరణ త్వరలోనే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు పెట్టి దానికి చట్టబద్ధత కల్పించే లాగా మాదిగల విశ్వరూప మహాసభ ద్వారా మన సత్తా చాటుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కనపాలపెద్దిరాజు మాదిగ, చదలవాడ మనోహర్ మాదిగ, వీహెచ్పీఎస్ నాయకులు ఆశీర్వాదం మాదిగ, మంగళగుంట సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రంగాపురం జగనన్న ఆరోగ్య సురక్ష




లింగపాలెం ప్రభాతవార్త అక్టోబర్ 19: లింగపాలెం మండలం రంగాపురం గ్రామంలో ఎంపీడీవో ఆశీర్వాదం అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష గురువారం జరిగింది జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో కే గోకవరం ధర్మాజీగూడెం పీహెచ్సీ వైద్య అధికారి అధికారిని కృష్ణ కిషోర్ యూని ప్రీతి రోగులను పరిశీలించి మందులు పంపిణీ చేశారు అనంతరం ఐసిడిఎస్ స్టాల్స్ ను పరిశీలించారు ఈ కార్యక్రమంలో రంగాపురం సొసైటీ చైర్ పర్సన్ రెడ్డిన శ్రీను మండల పరిషత్ ఉపాధ్యక్షులు మట్టా సురేష్ మండల పరిషత్ అధ్యక్షులు కొటారి మోహన్ మాజీ ఏఎంసీ చైర్మన్ మందలపు సాయిబాబు సీనియర్ వైసీపీ నాయకులు ముసునూరు వెంకటేశ్వరరావు డిప్యూటీ తాసిల్దార్ సునీత ఐసిడిఎస్ సూపర్వైజర్ చిట్టెమ్మ కార్యదర్శి దాసరి రాంబాబు ఏఎన్ఎంలు అంగన్వాడి సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు

## ప్రలు గ్రామాల్లో అభివృద్ధి శంకుస్థాపనలు
### ప్రారంభోత్సవాలు రాష్టచీఫ్ విప్ ముదునూరి



మొగల్తూరు అక్టోబరు 19 ప్రభాతవార్త : మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామపంచాయతీ పరిధి బంధనవారి మెరక గ్రామంలో సిఎం డి ఎఫ్ నిధులతో రూ 25బీ లక్షలరూపాయలతో నిర్మించిన ఓ హెచ్ ఆర్ ను గురువారం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ప్రారంభించారు అనంతరం రూ 30 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న అంతర్గ తరహదారుల నిర్మాణనికి భూమి పూజ చేశారు అలాగే గ్రామ ప్రజలకు శుద్ధి జాలాలు అందించేందుకురూ 42 లక్షల రూపాయలతో మంచి నీటి పైపులైన్లు ఆధునికీకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. అనంతరం ముత్యాలపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ వద్ద ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష మెడికల్ క్యాంపును ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడూతూ. శిబిరానికి వచ్చిన అవ్వ తాతలను ఆప్యాయంగా పలకరించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు వైద్యం అంటే భయపడే పరిస్థితులు అవసరం లేదన్నారు.అందరికీ వైద్యం అందించే బాధ్యత పూర్తిగా ప్రభుత్వంపై ఉందన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక పేదవాడికి వైద్యం భారం కాకూడదని ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, వాలంటీర్లలను, ఇంటింటికి పంపి వైద్య పరీక్షలు చేయించి ఉచితంగా మందులు అందించడం జరుగుతుందన్నారు. వైయస్సార్ కంటి వెలుగు పథకంలో కంటి పరీక్షలు చేసి కళ్లద్దాలను ఉచితంగా అందజేస్తున్నామని ఆయన అన్నారు. ముత్యాలపల్లి హైస్కూలు రూ:1.50,కోట్లుతో అభివృద్ధి చేయటం జరుగుతుందని అన్నారు.ఎక్కడ అవినీతికి తావు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు తిరుమని బాబ్జి, వైస్ ఎంపీపీలు కైలా సుబ్బారావు, కె. సీతామాలక్ష్మి, సర్పంచ్ కొప్పనాతి పల్లయ్య, ఎంపీటీసీ తిరుమని స్వామి డిసిసిబి డైరెక్టర్ బంధాన పూర్ణచంద్ర రావు, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు అంద్రాజు చల్లారావు,ప్రజా ప్రతినిధులు రేవు రాంబాబు, బర్రె స్వామివారు, కొప్పనాతి స్వామి బొక్క వెంకటేశ్వర్లు, కొల్లాటి రామారావు, పొన్నమండ సూరయ్య, దొంగ కృష్ణ, కడలి మధుసూదన్, ఎంపీడీవో, వైద్యులు, సచివాలయం సిబ్బంది,అంగన్వాడి వర్కర్లు, వాలంటరీలు, తదితరులు పాల్గొన్నారు

## జాతీయ టిడిపి అధ్యక్షురాలు భువనేశ్వర్ ని కలిసిన
### చింతలపూడి నియోజకవర్గ యువ నాయకులు సొంగా రోషన్ కుమార్....



లింగపాలెం తర్వాత వార్త అక్టోబర్ 19: టిడిపి పార్టీ అధ్యక్షులు మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు సతీమణి మాన్య శ్రీ నారా భువనేశ్వరి ని మర్యాదపూర్వకంగా కలిసిన సొంగ రోషన్ కుమార్. గురువారం రాజమండ్రి క్యాంపు కార్యాలయంలో భువనేశ్వరి గారిని కలిసి చింతలపూడి నియోజకవర్గంలో బాబుతో నేను జరిగే కార్యక్రమాల గురించి వివరించి ముఖ్యంగా జనంతో మనం కార్యక్రమాలను వివరించగా వారు ఇదే విధంగా ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజలందరిని భాగస్వాములు చేసి విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని భువనేశ్వరి తెలియపరిచారు .

## వైస్సార్సీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులకు కష్టనష్టాలు



పోడూరు, అక్టోబర్ 19, ప్రభాత వార్త: వైస్సార్సీపీ ప్రభుత్వం రైతాంగంపై నిర్లక్ష్యంతో రైతులు సాగుకు కష్టాలు తప్పకపోగా నష్టాలను ఎదుర్కోవాల్సిన పరిస్థితి పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. వద్దిపర్రులో సాగునీటి ఎద్దడితో నెరలు తీసిన పంట పొలాలను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట కాలువలు, బోదెల్లో పూడికతీత పనులకు మంగళం పలకడంతో సాగునీరు పొలాలకు చేరకుండా వృథాగా గోదావరి కలవడం నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోకుంటే ఖరీఫ్ సాగుకు నష్టం తప్పదన్నారు. కార్యక్రమంలో నాయకులు జీవీఎస్. రాజు, పి. రామభద్రరాజు, సర్పంచి వి.రాజేంద్రప్రసాద్, ఎస్. శ్రీనివాసరావు, వి. శారద, రైతులు పాల్గొన్నారు.

## సాయిబాబా వారికి బంగారు కిరీటం బహూకరణ



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం గ్రామంలోనిసాయిబాబా వారికి అదే గ్రామానికి చెందిన తడికమళ్ళ గోపాలరావు - కుమారి దంపతులు సుమారు రూ.5లక్షలు విలువ చేసే బంగారు కిరీటాన్ని బహూకరించారు. ఆలయ అర్చకులు సత్యనారాయణ పూజలు జరిపి, అనంతరం గ్రామస్తులు సమక్షంలో బాబా వారికి అలంకరించారు. అనంతరం ప్రసాద వినియోగం చేశారు.

## నేడు చింతలపూడిలో సచివాలయ కన్వీనర్ల సమావేశం

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : చింతలపూడి పట్టణంలోని వీకేఎం ఫంక్షన్ హాలులో చింతలపూడి పట్టణ, మండల సచివాలయాల కన్వీనర్లు, వలంటీర్లు, గృహసారథులకు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు లింగపాలెం మండలం నర్సన్నపాలెంలోని రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా ప్రారంభిస్తారన్నారు. అలాగే, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలోనూ, కామవరపుకోట మండలంలోని సచివాలయం-4 పరిధి వడ్లపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ఎలీజా పాల్గొంటారన్నారు. అధికారులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

## నేడు త్రివేణి కాలేజీ ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం ఉప్పలమెట్ట రోడ్డులోని త్రివేణి కాలేజీ ఆవరణలో శుక్రవారం ఉదయం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించనున్నట్టు వైసీపీ పట్టణాధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా, మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, అధికారులు, ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు పాల్గొనాలని కోరారు.

## నేడు శ్రీనివాసపురంలో కుట్టు మిషన్ల పంపిణీ

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురం గ్రామ సచివాలయం వద్ద హోప్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో మెగా కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్టు సంస్థ డైరెక్టర్ గెడ్డం జాషువా ఒక ప్రకటనలో తెలిపారు. జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, సర్పంచ్ యడ్లపల్లి రాధిక ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.

## మండల పరిషత్ సమావేశాన్ని బాయ్‌కాట్ చేసిన సభ్యులు



బుట్టాయగూడెం, అక్టోబరు 19, ప్రభాతవార్త : బుట్టాయగూడెం మండల ప్రజాపరిషత్ సమావేశం గురువారం మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సమావేశాన్ని సర్పంచ్‌లు, ఎమ్పీటీసీలు బాయ్‌కాట్ చేశారు. మినిట్స్ బుక్ అడిగినా ఇవ్వలేదని ఎంపీడీవోపై సర్పంచ్ సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## గ్రంథాలయంలో నీతికథలు చెప్పటం పై శిక్షణ

అత్తిలి - అక్టోబర్ 19( ప్రభాత వార్త ):దసరా సెలవులు సందర్భంగా అత్తిలి శాఖా గ్రంథాలయం లో నిర్వహిస్తున్న శిక్షణలో భాగంగా విద్యార్థులకు నీతి కథలు చెప్పటం , వ్రాయించటం పుస్తక సమీక్ష నిర్వహించారు .వేమన పద్యాలు నేర్పారు .ఆటలు ఆడించారు .గ్రంథాలయాధికారి డి. కృష్ణారావు , పి వెంకటేశ్వరరావు , బి .నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. .

## జనసేన కార్యకర్తకు పవన్ సహాయం .

అత్తిలి - అక్టోబర్ 19( ప్రభాత వార్త ):ఇరగవరం మండలం రేలంగి గ్రామం జన సైనికుడు ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడిన మారిశెట్టి అయ్యప్ప స్వామికి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ 38 వేల రూపాయలు చెక్కు పంపారు. చెక్కు ను తణుకు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్ర రావు చేతులమీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇరగవరం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు ఆకేటి కాశి, రేలంగి గ్రామం జనసేన పార్టీ అధ్యక్షులు అబ్బులు , తణుకు మండల అధ్యక్షులు చిక్కాల వేణు, తణుకు పట్టణ ప్రధాన కార్యదర్శి పంతం నానాజీ , రేలంగి గ్రామం జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి ఏర్పాట్లు



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి ప్రభుత్వ నిధులు ఏపీఎంఐడీసీ నుంచి మంజూరైన రూ.27లక్షలతో ఆసుపత్రి అభివృద్ధికి, కావలసిన సౌకర్యాలు సమకూర్చడానికి కేటాయిస్తూ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ తీర్మానించింది. ఆసుపత్రి అభివృద్ధి కమిటి గురువారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జేబీ కమల అధ్యక్షతన జరిగింది. ఈ నిధులతో ఆసుపత్రికి రంగులు, గేట్ ఎంట్రన్స్‌లో కాలిబ్ రైలింగ్, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్ రూమ్‌లు, రెండు ఎలక్ట్రికల్ ప్యానెల్ బోర్డు, ప్రతీ రూమ్ దగ్గర చెప్పులు స్టాండ్లు ట్రాలీలు, దోబీ ఘాట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దోబీఘాట్‌కు సంబంధించి షెడ్, పైపు లైన్, ఎలక్ట్రికల్ బోర్డులు ఏర్పాటు, ఆసుపత్రికి రెండు వేల లీటర్ల సామర్థ్యం కలిగిన ఎనిమిది వాటర్ ట్యాంకులు ఏర్పాటు, వీటికి పీవీసీ పైపు లైన్ సెట్టింగ్, జనరేటర్ షెడ్లు-3, తదితర అవసరమైన పనులు చేయించడానికి నిర్ణయించారు.సమావేశంలో హెచ్‌డీఎస్ మెంబర్ రాపోలు భావన రుషి మాట్లాడుతూ ఈ అభివృద్ధి కార్యక్రమాలన్నీ ఆసుపత్రిలో సీఎం జగన్ ప్రభుత్వంలోనే జరుగుతున్నాయని తెలిపారు. 2022 నుంచి 2023 వరకు ఆసుపత్రి నాలుగు నర్సింగ్హెట్లు సాధించిందన్నారు. ఆసుపత్రిలో ఏర్పాటైన సౌకర్యాలు, ఆసుపత్రి పొందిన అవార్డులు గురించి వివరించారు. సమావేశంలో హెచ్‌డీఎస్ మెంబర్లు కనపర్తి రాజేష్, డాక్టర్ వజ్రకిరణ్, ఏపీఎంఎస్ఐడీసీ డీఈఈ శ్రీనివాసరావు, ఆసుపత్రి నర్సింగ్ సూపరింటెండెంట్ హెడ్ నర్సులు తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మీదేవిగా నూకాంబిక అమ్మవారు



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలోని నూకాంబిక అమ్మవారిని గురువారం మహాలక్ష్మీదేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించేందుకు భక్తులు తరలివచ్చారు. ఆలయ ప్రధానార్చకులు యర్రమిల్లి మనోజ్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి పూజా కార్యక్రమాలు జరిగాయి. ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకుడు చిన్ని రామసత్యనారాయణ, విజయలక్ష్మి, మండవల్లి రాంబాబు, శ్రీలక్ష్మీదుర్గ,అయినాల ముత్యాలరావు, నాగలక్ష్మి, పుప్పాల సత్యనారాయణ, వరలక్ష్మి, రొంగల పుల్లయ్య, మాలతీ దంపతులు ప్రత్యేక అంతరాలయ పూజల్లో పాల్గొని అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయ కమిటీ చైర్మన్ రాజాన సత్యనారాయణ కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## తామర గింజలతో ముత్యాలమ్మకు అలంకరణ

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలోని ముత్యాలమ్మ వారిని తామర గింజలు, కరెన్సీ నోట్లతో అలంకరించారు. అమ్మవారిని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు. ఆలయ నిర్మాణ కర్త బవిరిశెట్టి మురళీకృష్ణ, పద్మకుమారి దంపతులు, ఆలయ కమిటి, ఉత్సవ కమిటి సంయుక్త ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. కాగా, శుక్రవారం మూలానక్షత్రం కావడంతో శ్రీమహాసరస్వతీదేవిగా ముత్యాలమ్మ వారిని అలంకరించనున్నట్టు ఆలయ నిర్మాణకర్త బవిరిశెట్టి మురళీకృష్ణ తెలిపారు.

## దేవులపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం దేవులపల్లి గ్రామంలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా ఈ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరును ప్రజల్ని అడిగి తెలుసుకున్నారు. అధికారులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# 400 మీటర్ల రిలేలో సిల్వర్ మెడల్




జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలానికి చెందిన క్రీడాకారుడు వరికూటి సత్యసురేంద్ర ఈ నెల 15 నుంచి 17వ తేది వరకు తెలంగాణా రాష్ట్రం వరంగల్‌లో జరిగిన సౌత్ జోన్ నేషనల్‌లో 400 మీటర్ల రిలేలో సిల్వర్ మెడల్ సాధించిన నలుగురిలో ఒకరుగా గుర్తింపు పొందారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఈ పోటీల్లో నలుగురు పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్‌లో మన రాష్ట్రానికి 400 మీటర్ల రిలేలో సిల్వర్ మెడల్ రావడంతో జంగారెడ్డిగూడెం పట్టణ ప్రజలు క్రీడాకారుడు సత్యసురేంద్రను గురువారం అభినందించారు. అంతే కాకుండా సురేంద్రకు 400 మీటర్లు వ్యక్తిగత పోటీలో 5వ స్థానం లభించింది. వీరికి కోచ్‌గా జీవీ.సుబ్బారావు, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ వ్యవహరించారు. ఈ టోర్నమెంట్‌లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, కర్ణాటక, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, లక్ష్యద్వీప్‌లకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. సత్యసురేంద్ర 400 మీటర్ల రిలేలో మెడల్ సాధించినందుకు విశ్రాంత పీడీ ఎం.నరసింహరాజు తదితరులు అభినందించారు.

## గుమ్మంపాడు లో జగన్నన్న సురక్ష వైద్య శిబిరం.



అత్తిలి -అక్టోబర్ 19( ప్రభాత వార్త ): రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్యంకోసం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని అత్తిలి మండల వైసీపీ అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ అన్నారు. గుమ్మంపాడు లో నిర్వహించిన జగనన్న సురక్ష ఆరోగ్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.గ్రామ సర్పంచ్ వేగేశ్న ధన సత్యనారాయణరాజు , మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ , వైసీపీ నాయకుడు పెన్మెత్స రామరాజు , బిసి సెల్ అధ్యక్షుడు రంభసూరిబాబు మాట్లాడారు.వైద్యశిబిరంలో నిపుణులైన వైద్యులు సేవలు అందిస్తున్నందున పరీక్షలు చేయించుకుని నివారణ చర్యలు తీసుకోవాలన్నారు . ఎంపిడిఓ ఎండి అమీలు జామా , అత్తిలి పిహెచ్సి వైద్యులు పి .కిరణ్ , కె .నాగరాజు,కె ఎస్ .కె .రామిరెడ్డి , శ్రీహర్ష ఆర్ .దివ్య కె .సాయి బాలాజీ ,వి. అమ్మాజీ, హెచ్ ఎస్. వెంకటరాజు , సిహెచ్ ఓ పి .మురళి ,ఎస్.నరేష్ ,సుభద్ర, జి. శిరీష, ఎంపీ హెచ్ ఏ .జేఎస్ గనిరాజు ఆధ్వర్యంలో 7 రకాల పరీక్షలు చేసారు. 961మందికి పరీక్షలు చేసారు. 769 మందికి సాధారణ పరీక్షలు , 13 మందికి రిఫరల్ కేసులు గా నిర్ధారించారు. అవసరమైన వారికీ ఈసీజీ పరీక్షలు జరిపారు.

## ఎస్ ఆర్ కె ఆర్ కు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావాలి.



భీమవరం అక్టోబర్ 19 ప్రభాతవార్త : ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తీసుకువచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని కళాశాల అధ్యక్షులు సాగి ప్రసాదరాజు కోరారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిషాంతవర్మ కు దేశంలోనే ప్రతిష్టకరమైన టైమ్స్ గ్రూప్ యంగ్ ఎద్యు ప్రేన్యూర్ అవార్డు ప్రధానం చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం కళాశాల మేనేజ్మెంట్ మీటింగ్ హాల్లో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో నిశాంత వర్మను అభినందించారు. ఈ సందర్భంగా ప్రసాదరాజు మాట్లాడుతూ ఎస్ ఆర్ కె ఆర్ విద్యార్థులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత స్థానాల్లో ఉండటం కళాశాలకే గర్వకారణం అన్నారు . నిరంతరం విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దే విధంగా కళాశాల మరింత ప్రగతి సాధించే విధంగా స్టాప్ మేనేజ్మెంట్ సమిష్టి కృషి ఎంతగానో తోడ్పడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు , ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణంరాజు లు మాట్లాడుతూ ఉన్నత విద్యావంతుడు, యువకుడు అయిన నిశాంత్ వర్మ చక్కని పరిపాలన దక్షతతో కళాశాల మరింత ప్రగతి సాధిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యక్షులు ఎస్వీ రంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 16,486 మంది రజక , నాయీ బ్రాహ్మణ, దర్జీలకు రూ.16.49 కోట్ల ఆర్థిక సాయం : డిఆర్ఓ



ప్రభాతవార్త-ఏలూరు : జిల్లాలో జగనన్న చేదోడు పథకం కింద వరుసగా నాల్గవ ఏడాది ఏలూరు జిల్లా వ్యాప్తంగా 16,486 మంది రజక, నాయీ బ్రాహ్మణ , దర్జీలకు రూ . 16.49 కోట్లు ఆర్థిక లబ్ది చేకూరిందని జిల్లా రెవిన్యూ అధికారి యం. వెంకటేశ్వర్లు చెప్పారు. గురువారం రాష్ట్ర వ్యాప్తంగా 3,25,020 మంది రజక, నాయీబ్రాహ్మణ, దర్జీలకు రూ. 325.02 కోట్ల ఆర్థిక సాయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కర్నూరు జిల్లా ఎమ్మిగనూరు వేదికగా జగనన్న చేదోడు పథకం ద్వారా కంప్యూటర్ బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేశారు. ఈ సందర్భంగా స్థానిక కలెక్టరేట్ లో జిల్లా రెవిన్యూ అధికారి యం. వెంకటేశ్వర్లు, బి.సి. కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పుష్పలత, జిల్లా బిసి సంక్షేమాధికారి ఆర్. నాగరాణి, పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి యం. వెంకటేశ్వర్లు ఏలూరు జిల్లాకు చెందిన 16,486 లబ్ధిదారులకు రూ. 16.49 కోట్ల రూపాయల మేగా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి యం. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో జగనన్న చేదోడు కింద షాపులున్న రజకులు, నాయీ బ్రాహ్మణులు, దర్జీలకు ఏటా రూ. 10 వేల చొప్పున ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు .ఇందులో భాగంగా చింతలపూడి నియోజకవర్గంలో 2,258 మంది లబ్ధిదారులకు రూ. 1.15కోట్లు, దెందులూరు నియోజకవర్గంలో 2,343 మంది లబ్ధిదారులకు రూ. 1.20కోట్లు, ఏలూరు నియోజకవర్గంలో 2,377 మంది లబ్ధిదారులకు రూ. 83.50 లక్షలు, కైకలూరు నియోజకవర్గంలో 1,159 మంది లబ్ధిదారులకు రూ. 1.16 కోట్లు, నూజివీడు నియోజకవర్గంలో 3,303 మంది లబ్ధిదారులకు రూ. 1.82కోట్లు, పోలవరం నియోజకవర్గంలో 3,683 మంది లబ్ధిదారులకు రూ. 1.95కోట్లు, ఉంగుటూరు నియోజకవర్గంలో 1,291 మంది లబ్ధిదారులకు రూ. 1.19 కోట్లు, గోపాలపురం నియోజకవర్గం ద్వారకాతిరుమల మండలంలో 72 మంది లబ్ధిదారులకు రూ. 39.70 లక్షలు, మంజూరు చేయడం జరిగిందన్నారు.

## సచివాలయ రిజిస్ట్రేషన్ ప్రక్రియ సద్వినియోగం చేసుకోవాలి



భీమవరం: అక్టోబరు 19, ప్రభాతవార్త : సచివాలయం ద్వారా అందుబాటులోకి తీసుకువచ్చిన రిజిస్ట్రేషన్లు ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి అన్నారు.గురువారం స్థానిక కలెక్టరేట్ జిల్లా జాయింటు కలెక్టరు ఛాంబరు నందు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియపై జిల్లా రిజిస్ట్రారు, సబ్ రిజిస్ట్రార్లులతో సమావేశాన్ని జిల్లా జాయింటు కలెక్టరు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్లు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయడానికి సచివాలయాలు ద్వారా రిజిస్ట్రేషన్లు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి అమలు చేస్తున్నదన్నారు. దీనిలో భాగంగా జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఉండి మండలం పేదపుల్లేరు గ్రామ సచివాలయంలో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. రెండో విడతలో జిల్లాలోని 17 గ్రామ సచివాలయాలనుఎంపిక చేసి రిజిస్ట్రేషన్లు ప్రక్రియను ప్రారంభించడం జరిగిందన్నారు. తదుపరి మూడో దశలో 51 గ్రామాల సచివాలయలను ఎంపిక చేయడం జరిగిందని ఆయా సచివాలయాలు ద్వారా రిజిస్ట్రేషన్లు చేయుటకు చర్యలు తీసుకోవటం జరుగుచున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు త్వరలో రిజిస్ట్రేషన్లు ప్రక్రియను ప్రారంభిస్తామని జిల్లా జాయింట్ కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రిజిస్ట్రారు ఆర్.సత్యనారాయణ, సబ్ రిజిస్ట్రార్లు జి శివయ్య, పి వెంకటేశ్వర రావు, వెంకటేశ్వర రావు, యం భూషణం, పి.రుక్మిణీ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ వైద్యం



(మర్లపాలెం) చాట్రాయి,అక్టోబర్19, ప్రభాతవార్త : ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ వైద్యాన్ని అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందని ప్రభుత్వ ఆసుపత్రుల రూపురేఖలు మార్చి కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా వైద్య సేవలు అందుతున్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ దేశిరెడ్డి రాఘవ రెడ్డి అన్నారు. మండలంలోని మర్లపాలెం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాడు నేడు పేరుతో ప్రభుత్వ ఆసుపత్రులను ఆధునికరణ చేశారని అంతేకాకుండా తగినంత మంది సిబ్బందిని కూడా నియమించారని చెప్పారు. మందులు కొరత లేకుండా పేదలకు మెరుగైన వైద్యం అందాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని చెప్పారు. గతంలో ప్రభుత్వ ఆసుపత్రిలోకి వెళ్తే దుర్వాసన, సిబ్బంది నిర్లక్ష్యం కనపడేవని ఇప్పుడు ఆ పరిస్థితి లేదని నిత్యం వందలాది మంది చాట్రాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలో పొందుతున్నారని చెప్పారు. అందువల్లే పేదలు కార్పొరేట్ వైద్యాన్ని మానుకొని ప్రభుత్వ ఆసుపత్రులు వైపు మొగ్గు చూపాలని ఆయన కోరారు. గ్రామాల్లో అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతోనే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారనిచెప్పారు. వాలంటీర్లు ఇంటింటికి తిరిగి ఎవరికి ఏ విధమైన ఆరోగ్య ఇబ్బంది ఉందో తెలుసుకొని వారికి వైద్య సేవలు అందించేందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మండల పరిషత్ అభివృద్ధి అధికారి దుర్గాప్రసాద్, మండల విద్యాశాఖ అధికారి బ్రహ్మాచారి, అంగన్వాడి సూపర్వైజర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసిన వైద్యాధికారులకు దేశి రెడ్డి రాఘవరెడ్డి సత్కారం చేశారు.

## న్యాయవాదులందరినీ వెల్ఫేర్ లోకి తీసుకోవాలి



కైకలూరు అక్టోబర్ 19(ప్రభాతవార్త) : న్యాయస్థానాల్లో ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాదులందరికీ అడ్వకేట్ వెల్ఫేర్ ఫలాలను వర్తింపచేయాలని కైకలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మాడెం వీర వెంకట సత్యనారాయణ డిమాండ్ చేశారు.బార్ ఆధ్వర్యంలో న్యాయవాదులు గురువారం కైకలూరులో నిరసన బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ఇటీవల విడుదల చేసిన 20/- రూపాయల వెల్ఫేర్ స్టాంపు అమలు న్యాయవాదులపై తీవ్రమైన భారం మోపుతోందన్నారు. ప్రతి పిటిషన్ పై రూ. 20/- అడ్వకేట్ వెల్ఫేర్ స్టాంపును అతికించడం సమస్యగా ఉందన్నారు.వెల్ఫేర్ సంక్షేమం వయోపరిమితి లేకుండా ప్రాక్టీస్ లో ఉన్న ప్రతి న్యాయవాదికి వర్తింప చేయాలన్నారు.చనిపోయిన న్యాయవాది కుటుంబానికి రూ. 10 లక్షల పరిహారాన్ని అందించాలని కోరారు.20/- రూపాయల అడ్వకేట్ వెల్ఫేర్ స్టాంపు అమలుపై ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ పునరాలోచన చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా దీనిపై ప్రతి బార్ అసోసియేషన్లోని న్యాయవాదులు నిరసనలు చేస్తున్నారని దీనిలో భాగంగా కైకలూరులో నిరసన బైక్ ర్యాలీ చేపట్టామన్నారు.దీనిలో భాగంగా కోర్టు వద్ద నుండి డిగ్రీ కళాశాలకు చేరుకుని జాతీయ రహదారి మీదుగా ఏలూరు రోడ్డు వరకు ర్యాలీ చేపట్టారు స్థానిక తాలూకా సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద, గాంధీ బొమ్మ సెంటర్ వద్ద నినాదాలు చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఎం.ఎస్ ఎస్ రాజు, జనరల్ సెక్రెటరీ బి లక్ష్మణరావు, జాయింట్ సెక్రెటరీ చావలి శంకర శాస్త్రి, మహిళా ప్రతినిధి ఎండి రజిమున్నీ, లైబ్రరీ సెక్రెటరీ కె రమాదేవి న్యాయవాదులు బి ఇందిరా, ఏ రాంబాబు, కోటయ్య, ఎండి గాలిబ్, ఆనంద్, దేవరపల్లి శివప్రసాద్, గంగాధర్ రావు, వెంకటప్పయ్య, రవిబాబు, జితేంద్ర, శ్యామ్, జయప్రకాష్, మమత , సాయి తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రభవిష్యత్తును, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం: ఎమ్మెల్యే మంతెన రామరాజు

కాళ్ల అక్టోబర్ 19, (ప్రభాతవార్త) : రాష్ట్ర భవిష్యత్తును, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం.. బాబు తోనే నేను అంటూ గొంతెత్తి చాటుదామని ఎమ్మెల్యే మంతెన రామరాజు అన్నారు. మండలంలోని పెదఅమీరంలో బాబుతోనేను కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామరాజు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని రాజకీయ కక్షతో అరెస్టు చేశారన్నారు. ప్రజా సమస్యల కోసం రోడ్డెక్కి రాష్ట్ర అభివృద్ధి కోసం యువత భవిష్యత్ కోసం నిత్యం తపించే చంద్రబాబుని రాజకీయకక్షతో అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టారన్నారు. చంద్రబాబుని ముఖ్యమంత్రి చేయడానికి ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. కార్యక్రమంలో కటారి వెంకట నరసింహరాజు (సిద్దయ్య), గుండా బత్తుల నాగేశ్వరరావు గేదెల జాన్, తోట ఫణిబాబు, మంతెన రామరాజు, కాలవ వెంకటరావు, బండారు వేణు, పుప్పాల బుజ్జి, వేగశ్న మురళీకృష్ణంరాజు, గండి నందిరాజు, సర్పంచ్ లు మంతెన శ్రీనివాసరాజు, గేదల జాన్, మాజీ సర్పంచ్ బండారు వేణుగోపాలరావు, టీడీపీ నాయకులు అలుగు సభాస్టిన్, కొండవీటి నాగరాజు,కేతా శ్రీను, మహాశక్తి టీం సభ్యులు తిరుమల శెట్టి లీలావతి , బోధనపు రత్నకుమారి, తుమ్మగొప్పు గౌతమి, కొట్టు ప్రభావతి, ఆరేపల్లి సాయి, అలుగు చిన్నా, కేతా శ్రీనివాస్, బ్రహ్మం టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హేలాపురి అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నాం : మేయర్ నూర్జహాన్

### -అభివృద్ధిలో అవినీతికి పాల్పడినట్లు నిరూపిస్తే ఏ చర్యలకైనా సిద్ధమే : కో-ఆప్షన్ పెదబాబు వెల్లడి






ప్రభాతవార్త-ఏలూరు : ఏలూరు నగర అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు అన్నారు. ఏలూరు నగరంలో 50 డివిజన్ల అభివృద్ధికి మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని నేతృత్వంలో ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నామన్నారు. నగర అభివృద్ధి పనుల్లో రాజీ పడకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఇప్పటివరకు సుమారు 200 కోట్లకు పైబడి నగరంలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి ఇతర మున్సిపాలిటీల కంటే అభివృద్ధిలో ముందు వరుసలో ఉన్నామన్నారు. అదేవిధంగా ఏలూరు నగరంలో జరుగుతున్న అభివృద్ధిలో అవకతవకలు జరుగుతున్నట్లు నిరూపిస్తే ఎటువంటి చర్యలు తీసుకున్న తాము సిద్ధంగా ఉన్నామని కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు అన్నారు. గురువారం ఏలూరులోని నగరపాలక సంస్థ కార్యాలయంలోని సమావేశ మందిరంలో కౌన్సిల్ సర్వసభ్య సమావేశాన్ని మేయర్ నూర్జహాన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అజెండాలో పొందుపరిచిన 23 అంశాలను కౌన్సిల్ సభ్యులకు చదివి వినిపించారు. అజెండాలో పొందుపరిచిన తొమ్మిదవ అంశంపై టిడిపి కార్పొరేటర్లు అభ్యంతరం వ్యక్తం చేయగా 13వ అంశంగా చేసిన దామరాజు పార్కులోని తాత్కాలిక టిఫిన్ సెంటర్ ఏర్పాటుపై వ్యతిరేకత వ్యక్తం అవడంతో కమిషనర్ వెంకటకృష్ణ వివరణ ఇచ్చారు. అదేవిధంగా 21వ అంశంగా స్థానిక పంపుల చెరువు ప్రాంతం సమీపంలో కాపు కళ్యాణ మండపానికి కేటాయించే స్థలం విషయంపై టిడిపి కార్పొరేటర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. 16వ అంశంగా చేర్చిన దేవాంగ సంఘానికి 382 గజాలు చదరపు స్థలం, 17వ అంశంగా చేర్చిన నూర్ భాషా దూదేకుల సంఘానికి కేవలం 300 చదరపు గజాల స్థలాన్ని నగర శివారు మాదేపల్లి ప్రాంతంలో కేటాయించి ఏలూరు నగరంలోని పంపుల చెరువు ప్రాంతంలో అత్యంత విలువైన 2300 గజాల స్థలాన్ని కాపు సామాజిక వర్గానికి కేటాయించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. దీనిపై డిప్యూటీ మేయర్ సుధీర్ బాబు, కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబులు వివరణ ఇస్తూ జనాభా ప్రాతిపదికన ఆయా కులాలకు స్థలాలు కేటాయించడం జరుగుతుందని చెప్పారు. ఇందులో భాగంగానే కాపులకు జనాభా ప్రాతిపదికన పంపుల చెరువు ప్రాంతం సమీపంలో స్థలం కేటాయించడం జరిగిందన్నారు. గతంలో ఈ స్థలాన్ని కూడా కాపు సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులే ఏలూరు నగరపాలక సంస్థకు దానం చేశారని తిరిగి ఇప్పుడు అదే కాపు సామాజిక వర్గానికి చెందిన నేతలంతా మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నానిని కోరడంతో అన్ని వర్గాలకు ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో కాపు సామాజిక వర్గానికి స్థలం కేటాయించడం జరిగిందని వివరించడంతో కౌన్సిల్ ఈ ప్రతిపాదనను ఆమోదించింది. తాము కూడా నూరు భాష దూదేకుల కులానికి చెందిన వారి మేనని తమ కులస్తులంతా కలిసి తమ కార్యకలాపాలు నిర్వహించుకోవడానికి 300 గజాల స్థలం సరిపోతుందని కోరిన తరువాతే మాదేపల్లి ప్రాంతంలో తమ సంఘానికి స్థలం కేటాయించడం జరుగుతుందని కో-ఆప్షన్ సభ్యులు పెదబాబు చెప్పారు. ఏలూరు నగరాభివృద్ధికి పాలకవర్గం తీవ్ర కృషి చేస్తుందని ఇందులో భాగంగానే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కేటాయించిన రూ.10 కోట్లు, ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని నిధులనుండి రూ.2 కోట్లతో పాటు కార్పొరేషన్ సాధారణ నిధులనుండి మరో రూ 17 కోట్లు కేటాయించి నగరంలోని రోడ్ లు, డ్రైనేజీలు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని పెదబాబు చెప్పారు. అదేవిధంగా గత రెండున్నర సంవత్సరాల వైసిపి పరిపాలనలో ఆళ్ల నాని ఆధ్వర్యంలో సుమారు రూ.200 కోట్లకు పైబడి ఏలూరు నగరాన్ని అన్ని విధాల అభివృద్ధిపై చేశామని వివరించారు. తాము చేసిన అభివృద్ధిలో అవకతవకలు ఉన్నాయని నిరూపిస్తే ఎటువంటి చర్యలు తీసుకున్న తాము సిద్ధంగా ఉన్నామని పెదబాబు స్పష్టం చేశారు. సీఎం జగన్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే ఆళ్ల నాని ఇతర ప్రజాప్రతినిధులందరూ నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుతున్నాయో లేదా అనేది తెలుసుకుంటూ గడపగడపకు వెళ్లి ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు పెద్దపేట వేస్తున్నామని చెప్పారు. రాబోయే రోజుల్లో ఏలూరు నగరాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు అళ్ల నాని ఆధ్వర్యంలో పటిష్ట ప్రణాళికతో పాలకవర్గం ముందుకు సాగుతుందని చెప్పారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ, డిప్యూటీ కమిషనర్ రాధ, మేనేజర్ కృష్ణ మూర్తి, ఏసిపి తిరుమలరావు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ఎంపీపీ బొండాడ మోహిని వెంకన్నబాబు దంపతుల కు తృటిలో తప్పిన ప్రమాదం



ద్వారకా తిరుమల ప్రభాతవార్త :ఎంపీపీ దంపతులను పరామర్శించిన సింగరాజుపాలెం ఎంపీటీసీ శ్రీమతి వామిశెట్టి పావని పరమేశ్వరరావు దంపతులు. ద్వారకాతిరుమల నుండి ఏలూరు వెళుతుండగా మార్గం మధ్యలో పోలసానిపల్లి వద్ద కారు టైరు పంచరవడంతో అదుపుతప్పి డివైడర్ను ఢీకొన్న కారు.స్వల్ప గాయాలతో బయటపడ్డ ఎంపీపీ బొండాడ మోహిని వెంకన్నబాబు దంపతులు.

## సంతాన లక్ష్మీ అలంకరణలో కాళ్లకూరు లక్ష్మీదేవీ



కాళ్ల, అక్టోబర్19, (ప్రభాతవార్త) : స్వయంభూః శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం నందు శ్రీ లక్ష్మీ శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా లక్ష్మీ దేవిని సంతానలక్ష్మీ గా అలంకరించారు. ఈరోజు అలంకరణ దాతలు తాడినాడకు చెందిన నంబూరి గజపతిరాజు- వాణి దంపతులు, వారి కుమార్తెలు అల్లుళ్ళచే ఉదయం సామూహిక సహస్రనామ కుంకుమ పూజలు జరిగినవి. సాయంత్రం అమ్మవారికి అష్టోత్తర శతనామార్చన ఆలయ ప్రదక్షిణము గావించినారు, ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు, గ్రామస్తులు, దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు దండు వెంకట కృష్ణంరాజు ధర్మకర్తలుపాల్గొన్నారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం కార్యనిర్వహణాధికారి మోకా అరుణ్ కుమార్ అన్ని ఏర్పాట్లు చేసారు.

## ఏలూరుపాడులో మెజారిటీ ఖాయం

### గడపగడపకు మన ప్రభుత్వంలో డిసిసిబి చైర్మన్ పివిఎల్ నరసింహారాజు

కాళ్ల అక్టోబర్ 19, (ప్రభాతవార్త) : ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని వైసీపీ కన్వీనర్, డిసిసిబి చైర్మన్ పివిఎల్ నరసింహారాజు అన్నారు. మండలంలోని ఏలూరుపాడులో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాలు పొందుతూ ఆనందంగా ఉన్న మహిళలంతా పివిఎల్ నరసింహారాజుకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. కుటుంబాల వారిగా అందుతున్న సంక్షేమాన్ని వారికి వివరించి సీఎం జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో పేద మధ్య తరగతి పిల్లలు కూడా కార్పొరేట్ స్థాయిలో విద్యను అభ్యసించగలుగుతున్నారన్నారు. రాష్ట్రమంతా జగన్మోహన్ రెడ్డి ఇస్తున్న సంక్షేమ పథకాలతో ఆనందంగా ఉంటున్న సమయంలో ప్రతిపక్ష పార్టీలు ఓర్వలేక విమర్శలు చేస్తున్నారన్నారు. కానీ ప్రజలు ఇవేవీ నమ్మే పరిస్థితిలో లేరని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీకే అనుకూలంగా ఉండే ఏలూరుపాడు నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలతో సంతృప్తి చెందిన ప్రజలు వైసీపీకి పట్టం కట్టే విధంగా మాట్లాడుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో కచ్చితంగా ఏలూరుపాడులో వైసీపీ మెజార్టీ సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో, ఎంపీటీసీ చిన్నాపరపు రాంబాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు దాట్ల శ్రీనివాసరాజు, మంతెన రామకృష్ణారాజు, దాట్ల బాపిరాజు, బండ్రెడ్డి ఆది, పడమటి సుబ్బయ్య, దాట్ల భద్రిరాజు, పెన్మెత్స రంగరాజు, వన్నాస్ వెంకన్న, బొచ్చా అచ్చారావు, కన్నా కొండా రమణ , కోన రంజిత్ , సిహెచ్ అశోక్ జేమ్స్ పార్టీ నాయకులు, వెంకటరత్నం, పచ్చిగోళ్ళ సీతారామయ్య, పచ్చిగోళ్ళ శ్రీను అద్దేపల్లి శ్రావణి ,కార్యకర్తలు, అధికారులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మహాలక్ష్మి చెరువులో బాబుతో నేను కార్యక్రమం



అత్తిలి - అక్టోబర్ 19( ప్రభాత వార్త ):తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో తణుకు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పీతని మోహన్ పార్టీ నాయకులతో కలిసి తణుకు మండలం మహాలక్ష్మి చెరువు గ్రామంలో "బాబుతో నేను" కరపత్రాలను పంచుతూ స్కిల్ డెవలప్మెంట్ లోని నిజనిజాలను వివరిస్తూ బాబు కి మద్దతు తెలియచేయాలని కోరారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ని రాజకీయ కక్షతో ఎటువంటి ఆధారాలు లేకుండా అరెస్ట్ చేసి జైల్లోటాన్ని తీవ్రంగా ఖండిస్తున్న ట్లు చెప్పారు. జైల్లో ఎటువంటి సౌకర్యాలు కల్పించకుండా ఇబ్బందుల కు గురి చేస్తున్నారని విమర్శించారు. ప్రజలందరూ పెద్ద ఎత్తున చంద్రబాబు నాయుడు కేసులను నిరసిస్తూ మద్దతు తెలియజేస్తూ 9261292612 నెంబర్ కి డయల్ చేస్తూ వారందరూ కూడా ముందుకు వచ్చి మద్దతు తెలియజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర్ రావు ,దొంగ సాయిబాబా, కండిబోయిన వెంకట బాబు ,లక్ష్మణరావు ,గుడాల గోవిందు, రాజు, ఏడుకొండలు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాగన్నమిల్లి గ్రామస్తులకు మంచినీటి సరఫరా



నిడమర్రు, అక్టోబరు 19, ప్రభాతవార్త : మండలంలోని నాగన్నమిల్లి గ్రామానికి చెందిన ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతుండటంతో ఈ విషయం తెలుసుకున్న జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఇన్ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు స్పందించారు. వెంటనే లక్ష్మీనారాయణ ఫౌండేషన్ వాటర్ ట్యాంకర్ ద్వారా గురువారం మంచినీటిని సరఫరా చేశారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి వెంకటరత్నం, తాడేపల్లి రాజు, కొండా నాగరాజు, నిమ్మల శ్రీను, నిమ్మల పెద్దిరాజు, బంటుమిల్లి నరేష్, గాజుల శ్రీను, శ్రీను, గారా సూరిబాబు, గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.

## రిక్షా కార్మికులతో పోస్ట్ కార్డు ఉద్యమం



నరసాపురం ప్రభాతవార్త :టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా ఇంచార్జి పొత్తూరి రామరాజు ఆదేశాలు మేరకు రిక్షా కార్మికులతో పోస్టు కార్డు ఉద్యమాన్ని చేపట్టినట్లు రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు మరియు పశ్చిమ గోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డా.రాజ్యలక్ష్మి శిరిగినీడి పేర్కొన్నారు. చంద్రబాబు తో నేను అని ఈ విపత్కర పరిస్థితుల్లో మీ వెంటే మెముంటాము అంటూ పోస్ట్ కార్డు మీద నారా చంద్రబాబు నాయుడు స్నేహ బ్లాక్ రాజమండ్రి సెంట్రల్ జైల్ కి పోస్ట్ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ చిన్నాయమ్మ,జిల్లా మహిళా కమిటీ కార్యదర్శి తాయారు,మాధవి తదితరులు పాల్గొన్నారు.

## భాస్కర్‌రాజును పరామర్శించిన ధర్మరాజు



నిడమర్రు, అక్టోబరు 19, ప్రభాతవార్త : మండలంలోని పెదనింద్రకొలను గ్రామానికి చెందిన తోటకూర భాస్కర్‌రాజు ఇటీవల మృతి చెందారు. ఈస ందర్భంగా వారి కుటుంబాన్ని జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఇన్ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు గురువారం పరామర్శించారు. భాస్కర్‌రాజు మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదే గ్రామానికి చెందిన కొడవర్తి భీమేశ్వరరావు కుమార్తె ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని ధర్మరాజు పరామర్శించారు. ఆయన వెంట వంగా రఘు, గ్రామ జనసేన అధ్యక్షుడు కోటి శ్రీను, బద్దిరెడ్డి నంద, పెరుకుల రామస్వామి, బుద్దాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత వస్త్రాలను ప్రోత్సహించి నేత కార్మికులను ఆదరించాలి : కలెక్టర్ వెంకటేష్ పిలుపు



ప్రభాతవార్త-ఏలూరు,అక్టోబరు,19.. :భారతీయ చేనేత మన అమూల్య సాంస్కృతిక వారసత్వమని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ పేర్కొన్నారు. ఏలూరు సర్. సిఆర్ రెడ్డి కళాశాల ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఆప్కో చేనేత వస్త్రాలయాన్ని గురువారం జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిరూపంగా నిలిచే చేనేత వస్త్రాల వినియోగం మరింత పెంపొందించవలసిన అవసరం ఉందని ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను విరివిగా ధరించి నేత కార్మికులను ఆదరించాలని చేనేత వస్త్రాలను ప్రోత్సహించడం ద్వారా లక్షలాదిమంది కార్మికులకు జీవనోపాధి చూపించవచ్చన్నారు. మారుతున్న అభిరుచులకు,జాతీయ అంతర్జాతీయ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా తమ కళను, నైపుణ్యాన్ని చేనేత కళాకారులు మార్చుకుంటూ వస్తున్నారన్నారు. అటువంటి చేనేత కళాకారులను మరింత ప్రోత్సహించేందుకు చేనేత వస్త్రాలను ధరించి ప్రోత్సహించాలని ప్రజలకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆప్కో అడిషనల్ జనరల్ మేనేజరు కొపర్తి అప్పారావు, డెవలప్ మెంట్ ఆఫీసర్లు బి. హనుమంతరావు, బి. రామయ్య, ఏడిఓ జి.గుర్రాజు, ఆప్కో మాజీ డెరెక్టర్ దొంతంశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జహీర్ అహ్మద్ కు జోనల్ సెక్రటరీ పదవి



భీమవరం అక్టోబర్ 19 ప్రభాతవార్త :డి.యన్.ఆర్ కళాశాలలో సూపరింటెండెంట్ గా పనిచేస్తున్న యం.జహీర్ అహ్మద్ కు ఆల్ ఇండియా కాలేజ్, యూనివర్సిటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆంధ్ర ప్రదేశ్ శాఖ కు జోనల్ సెక్రటరీగా నామినేట్ అయ్యారు. జహీర్ అహ్మద్ డి.యన్.ఆర్ కళాశాలలో గత 35 సంవత్సరాల నుండి వివిధ హోధాలలో పని చేసినందున ఆయన సేవలను గుర్తించి పైన తెలిపిన ఫెడరేషన్ కు, జోనల్ కార్యదర్శిగా నామినేట్ చేసారు. ఈయన గతంలో రాష్టస్దాయిలో చైర్మన్ గా మరియు అధ్యక్షునిగా అంధ్రప్రదేశ్ ఎయిడెడ్ కాలేజెస్ నాన్ టీచింగ్ స్టాఫ్ అసోసియేషన్ కు సేవలు అందిచారు. వీరి నియామకం పట్ల కళాశాల పాలవర్గం, ప్రిన్సిపాల్, అధ్యాపక, అద్యాపకేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

## అన్ని వర్గాలకు దసరా విజయీభావయాత్ర శుభ పరిణామం




భీమవరం అక్టోబర్ 19 ప్రభాతవార్త :అన్ని వర్గాల వారికి విజయం చేకూరాలని, దసరా వేడుకల్లో విజయీభావ శోభాయాత్ర నిర్వహించడం అభినందనీయమని ఆర్టీసి బస్టాండ్ సిఐ ఆంజనేయులు అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దసరా విజయీభావ శోభాయాత్ర భాగంగా ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్లుతో నిర్వహించారు. యూనియన్ నాయకులు కడలి హరిబాబు, పంపన గోపి, వాసు మాట్లాడుతూ మా కార్మికులతో కూడా ప్రతి పండుగలు నిర్వహిస్తూ విజయీభావ శోభాయాత్ర చేయడం గొప్ప విశేషమని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి దైనందిక జీవితంలో సమాజం కోసం ఆధ్యాత్మిక భావంతో మెలగాలని, అందులో భాగమే విజయీభావ శోభాయాత్ర అని అన్నారు. అనంతరం శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

# అమ్మవారిని తీర్చిదిద్దిన మహిళా శిల్పకారులు

కోల్‌కత్తా..దసరా ఉత్సవాలకు పెట్టింది పేరు. ఇక అక్కడి కుమర్‌తులి ప్రాంతం.. దుర్గామాత విగ్రహాల తయారీకి కేరాఫ్ అడ్రస్. సాధారణంగా విగ్రహాల తయారీ అంటే పురుషులే ఎక్కువగా కనిపిస్తారు. కానీ దుర్గామాత విగ్రహాలకు నెలవైన ఈ ప్రాంతంలో అరుదుగా కొందరు మహిళలూ తారసపడతారు. అయితే కుటుంబ నేపథ్యం ఉన్నా వీరు ఈ రంగలోకి రావడం అంత సులభం కాలేదు. మహిళలన్న కారణంతో వీరిని విగ్రహ తయారీకి అనుమతించలేదు. అయినా వివక్షను బద్దలుకొట్టుకొని మరీ ఈ రంగంలోకి అడుగుపెట్టి ఈ అతివలు.. తమ స్వహస్తాలతో అమ్మకు అందమైన రూపమిస్తున్నారు. దేశంలోనే కాదు.. వీరి కళానైపుణ్యం విదేశాలకూ పాకింది.



అందుకే ఏటికేడు వివిధ రాష్ట్రాల నుంచే కాదు విదేశాల నుంచీ ఆర్డర్లు అందుకుంటున్నారు. మరి, ఈ దసరా ఉత్సవాల సందర్భంగా తమ స్వహస్తాలతో అమ్మవారిని తీర్చిదిద్దిన ఆ మహిళా శిల్పకారుల గురించి ప్రత్యేక కథనం తెలుసుకుందాం...

**ఒక్క రోజు గడువిచ్చారు......** దుర్గామాత విగ్రహాల తయారీలో నిమగ్నమైన తన తండ్రిని చూస్తూ పెరిగింది మాలాపాల్. ఈ క్రమంలో తానూ ఈ కళపై ఇష్టం పెంచుకుంది. ఈ మక్కువ తోనే ఒక్కోసారి విగ్రహతయారీ నేర్చుకుందామని మర్క్‌షాకి వెళ్లడానికి ప్రయత్నించేది మలా. కానీ మహిళ అన్న ఒకే ఒక్క కారణంతో ఆమెను వర్క్‌షాప్‌లోకి వెళ్లనిచ్చేవారు కాదు ఆమె కుటుంబ సభ్యులు. ఇరుగుపొరుగు వారు. అయినా ఆమె వెనకడుగు వేయలేదు. అయితే అంతలోనే ఆమె తండ్రి అనారోగ్యంతో కన్నుమూయడంతో తన సొదరుడితో కలిసి వర్క్‌షాప్ బాధ్యతలు తీసుకోవాలని నిర్ణయించు కుందామె. ఒకసారి ఒక వ్యక్తి తమకు ఒక్క రోజులోనే విగ్రహం తయారుచేసివ్వమని అడిగారు.కాస్త కష్టమే అయినా దాన్నే నేను సవాలుగా తీసుకున్నా. అనుకున్న సమయానికి అనుకున్నట్లుగా విగ్రహం తయారుచేసిచ్చా. విగ్రహ తయారీ మరింత అందంగా కుదరడంతో అందరికీ నా పనితనం అర్థమైంది. అప్పటిదాకా నన్ను విమర్శించిన వారూ ప్రోత్సహించడం ప్రారంభించారు. అంటోన్న మాలా.. ప్రస్తుతం అమ్మవారి విగ్రహాల్ని వినూత్నంగా తీర్చిదిద్దుతున్నారు.

**ఇంటికి పెద్ద కొడుకై.....** కుమర్‌తులి ప్రాంతంలో ప్రసిద్ధి చెందిన దుర్గామాత విగ్రహ తయారీ కళాకారుల్లో హేమంత్ కుమార్ పాల్ ఒకరు. అయితే తన తర్వాత తన ఇద్దరు కొడుకులకు ఇందులో శిక్షణ ఇవ్వాలనుకున్నారాయన, కానీ వారికి ఆసక్తి లేకపోవడంతో తన కూతురు చీనాపాల్‌ని అడిగి చూశారు. అలా నాన్న కోరిక మేరకు స్కూల్ మానేసి ఈ రంగంలోకి అడుగుపెట్టిన ఆమె. గత పాతికేళ్లుగా ఒంటి చేత్తో ఈ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. మరోవైపు పెద్ద కొడుకుగా కుటుంబ బాధ్యతల్నీ తానే మోస్తున్నా నంటున్నారామె. 1994లో నాన్న పోయాక పూర్తి స్థాయిలో ఈ రంగంలోకి అడుగుపెట్టా. అయితే అంతకంటే ముందు తరచూ స్టూడియోకొచ్చి నాన్న తయారుచేసిన పాత విగ్రహాలు పరిశీలించే దాన్ని. మట్టి ముద్ద తయారుచేయడం దగ్గర్నుంచి.. ముఖం, ఇతర శరీర భాగాల తయారీ గురించి నేర్చుకున్నా. మొదట్లో నాన్నలా విగ్రహాల్ని అందంగా తీర్చిదిద్దగలనా అన్న సందేహం కలిగింది. కానీ రాన్రానూ ఈ భావన పూర్తిగా తొలగిపోయింది. అయితే ఈ విగ్రహాల తయారీలో పలు సవాళ్లు ఉన్నాయి. ఒక్కోసారి డేట్స్ కుదరకపోవడం, కస్టమర్లు పెట్టిన గడువు తేదీ దగ్గరపడడం, వర్షాకాలంలో విగ్రహాలు తేమకు పాడవకుండా జాగ్రత్తలు తీసుకోవడం..ఇవన్నీ క్రమంగా అధిగమిస్తూ ముందుకు సాగా. ఇక ఈ వృత్తిలోకొచ్చిన తొలినాళ్లలో కొంతమంది.. ఆడవాళ్లు దేవతామూర్తుల్ని తాకకూడదు. మగాళ్లలా ప్రతిమను అందంగా తీర్చిదిద్దలేరు. అన్న మాటలు వినిపించేవి. కానీ అవన్నీ నేను పట్టించు కోలేదు కాబట్టే పాతికేళ్లుగా ఈ రంగంలో రాణించగలుగు తున్నా.. అంటోన్న చీనా.. ఎత్తైన విగ్రహాల్ని కూడా మట్టి, వెదురు.. వంగటి సహజసిద్ధమైన పదార్థాలతోనే తయారు చేస్తున్నట్లు చెబుతున్నారు. దుర్గామాత విగ్రహాలే కాదు.. గణ పతి, ఇతర దేవతా మూర్తుల విగ్రహాలూ ఆమె చేతిలో రూపొందుతున్నాయి. తన శిల్పకళా నైపుణ్యాలకు గుర్తింపుగా పలు అవార్డులు-రివార్డులు అందుకున్న చీనా.. ప్రత్యేక వర్క్‌షాప్స్ ఏర్పాటుచేస్తూ.. పిల్లలకు, ఔత్సాహికులకు విగ్రహ తయారీకి సంబంధించిన మెలకువలు నేర్పుతున్నారు.



**అమ్మే గురువు ....** ఓవైపు శిల్పకళా వృత్తిలోకి ఆడవాళ్లు రాకూడదంటూ సమాజం ఆంక్షలు విధిస్తుంటే కంచీపాల్ కుటుంబంలోని ఆడవాళ్ల తరతరాల నుంచీ ఇదే రంగంలో కొనసాగడం గమనార్హం. చిన్న వయసు నుంచే తన తల్లి అర్చనాపాల్‌వద్ద విగ్రహ తయారీలో మెలకువలు నేర్చుకున్న కంచి.. ప్రస్తుతం కుమర్‌తులి ప్రాంతంలోని పురుష శిల్పకళాకారులకు గట్టిపోటీ ఇచ్చే స్థాయికి చేరుకుంది. తల్లిదండ్రుల తర్వాత పూర్తిస్థాయిలో ఈ రంగంలోకి అడుగుపెట్టిన ఆమె.. ఒంటి చేత్తో తన విగ్రహ తయారీ కేంద్రాన్ని నడపడమేకాదు.. ఇంటి బాధ్యతల్నీ భుజాలకెత్తుకుంది. ప్రస్తుతం విగ్రహ తయారీ దగ్గర్నుంచి, మా కేంద్రంలో పనిచేసే కార్మికుల పనితీరును పర్యవేక్షించడం, ఆర్థిక లావాదేవీలు.. వంటివన్నీ నేను చూసుకుంటున్నా ఈ రంగంలోకొచ్చిన కొత్తలో చాలామంది నన్ను నిరుత్సాహపరచాలని చూశారు. కానీ నా మనసుకు నచ్చిన పని చేస్తున్నానన్న సంతృప్తి ముందు ఆ మాటలేవీ నాపై ప్రభావం చూపలేకపోయాయి. అయినా విగ్రహాల తయారీకి నైపుణ్యాలుంటే చాలు. కానీ ఆడమగ అన్న తేడా ఎందుకు చూపుతారో నాకు ఇప్పటికీ అర్థం కాదు. అంటోన్న కంచి.. తాను తయారుచేసిన విగ్రహాల్ని మన దేశంలోని వివిధ రాష్ట్రాలకే కాదు.. ఆస్ట్రేలియా వంటి దూర దేశాలకూ పంపిస్తున్నారు.

**సింగిల్ మదర్‌గా...** మాలా, చీనా, కంచీ పాల్‌లకు విగ్రహ తయారీ అంటే అది వారి రక్తంలోనే ఉంది కానీ కకోలీపాల్‌కు పెళ్లయ్యే దాకా ఈ శిల్ప కళ పెద్దగా పరిచయం లేదు. అందులో మెలకువలూ తెలియవు. అయినా అత్తారింట్లో అన్నీ నేర్చుకొని.. ప్రస్తుతం అమ్మ వారి విగ్రహ తయారీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించు కుందామె.



బెంగాళ్ నదియా జిల్లాలోని కృష్ణానగర్‌కు చెందిన ఆమె.. కుమర్‌తులి ప్రాంతానికి చెందిన ఓ శిల్పకారుడని వివాహం చేసుకుంది. ఆ తర్వాతే విగ్రహ తయారీ నేర్చుకున్నానంటోన్న కకోలీ.. కొన్నేళ్ల క్రితం భర్త చనిపోయాకే పూర్తి స్థాయిలో ఈ రంగంలోకి అడుగుపెట్టానంటోంది. పెళ్లయ్యాక నా భర్త ప్రోత్సాహంతోనే విగ్రహ తయారీలో మెలకువలు నేర్చుకున్నా. కానీ ఆయన పోయాక కుటుంబ బాధ్యతలన్నీ నామీదే పడ్డాయి. నిజానికి ఈ నైపుణ్యాలే కష్ట సమయంలో నాకు ఉపాధి మార్గం చూపాయనిపిస్తుంది. ఆ అమ్మవారి దయ వల్లే ప్రస్తుతం నా ఇద్దరు బిడ్డల్ని ఏలోటూ లేకుండా పెంచగలుగుతున్నా. అయితే విగ్రహ తయారీ కోసం మాకంటూ ప్రత్యేకంగా ఓ స్టూడియో లేకపోవడంతో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అంటోన్న కకోలీ. ప్రస్తుతం దుర్గామాత, గణపతి విగ్రహాలతో పాటు ఇంట్లో పూజల సమయంలో ప్రతిష్టించుకునే చిన్న చిన్న దేవతామూర్తులకూ తన స్వహస్తాలతో హంగులబద్దుతున్నారు. ❑

## నేటి అలంకరణ

# శ్రీ సరస్వతి దేవిగా దుర్గమ్మ



"ఘంటాశూల హలాని శంఖమునలే చక్రం ధనుస్సాయకం
హస్తాబ్జైర్దధతీం ఘనాంత విలసచ్ఛీతాంశు తుల్య ప్రభామ్
గౌరీదేహ సముద్భవాం త్రిజగతామాధారాభూతాం మహా
పూర్వ మత్ర సరస్వతీ మనుభజే శుంభాది దైత్యార్దినీమ్ ".

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో 6వ రోజు మూలా నక్షత్రానికి ప్రత్యేక విశిష్టత ఉంది. చదువుల తల్లి సరస్వతీ రూపంతో దుర్గాదేవి దర్శనమిచ్చే రోజు. బ్రహ్మ చైతన్య స్వరూపిణిగా సరస్వతిదేవిని పురాణాలు వర్ణిస్తున్నాయి. శ్వేత పద్మాన్ని ఆసనంగా అధిష్టించి వీణ, దండ, కమండలం, అక్షమాల ధరించి, అభయ ముద్రతో భక్తుల అజ్ఞాన తిమిరాలను ఈ దేవి సంహరిస్తుంది. శ్వేత వర్ణంలో వుండే హంస ఈ తల్లికి వాహనం. ఆధ్యాత్మిక పరిభాషలో హంసను ఉచ్ఛ్వాస, నిశ్వాసలకు ప్రతీకగా పేర్కొంటారు. మన ఉచ్ఛ్వాస నిశ్వాసల ద్వారా ఈ తల్లి మన మనో వికాసం, బుద్ధి, జ్ఞాన చైతన్యం కలిగించి మోక్షమార్గంలో పరమపద సోపానాన్ని కలిగిస్తుంది. వ్యాసుడు, వాల్మీకి, కాళీదాసు మొదలైన లోకోత్తర చరిత్రులకు ఈమె వాగ్వైభవాన్ని వరంగా ఇచ్చింది. శరన్నవరాత్రులంటే శరత్ రుతువు కాలంలో వచ్చే మొదటి 9 రోజులు. అలాగే శారదా మాతను ఆరాధనకు ముఖ్యమైన రోజులు. అలాంటి శారదా మాతకు ప్రియమైన మూలా నక్షత్రం రోజున అమ్మవారు సరస్వతీ దేవిగా మనకు దర్శనమిస్తుంది. సరస్వతీదేవిని కొలిస్తే విద్యార్థులకు చక్కని బుద్ధి వికాశం కలుగుతుంది. త్రిశక్తి స్వరూపాలలో సరస్వతీదేవి మూడో శక్తి స్వరూపం. సంగీత, సాహిత్యాలకు అధిష్టాన దేవత. సకల జీవుల జిహ్వాగ్రంపై ఈమె నివాసం ఉంటుంది.

**అలంకారం :** తెలుపు లేదా క్రీమ్ వర్ణంతో కూడిన పట్టుచీర అంచు మాత్రం మెరూన్ రంగు కలిగి వుండాలి.

**మంత్రం :** 'ఓం శ్రీం హ్రీం క్లీం మహాసరస్వత్యైనమః" అనే మంత్రాన్ని 108 సార్లు జపించాలి. పిల్లలకు పుస్తకాలు పంచుతూ, సరస్వతీదేవి అష్టోతరం పఠించాలి.

**నైవేద్యం :** అమ్మవారికి దద్దోద్యనం, పాయసం అమ్మవారికి నైవేద్యంగా సమర్పించాలి.

-భట్టిప్రోలు నటరాజకుమార్, ప్రభాతవార్త, విజయవాడ

# కండిషనర్ రాస్తున్నారా?



ఎన్ని రకాల ఉత్పత్తులు వాడుతున్నా జుట్టు రాలు తుంటే ఈ సహజ కండిషనింగ్ ప్యాక్‌లు వాడి చూడండి. ఫలితం ఉంటుంది.

- రెండు గుడ్ల తెల్లసొనలో చెంచా చొప్పున ఆలివ్ నూనె. వెనిగర్, తేనె వేసి బాగా కలపాలి. ఆపై దీన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకూ పట్టించాలి. ఆపై హెయిర్‌క్యాప్ పెట్టి, పది నిమిషాల తర్వాత గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే సరి.
- కప్పు అరటిపండు గుజ్జులో కొద్దిగా పాలు, చెంచా చొప్పున తేనె. ఆలివ్‌నూనె.. గుడ్డు కలిపి బాగా మిక్స్ చేయాలి. ఈ మిశ్రమాన్ని తలకు ప్యాక్ వేస్తే మంచి కండిషనర్‌లా పనిచేస్తుంది. వెంట్రుకలు రాలే సమస్య తగ్గుతుంది.
- చెంచా కొబ్బరినూనెలో చెంచా చొప్పున తేనె, నిమ్మరసం, గులాబీనీరు, పెరుగు వేసి బాగా కలపాలి. తలస్నానం చేశాక ఈ మిశ్రమాన్ని జుట్టుకు రాసి రెండు నిమిషాల ఆగి మరోసారి చన్నీళ్లతో శుభ్రం చేస్తే చాలు. ❑

# చపాతీ పిండిని ఫ్రిజ్‌లో..

**గోధుమ పిండితో చపాతీ, పూరీ, పరాఠా, ప్యాన్ కేక్స్.. వంటి వివిధ రకాల వంట కాలు** చేసు కోవడం మనకు అలవాటే. అయితే పిండి మిగిలిపోయి నప్పుడు, ఎక్కువగా ముందే కలుపుకొన్నప్పుడు.. దాన్ని ఫ్రిజ్‌లో పెట్టుకొని మరో పూట ఉపయోగించు కోవాలనుకుంటారు చాలామంది. అయితే దీనివల్ల పలు రకాల అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు.

అదే కారణమా? .. పిండి కలిపిన రెండు గంటల తర్వాత అందులో రసాయనిక మార్పులు జరగడం.. బ్యాక్టీరియా, ఫంగస్‌లు అభివృద్ధి చెందడం మొదలవుతుంది. తద్వారా అందులో కొన్ని రకాల విషతుల్యాలు పెరిగిపోతాయి. ఇవి వివిధ రకాల జీర్ణ సంబంధిత సమస్యలకు దారితీస్తాయి. పైగా లోపలి పొర తాజాగానే ఉన్నా.. పై పొర నల్లగా మారడం మన గమనిస్తాం. అంటే దానిపై ఫంగస్ వృద్ధి చెందిందని అర్థం అంటున్నారు నిపుణులు. ఇలాంటి పిండితో చపాతీలు చేసుకోవడం వల్ల అవి రుచించక పోగా ఆరోగ్యానికీ హాని చేస్తాయి. కాబట్టి పిండి కలిపిన రెండు గంటల్లోపే దాన్ని ఉపయోగించుకునేలా, అవసరం ఉన్నంత మేర ఏ పూటకు ఆ పూట కలుపుకోవడమే మేలంటున్నారు నిపుణులు.



**ఈ సమస్యలొస్తాయ్ !** ◆ మిగిలిపోయిన పిండిని ఎక్కువ సమయం ఫ్రిజ్‌లో పెట్టడం వల్ల వాటిలోని పోషకాలు నశిస్తాయి. సాధారణంగా గోధుమ పిండిలో క్యాల్షియం, ఐరన్, మెగ్నీషియం, జింక్, అమైనో ఆమ్లాలు.. వంటివి ఉంటాయి. గంటలు గడిచే కొద్దీ ఇవి తొలగిపోయి.. సూక్ష్మక్రిములు వృద్ధి చెందుతాయి. ఫలితంగా అజీర్తి, కడుపునొప్పి, విరేచనాలు వంటిజీర్ణ సంబంధ సమస్యలు తలెత్తుతాయి. ◆ పిండిని ఎక్కువ సేపు ఫ్రిజ్‌లో పెట్టడం వల్ల.. ఫ్రిజ్‌లోని వాయువులు పిండిలోకి చేరే ప్రమాదం ఉంది. ఇది వివిధ రకాల అనారోగ్యాలకు, ఒకోకసారి ఫుడ్ పాయిజనింగ్‌కూ కారణముతుందని చెబుతున్నారు నిపుణులు. ◆ నానబెట్టిన పిండి గంటలు గడిచే కొద్దీ త్వరగా పులుస్తుంది. అయితే ఇది మరీ ఎక్కువగా పులియడం వల్ల అందులో వృద్ధి చెందే బ్యాక్టీరియా హానికరంగా మారుతుంది. ఇలాంటి పిండితో చపాతీలు చేసుకొని తినడం వల్ల అది అరగకపోగా.. కడుపంతా పట్టేసినట్లుగా అవుతుంది. తద్వారా మలబద్ధకం సమస్య తలెత్తుతుంది. ◆ ఇలాంటి పిండితో చపాతీలు చేసుకొని తీసుకోవడం వల్ల రోగనిరోధక వ్యవస్థ పైనా ప్రతికూల ప్రభావం పడుతుంది. ఫలితంగా వివిధ రకాల ఇన్ఫెక్షన్ల బారిన పడే ప్రమాదం ఎక్కువంటున్నారు నిపుణులు. ◆ కొంతమంది పిండికలిపే క్రమంలో కొద్దిగా పాలు, ఇతర పాల పదార్థాల్ని కూడా ఉపయోగిస్తుంటారు. అయితే దీనివల్ల పిండి త్వరగా పాడై పోయే ప్రమాదం ఉంటుందట. ◆ సమయం గడిచే కొద్దీ పిండిలోని స్టార్ చక్కెరలుగా రూపాంతం చెందుతాయని, వీటిని తీసుకుంటే మధుమేహ సమస్య పొంచి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. సాధ్యమైనంత వరకు పిండిని ఏ పూటకు ఆ పూటే, సరిపడే మోతాదులో కలుపుకోవడం మేలంటున్నారు నిపుణులు. అయితే ఒకవేళ మిగిలితే ఫ్రిజ్‌లో భద్రపరిచేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి.మిగిలిన పిండిని అల్యూమినియం ఫాయిల్ కవర్‌లో, లోపల గాలి లేకుండా దగ్గరికి చుట్టి ఫ్రిజ్‌లో పెట్టవచ్చు. ❑

# ప్రకృతితో మమేకమైన బతుకమ్మ

**పూర్వ కాలంలో ప్రకృతితో మమేకమై తమ చుట్టుపక్కల దొరికే పూలన్నింటినీ సేకరించి వాటిని బతుకమ్మగా పేర్చేవారు. ఆ బతుకమ్మను ఆడి తర్వాత నీటిలో నిమజ్జనం చేసేవారు. అయితే ప్రస్తుతం కాలం మారిపోయి.. మనకు బజార్లో దొరికే పూలతోనే బతుకమ్మ తయారు చేసేసి ఆడుకుంటున్నాం.**

ఒక రకంగా చూస్తే బతుకమ్మకు ప్రకృతిపరంగానూ ప్రాముఖ్యం ఉంది. వర్షాకాలం బాగా వర్షాలు పడి, పూలు విరగబూసి ఉంటాయి. ఆ పూలలో చాలా ఔషధ గుణాలూ ఉంటాయి. ఈ పూలన్నింటినీ తెచ్చి బతుకమ్మ ఆడి నీటిలో కలపడం వల్ల వాటిలోని ఔషధ గుణాలు నీటిలో కలుస్తాయి. ఇలా మన పెద్దవాళ్లు వాళ్లకు తెలియకుండానే ప్రకృతి తమకోసం అందించిన సహజసిద్ధమైన ఔషధాలను ఉపయోగించుకునే వారు. ఇంతకీ విషయానికొస్తే.. బతుకమ్మ తయారు చేయడానికి ఈ పువ్వు ఆ పువ్వు అని లేకుండా.. గడ్డి పువ్వు దగ్గర్నుంచి మన చుట్టూ దొరికే ప్రతి పువ్వూ ఉపయోగించ వచ్చు. అయితే సాధారణంగా మన పెద్ద వాళ్లు.. కొన్ని రకాల పూలను తప్పనిసరిగా ఉపయోగించేవాళ్లు. అవేంటంటే..



**తంగేడు...** తంగేడు పువ్వప్పునే.. గౌరమ్మ.. తంగేడు కాయప్పునే.. అంటూ ఓ బతుకమ్మ పాట కూడా ఉంది. దీని ద్వారానే తెలిసిపోతోందిగా బతుకమ్మ తయారు చేయడంలో తంగేడు పూలకున్న ప్రత్యేకత ఏంటో.. మన దగ్గర ఎన్ని రకాల పూలున్నా.. తంగేడు పువ్వు లేకపోతే బతుకమ్మ పూర్తవనట్టే అంటారు. కొంతమంది.. బతుకమ్మలో కనీసం ఒక్క తంగేడు పువ్వైనా తప్పనిసరిగా ఉండాల్సిందేట. పచ్చని రంగులో మెరిసిపోయే ఈ పువ్వు బతుకమ్మకు చక్కని రంగునిస్తుంది.

**గునుగు..** దీన్నే గునుక పువ్వు అని కూడా అంటారు. తెల్లగా, పొడుగ్గా ఉండే ఈ పువ్వునూ బతుకమ్మ తయారీలో ఎక్కువగా వాడతారు కేవలం తెల్లని పూలనే కాదు.. వాటికి రంగులద్ది రంగురంగుల పూలనూ బతుకమ్మలో వాడటం చాలాచోట్ల కనిపిస్తుంది. దీనిక ఇరంగు ఎలా అద్దాలంటే.. ముందుగా పూలను తీసుకొని వాటిని మధ్యకు విరుచుకోవాలి. పైభాగాన్ని బతుకమ్మ మధ్యలో వేయ దానికి ఉప యోగించు కోవచ్చు. కాడతో సహా ఉన్న కింది భాగాన్ని పేర్చడానికి ఉపయో గించాలి. మనకు కావాల్సిన రంగులో కొద్దిగా నీళ్ల పోసి, వాటిలో పూలను రుద్దాలి. దీంతో ఆ రంగు పూలకు అంటు కుంటుంది. వీటిని కాస్త ఆరబెట్టి ఆ తర్వాత ఉపయోగించు కోవచ్చు.





**పట్టుకుచ్చు పువ్వు ...** వీటినే కొన్ని చోట్ల సీతమ్మ జడ పూలు అని కూడా అంటారు. వెల్వెట్ క్లాత్‌లా చాలా మృదువుగా కనిపించే ఈ పూలు మంచి రంగుతో అందంగా మెరిసిపోతుంటాయి. బతుకమ్మలో పేరిస్తే మంచి శోభనిస్తాయి.



**బంతి....** బతుకమ్మ పండగొచ్చిందంటే చాలు.. బంతి పూలతోనే శోభంతా.. పండగలో చాలామంది ఎక్కువగా ఈ పూలనే ఉపయోగిస్తూ ఉంటారు. పల్లెల నుంచి పట్టణాల వరకూ ఎక్కడైనా ఇట్టే దొరికే ఈ పూలు ముద్దగా, అందంగానూ ఉంటాయి. వీటిలోని వివిధ రకాల రంగులను వేర్వేరు వరుసల్లో ఉపయోగిస్తారు.





**చామంతి...** బతుకమ్మ తయారు చేయడంలో బంతి తర్వాత స్థానం చామంతిదే. ఈ సీజన్‌లో బాగా దొరికే పూలు ఇవే కాబట్టి వీటిని బతుకమ్మలో ఎక్కువగా వాడుతుంటారు.

**మందార...** ఎర్రటి మందార బతుకమ్మకు చక్కటి శోభను తీసుకొస్తుంది. ఒకే రెక్కతో ఉండే మందారాన్నైతే అన్నింటికంటే పైవరుసలో, ముద్ద మందారాన్నైతే కాంబినేషన్‌ని బట్టి బంతిపూలకు పై వరుసలో లేదా కింద ఉపయోగిస్తూ ఉంటారు.





**గులాబీ..** మందార పూలు దొరకకపోతే మంచి కాంబినేషన్ కోసం గులాబీలను కూడా ఉపయోగించుకోవచ్చు.

**గన్నేరు..** వీటిని కూడా బతుకమ్మ తయారీలో ఉపయోగించవచ్చు. మద్దగా ఉండే పూలైతే ఇంకా అందంగా ఉంటాయి.





**నందివర్ధనం...** తెల్లతెల్లని నందివర్ధనంతో అలంకరించిన బతుకమ్మ చక్కటి సువాసన వెదజల్లడమే కాదు.. అందంగానూ కనిపిస్తుంది. అందుకే నందివర్ధనాన్ని ఎక్కువమంది బతుకమ్మ కోసం వాడుతూ ఉంటారు.

**కూరగాయ పూలు...** మామూలు పూలతో పాటు కూరగాయ మొక్కలైన గుమ్మడి, బీర, సొర కాయలాంటి పూలను కూడా ఉపయోగిస్తారు.



.. వీటితోపాటు గడ్డిపూలు, చిట్టిచామంతి పూలు, జిల్లేడు పూలు, స్వర్ణ గన్నేరు, కాశీరత్నం పూలు, కలువపూలు, ఇలా మనకు నచ్చిన పూలు కూడా బతుకమ్మ అలంకరణలో ఉపయోగించుకోవచ్చు. ❑

## వేపకాయ బతుకమ్మ

బతుకమ్మ సంబురాల్లో ఏడవ రోజు తంగేడు, గునుగు, బంతి, చెమంతి తదితర పూలను ఏడు వరుసఎత్తుల్లో పేర్చి, గౌరమ్మను వాటిపై పెడతారు.వేపకాయ బతుకమ్మగా ఆడతారు.

**ఈ రోజు నైవేద్యం :** సకినాల పండిని వేపకాయ పరిమాణంలో చేసి నూనెలో వేయిస్తారు.(వేపకాయ బతుకమ్మ)



## చెలి చిట్కాలు

మెంతిపొడిలో కాసిని నీళ్లు కలిపి మొటిమలు బాధించే చోట రాస్తే త్వరగా తగ్గుముఖం పడతాయి. ❑

# కొబ్బరి సేమియా పాయసం

**కావలసిన పదార్థాలు :** కొబ్బరి పాలు - ఒక కప్పు, సేమియా-అరకప్పు, యాలకుల గింజలు- అర టీ స్పూను, నీరు-పావు కప్పు, జీడిపప్పు తరుగు- 2 టేబుల్ స్పూన్లు, కుంకుమపువ్వు కాడలు-2, బెల్లం 2 టేబుల్ స్పూన్లు.

**తయారు చేసే విధానం :** కడాయిలో కొద్దిగా నెయ్యివేసి సేమియా దోరగా వేగించి పక్కనుంచాలి. మరో కడాయిలో కొబ్బరిపాలు పోసి వేడియేయాలి. తర్వాత అందులో నీరు, బెల్లం వేసి అడుగంటకుండా గరిటతో తిప్పుతూ ఉండాలి. రెండు నిమిషాలయ్యాక సేమియా వేసి ఒక పొంగు రాగానే చిటికెడు ఉప్పు వేసి మంట తగ్గించాలి. సేమియా చిక్కబడ్డాక జీడిపప్పు, కుంకుమపువ్వు కలిపి దించేయాలి. ఆ పాయసం మినప వడలతో కాంబినేషన్ బాగుంటుంది.❑







Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 5-69, Pratipadu (V), Pentapadu (M), West Godavari Dist., Tadepalligudem-534146. Telefax:08818-220791, 225046, RNI No. APTEL/2004/13724, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.